


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**ప్రధాని జన్ విశ్వాస్‌లో భాగంగానే**
**ప్రైవేటు వర్సిటీల సవరణ బిల్లు**
అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్

- వివరాలు 5 లో..

# గ్రూప్ 1లో ఊహకందని అక్రమాలు





- అనర్హులతో పేపర్లు దిద్దించారు
- బరితెగించి నియామకాల్లో అవకతవకలు
- వ్యవస్థలను ఎలా భ్రష్టుపట్టించారనేందుకు
- ఇదో కేస్ స్టడీగా తీసుకోవచ్చు
- హైకోర్టును సైతం తప్పుదోవ పట్టించారు
- సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదు
- తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా దొరికిపోతారు
- తప్పులు జరగకుండా ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలపై అసెంబ్లీలో చర్చ జరిగింది. నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. గ్రూప్ 1 పరీక్షలో ఊహకు కూడా అందని స్థాయిలో అక్రమాలు జరిగాయని ధ్వజమెత్తారు. ప్రైవేటు వ్యక్తులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని వెల్లడించారు. గత పాలనలో సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి వాటిపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదని ఆక్షేపిస్తూ జరిగిన అక్ర మాలపై బాధ్యతాయుతంగా జవాబు చెప్పాలని కోరారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక.. ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. ఏపీపీఎస్సీ స్ట్రాంగ్‌రూమ్ నుంచి జవాబుపత్రాలను అనధికారికంగా తరలించి 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టును తప్పుదోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేశారని గుర్తు చేశారు. జవాబు పత్రాల్లో వేర్వేరు రాతలు, మార్పులు, చేర్పులు, ఓవర్ రైటింగ్‌లు గుర్తించారని తెలిపారు. 734 ఓఎంఆర్ స్లిప్పులలో 718 స్లిప్పులలో మార్పులు జరిగినట్లు వెల్లడించారు. అక్ర మాలను పూర్తిగా విశ్లేషించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

2

## డేటా సెంటర్లపై అపోహలు వద్దు

- 6.5 గిగావాట్ల లక్ష్యాన్ని పూర్తి చేశాం
- పారిశ్రామిక కేటాయింపుల నుంచే వాటికి నీరు
- పోలవరం నుంచి అన్ని అవసరాలకు అందిస్తాం
- గూగుల్ ప్రకటన తర్వాతే ఐటీ సంస్థలు క్యూ
- రాష్ట్రవ్యాప్తంగా అనుబంధ సంస్థలు వస్తున్నాయి
- అసెంబ్లీలో వైసీపీకి మంత్రి నారా లోకేష్ కౌంటర్




4

డేటా సెంటర్లపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి అసెంబ్లీ వేదికగా మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 6.5 గిగావాట్లకు మించకుండా లక్ష్యాన్ని పూర్తి చేశామని వెల్లడించారు. కొంతమంది కావాలని డేటా సెంటర్లపై అపోహలు సృష్టిస్తున్నారు. గూగుల్ అనే సంస్థ విశాఖ వస్తున్నామని ప్రకటించాకే ఐటీ సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయని వివరించారు. ప్రస్తుత సాంకేతికత ప్రకారం 6.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఇన్‌స్టాల్ అయితే మూడు టీఎంసీల నీరు అవసరమవుతుంది. పోలవరం నుంచి వస్తున్న నీరు ప్రత్యేకంగా విశాఖపట్నం నగర ప్రజల తాగు, సాగు, పరిశ్రమల అవసరాలకు కేటాయింపులు జరిగాయి. పరిశ్రమలకు కేటాయించిన నీటి వాటా నుంచే డేటా సెంటర్లకు అవసరమైన నీరందిస్తామని వెల్లడించారు. విశాఖ గేట్ వే ఆఫ్ ఇండియా ఏఐ ఎకో సిస్టమ్‌గా మార్చడమే తమ ధ్యేయమని తెలిపారు.


## వెలిగొండ నిర్వాసితులకు అండ

వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300 కోట్లు అందించిన ప్రభుత్వం... బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని అందించింది. శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును సీఎం చంద్రబాబు అందజేశారు. ఇప్పటివరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందజేసింది.

2




- ప్రతి ఫొటో ఓ మధుర ఘట్టం



వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్టులు అందరిని కలిపి ఆయన సరదాగా కెమెరా తీసుకుని గ్రూప్ ఫొటో తీశారు. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ప్రతి ఫొటో భవిష్యత్తు తరాల కోసం ఓ మధురమైన ఘట్టాన్ని పదిల పరుస్తుందని వ్యాఖ్యానించారు.

## చెన్నై పర్యటనకు సీఎం చంద్రబాబు

- నేడు సదరన్ జోనల్ కౌన్సిల్ మీట్‌కు హాజరు
- మహాబలిపురంలో అమిత్‌షా అధ్యక్షతన సమావేశం
- హాజరుకానున్న ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- విభజన చట్టం హామీలపై చర్చలు జరిపే అవకాశం



తమిళనాడులోని మహాబలిపురం వేదికగా గురువారం జరగనున్న 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించనున్నారు.

3

## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం

- సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు పంపాం
- 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ
- కొత్త నిబంధనలతో అవయవదానానికి ఊతం
- 'స్వాప్ దానం'కు అవకాశం
- శాసనసభలో మంత్రి సత్యకుమార్ వెల్లడి
- అవయవ మార్పిడి సవరణ బిల్లుకు ఆమోదం

7



## మేయర్, మున్సిపల్ చైర్మన్‌లకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు

బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ



- వివరాలు 10 లో..

# గ్రూప్ 1 పరీక్షలో చరిత్రలో చూడని అక్రమాలు

- బరితెగించి నియామకాల్లో అవకతవకలు
- వ్యవస్థలను ఎలా భ్రష్టుపట్టించారనేందుకు ఇదో కేస్ స్టడీగా తీసుకోవచ్చు
- ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో జవాబుపత్రాల మూల్యాంకనం
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పత్రాలు
- 84 రోజులు హాయ్‌లాండ్‌లో పేపర్లు
- హైకోర్టును సైతం తప్పుదోవ పట్టించారు
- సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి
- నేడు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదు
- తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా దొరికిపోతారు
- అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక
- పూర్తిగా విశ్లేషించి కఠిన చర్యలు తీసుకుంటాం
- భవిష్యత్తులో జరగకుండా ఏపీపీఎస్సీ ప్రక్షాళన
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో నిర్వహిం చిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో ఊహకు కూడా అందని స్థాయిలో అక్రమాలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. గత పాలకులు బరితెగించి అక్రమాలకు పాల్పడ్డారని.. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించాల్సిన గ్రూప్ 1 సర్వీసు అభ్యర్థుల నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. అసెంబ్లీలో బుధవారం గ్రూప్ 1 అక్రమాలపై 344 నిబంధన కింద ప్రత్యేక చర్చలో ఆయన ఈ అంశాలను ప్రస్తావించారు. గ్రూప్ 1 అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, సెక్యూరిటీ గార్డులతో జవాబుపత్రాల మూల్యాంకనం చేయించారని శాసనసభకు తెలిపారు. రాజ్యాం గంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏర్పడిన ఏపీపీఎస్సీ రాష్ట్రానికి కీలకమైన అధికారులను ఎంపిక చేసే సంస్థ అని.. దాని విశ్వసనీయతను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు వాటిపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు శాసనస భకు రాలేదని ఆక్షేపించారు. ఎదురుదాడి చేసేందుకు 24 గంటలూ కుట్రలు చేయటం కాదని.. బాధ్యతాయుతంగా జవాబు చెప్పాలని సవాల్ చేశారు.

## కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోలేదు

2018లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 1.14 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారు. ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధించుకునే ఈ పరీక్షల నిర్వహణలో నిబంధనలను పూర్తిగా విస్మరించారు. పదో తరగతి పరీక్షల జవాబుపత్రాలను సైతం అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్టుతో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల విషయంలో భద్రతను గాలికి వదిలేసి ఇష్టానుసారం వ్యవ హరించారని మండిపడ్డారు. డిజిటల్ మూల్యాంకనాన్ని పక్కనపెట్టి మాన్యువల్ ఎవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు ఆదే శించినప్పటికీ కోర్టును తప్పుదోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేశారని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల తర్వాత సరిదిద్దుకో వాల్సింది పోయి హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం రూ. 1.19 కోట్ల విలువైన పనులకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఒకవైపు కోర్టు ఆదేశాలు ఉండగానే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టారని తెలిపారు. హైకోర్టు ఈ వ్యవహారంపై విచారణ జరిపి విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు.

## ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు

గ్రూప్-1 వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులు రాసి న పరీక్షా పత్రాలను అర్హత లేని ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారని మండిపడ్డారు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, గృహిణులు, నిరుద్యోగులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లతో జవాబుపత్రాల మూల్యాంకనం చేయించారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, హెచ్‌ఓడీలు వంటి నిపుణులు చేయాల్సిన మూల్యాంకనాన్ని టీచర్లు, లెక్చరర్లు, ఇతర అనర్హులతో చేయించడం తీవ్ర ఉల్లంఘన అని తెలిపారు. మొత్తం 158 మంది ప్యానల్‌ను ఎంపిక చేసి అందులో 72 మందికి మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని, వారిలో 25 మంది అనధికారికంగా నియమించిన వారేనని తెలిపారు. మరో 66 మంది ఎవాల్యుయేటర్లు అనధికారికంగా పరీక్ష పత్రాలు దిద్దారని వివరించారు. ప్రైవేటు వ్యక్తుల ల్యాప్‌టాప్‌లకు పరీక్షా మూల్యాంక న వివరాలను పంపించారని, పీడీఎఫ్ జవాబుపత్రాలను ప్రైవేటు ఈ-మెయిళ్లు, గూగుల్ డ్రైవ్, వాట్సప్ ద్వారా పంపించారని చెప్పారు. ఏపీపీఎస్సీ స్ట్రాంగ్‌రూమ్ నుంచి జవాబుపత్రాలను అనధికారికంగా తరలించి 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో ఉంచారని తెలిపారు. మొదట హైదరాబాద్, ఆ తర్వాత హాయ్ లాండ్‌లో మూల్యాంకనం నిర్వహించారని పేర్కొన్నారు. హాయ్ లాండ్‌లో మూల్యాంకనం జరగలేదని హైకోర్టుకు అఫిడవిట్ ఇచ్చి న సమయంలోనే లాజిస్టిక్స్ కోసం రూ.1.14 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు.

## డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు


కొత్త చైర్మన్‌గా గౌతమ్ సవాంగ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాన్యువల్ ఎవాల్యుయేషన్‌కు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. 49 వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్‌లు ముద్రించినట్లు చెప్పారు. జవాబు పత్రాల్లో వేర్వేరు రాతలు, మార్పులు, చేర్పులు, ఓవర్ రైటింగ్‌లు గుర్తించారని తెలిపారు. 734 ఓఎంఆర్ స్లిప్పులలో 718 స్లిప్పు లలో మార్పులు జరిగినట్లు వెల్లడించారు. 21 స్లిప్పులపై ఎలాంటి సంతకాలు లేకపోవడం అక్రమాల తీవ్రతకు నిదర్శనమన్నారు. గ్రూప్-1 పరీక్ష రాసిన ఒక అభ్యర్థినే అదే పరీక్షకు ఎవాల్యుయే షన్ ఎగ్జామినర్‌గా నియమించడం మరింత దారుణమని తెలిపా రు. ఎగ్జామినర్ల జాబితాలను వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో పెట్టారని తెలిపారు. మూల్యాంకనం జరిగే హాలులో 17 రోజుల పాటు సీసీ కెమెరాలు లేకపోవడం, మొబైల్ ఫోన్లను అనుమ తించడం వంటి దారుణాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం వైట్‌నర్ వినియోగించకూడదని స్పష్టం చేస్తుండగా, ఓఎంఆర్ వాల్యుయేషన్ స్లిప్పులలో వైట్‌నర్ వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదికలు వెల్ల డించాయని తెలిపారు.

## అసెంబ్లీ వేదికగా ప్రజలకు వాస్తవాలు

2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని చాలాసార్లు చెప్పానని సీఎం గుర్తుచేశారు. ప్రజావేదిక నుంచి రాష్ట్ర బ్రాండ్ వరకు దెబ్బతీశారని, ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తా రు. వ్యక్తుల కోసం వ్యవస్థ కాదు.. యువత భవిష్యత్తు కోసమే వ్యవస్థ. తప్పు చేస్తే కఠినంగా శిక్ష పడుతున్న భయం ఉండాలని అన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొ న్నారు. తప్పు చేసి పారిపోవడం కాదని, ఎందుకు జరిగిందో చెప్పా ల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తులపై ఉందన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను పూర్తిగా విశ్లేషించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. పారదర్శకమైన మూల్యాంకన విధానం, బలమైన భద్ర తా ప్రమాణాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు, మేధావుల నుంచి అభిప్రాయాలు తీసుకుని సంస్కరణలు చేపడ తామని వెల్లడించారు. ఇలాంటి అక్రమాలు మళ్లీ జరగకుండా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా దొరికిపోతారు అనడానికి ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష లే ఉదాహరణ అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇంత దారుణమైన కుంభకోణం జరిగితే రాష్ట్ర భవిష్యత్తు, నిరుద్యోగుల జీవితాలతో ఎలా ఆడుకున్నారో ప్రజలు ఆలోచించాలని సూచించారు.

# వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్లు

## చెక్కు అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు - ఇప్పటివరకూ రూ.518 కోట్ల పరిహారం



అమరావతి(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ నిర్వాసిత గ్రామా ల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300 కోట్లు అందించిన ప్రభుత్వం...బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటివరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందజేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభు త్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్ము నూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసి తులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని చెప్పారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందిం చడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. కాగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచ రణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబా లకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వా సితులకు ఇప్పటివరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్లుంది. నిర్వాసితుల కోసం ఏడు పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన ఆరు కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలివెళు తున్నాయి.

# ఫొటో జర్నలిస్ట్‌గా మారిన సీఎం చంద్రబాబు


## వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్టులు అందరిని కలిపి ఆయన సరదాగా కెమెరా తీసుకుని గ్రూప్ ఫొటో తీశారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో సీఎంను ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఈ సన్నివేశం చోటుచేసుకుంది. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్పందిస్తూ చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిల పరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు అభినందనలు తెలిపారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఎన్నో చెప్పని కథలకు ఫొటో గ్రాఫర్లు తమ చిత్రాల ద్వారా గొంతుకనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతి ఫొటో భవిష్యత్తు తరాల కోసం కాలంలోని ఓ మధురమైన ఘట్టాన్ని పదిలపరుస్తుందని వివరించారు. ప్రజలకు సమాచారం, స్ఫూర్తి అందించేలా చిరస్థాయిగా నిలిచే క్షణాలను మరింతగా బంధించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# మత్స్యకారుల కుటుంబాలకు సమాచారమివ్వండి

- గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మంత్రి అచ్చెన్న, అధికారులతో వర్చువల్ మీట్



అమరావతి(చైతన్యరథం): సముద్రంలో గల్లంతైన బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మత్స్యకారుల ఆచూకీని కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయా లని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్మలపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనలో జరుగుతున్న గాలింపు చర్యలపై మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులతో వర్చు వల్‌గా మాట్లాడారు. గాలింపు చర్యలు ఏ మేరకు జరుగుతున్నా యని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీసులు గాలిస్తున్నారని... జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు గాలింపు చర్యలను పర్యవేక్షిస్తోందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇప్పటికే రెండు డార్నియర్ విమానాలు.. నేవీ బోట్లతో పాటు మరో ఏడు బోట్లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారాదీప్ ప్రాంతాలకు చెందిన మత్స్యకారుల బోట్లను కూడా అప్రమత్తం చేసి గల్లంతైన బోటు ఆచూకీపై సమాచారం సేకరి స్తున్నామన్నారు. అయితే పారాదీప్‌కు 14 నాటికల్ మైళ్ల దూరం లో కొన్ని పడవలను గుర్తించామని, వాటి గురించి ఆరా తీస్తు న్నా మని అధికారులు సీఎంకు తెలిపారు. గాలింపు చర్యలకు సంబం ధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆ ఏడు కుటుంబాలకు తెలి యజేస్తూ ఉండాలని సీఎం ఆదేశించారు.

# చెన్నై పర్యటనకు సీఎం చంద్రబాబు

- విభజన చట్టం హామీల అమలుపై కీలక చర్చలు
- నేడు సదరన్ జోనల్ కౌన్సిల్ మీట్‌కు హాజరు
- మహాబలిపురంలో అమిత్‌షా అధ్యక్షతన సమావేశం
- హాజరుకానున్న ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు



అమరావతి(చైతన్యరథం): తమిళనాడులోని మహాబలిపురం వేదికగా గురువారం జరగనున్న 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించనున్నారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారంతో పాటు ఏపీ పునర్విభజన చట్టం అమలు, పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చర్చించ నున్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తవుతున్నా పునర్వి భజన చట్టంలోని వివిధ అంశాలు ఓ కొలిక్కి తీసుకువచ్చే అంశా న్ని సీఎం ప్రస్తావించనున్నారు. షెడ్యూల్-9-10లోని సంస్థల విభజన, ఆస్తులు-అప్పుల పంపకం, పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారంపై కేంద్రం చొరవ తీసుకోవాలని కోరనున్నారు. రెవె న్యూ గ్యాప్, పన్ను సంబంధిత అంశాలను సీఎం ప్రస్తావించ నున్నారు.

### కేంద్రం దృష్టికి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న మౌలికసదుపాయాల ప్రాజెక్టులు దుగరాజుపట్నం పోర్టు, విశాఖపట్నం-విజయవాడ మెట్రో ప్రాజె క్టులు, రైల్వే కనెక్టివిటీ, విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల వంటి అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ఏర్పాటు, పోలవ రం ప్రాజెక్టుకు నిధులు వంటి అంశాల్లో కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు మిగిలిన ప్రాజెక్టులకు వేగం గా అనుమతులు, నిధులు, కేంద్ర సహకారం కోరనున్నారు.

# ఉన్నత విద్యలో అధ్యాపక పోస్టుల భర్తీ లక్ష్యం

- రిజర్వేషన్ నిబంధనలు పటిష్ఠంగా అమలుకు మార్గం
- 1,523 పోస్టులకు మార్గం సుగమం చేసేలా సవరణలు
- అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతో పాటు, రిజర్వేషన్ నిబంధనలను చట్టపరంగా పటిష్టంగా అమలు చేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ రిజర్వేషన్ ఇన్ టీచర్స్ క్యాడర్ బిల్-2026ను మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక ఖాళీలు భారీ గా ఉన్నాయని తెలిపారు. చివరిసారిగా 2012లో నియామకాలు జరిగాయని, ప్రస్తుతం రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో సుమారు 77 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో తొలి విడతగా 1,523 అధ్యాపక పోస్టులను భర్తీ చేసే లక్ష్యాన్ని నిర్దేశిం చినట్లు వివరించారు. అయితే విశ్వవిద్యాలయ నియామకాల్లో రిజర్వేషన్, యూజీసీ మార్గదర్శకాలు, గత నియామకాలకు సంబంధించిన న్యాయపరమైన వివాదాలను దృష్టిలో పెట్టుకుని కొత్త సవరణలు అవసరమయ్యాయని తెలిపారు.

సవరణల్లో భాగంగా విశ్వవిద్యాలయాన్ని యూనిట్‌గా పరిగణిస్తూ నియామ కాల నిర్వహణ, అవసరమైనప్పుడు ఉన్న ఫ్యాకల్టీని అడ్జస్ట్ చేసేం దుకు ప్రత్యేక విధానం, అడ్జస్ట్‌మెంట్ సాధ్యం కానప్పుడు సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించే అవకాశం, డిపార్ట్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్ ప్రాతినిధ్యం కల్పించడం, సీనియారిటీ, ప్రమోషన్లకు డిపార్ట్‌మెంట్‌ను యూనిట్‌గా పరిగణించడం వంటి అంశాలను సవరణ బిల్లులో పొందుపరిచినట్లు చెప్పారు. వర్టికల్, హారిజాం టల్ విధానాలు రెండింటినీ సమన్వయంతో అమలు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని చట్టపరమైన స్పష్టత తీసుకొస్తు న్నట్లు చెప్పారు. గత నియామకాల్లో ఎదురైన న్యాయపరమైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా.. కొత్త నియామక ప్రక్రియ లీగల్ స్క్రూటినీని తట్టుకునేలా సవరణలను రూపొందించినట్లు తెలి పారు. అధ్యాపక ఖాళీల భర్తీ, రిజర్వేషన్‌కు న్యాయం, నాణ్యమైన ఉన్నత విద్య, ఈ మూడు లక్ష్యాలను కలిపేలా కొత్త నియామక వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

### నాలుగు కీలక బిల్లులకు శాసనసభ ఆమోదం

మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో బుధవారం నాలుగు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. వాటిని సభ హర్షధ్వానాల నడుమ ఏకగ్రీవంగా ఆమోదించింది. ది ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరీ కమిషన్ అమెండ్‌మెంట్ బిల్లు- 2026, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యా లయాల స్థాపన,



క్రమబ ద్ధీకరణ సవరణ బిల్లు 2026, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రైవేట్ స్కిల్ యూనివర్సిటీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ బిల్-2026లకు శాసనసభ పచ్చజెండా ఊపింది.

# డేటా సెంటర్లపై అపోహలు వద్దు

- 6.5 గిగావాట్ల లక్ష్యాన్ని పూర్తి చేశాం
- పారిశ్రామిక కేటాయింపుల నుంచే వాటికి నీరు
- పోలవరం నుంచి అన్ని అవసరాలకు అందిస్తాం
- గూగుల్ ప్రకటన తర్వాతే ఐటీ సంస్థలు క్యూ
- రాష్ట్రవ్యాప్తంగా అనుబంధ సంస్థలు వస్తున్నాయి
- అసెంబ్లీలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 6.5 గిగావాట్లకు మించకుండా లక్ష్యాన్ని పూర్తి చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అసెంబ్లీలో డేటా సెంటర్లపై వస్తున్న అపోహ లపై నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కొంతమంది కావాలని డేటా సెంటర్లపై అపోహలు సృష్టిస్తున్నారు. గూగుల్ అనే సంస్థ విశాఖ వస్తున్నా మని ప్రకటించాకే ఐటీ సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయి. మనమంతా వాడే స్మార్ట్‌ఫోన్ అందులో వినియోగించే ఏఐ డేటా సెంటర్లతో ముడిపడి ఉంది. 1995లో చంద్రబాబు ఐటీ నేర్చుకో వాలని పిలుపునిచ్చారు. ఆ ప్రక్రియలో పనిచేసే ఎంప్లాయ్ చనిపో యారు. అప్పుడున్న ప్రతిపక్షం వాళ్లు కంప్యూటర్ రేడియేషన్ వల్ల ఆ ఎంప్లాయ్ చనిపోయారని ఆరోపణలు చేశారు. అప్పుడు వెనక్కి తగ్గి ఉంటే హైదరాబాద్ ఈరోజు ప్రస్తుత స్థాయికి వచ్చేది కాదు. డేటా సెంటర్లపై వస్తున్న అపోహలు కూడా అలాంటివేనని చెప్పారు.

### గోదావరి నీరు వృథా.. డేటా సెంటర్‌కు 3 టీఎంసీలు

డేటా సెంటర్లకు సంబంధించి మేడమ్ మాధవి మూడు సమస్య లు చెప్పారు. మొదటిది నీటి భద్రత. గోదావరి నుంచి ఐదేళ్ల సరాసరి తీసుకుంటే సాధారణంగా ప్రతిఏటా 3 వేల టీఎంసీల నీరు బంగాళాఖాతంలో వృథాగా పోతోంది. మనం ఆ నీటిలో కొంతభాగాన్ని పోలవరంలోకి మళ్లించి గ్రావిటీ ద్వారా విశాఖకు తీసుకువస్తున్నాం. ప్రస్తుత సాంకేతికత ప్రకారం 6.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఇన్‌స్టాల్ అయితే 3 టీఎంసీల నీరు అవసరమవుతుంది. నేను పోలో ఆల్టో ఇంటెల్ ఏర్పాటు చేసిన డేటా సెంటర్‌ను స్వయంగా చూశాను. అక్కడ వాటర్ కూల్ టెక్నాలజీ లేదు. అంతా ఎయిర్ కూల్ టెక్నాలజీ వాడుతున్నారు. ఇంకా కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. నీటి వినియోగం మరింత తగ్గించుకుంటూ వస్తున్నారు. ఎనర్జీ అవసరాలు కూడా తగ్గించే టెక్నాలజీ రాబోతోంది. పోలవరం నుంచి వస్తున్న నీరు ప్రత్యేకం గా విశాఖపట్నం నగర ప్రజల తాగు, సాగు, పరిశ్రమల అవసరా లకు కేటాయింపులు జరిగాయి. పరిశ్రమలకు కేటాయించిన నీటి వాటా నుంచే డేటా సెంటర్లకు అవసరమైన నీరందిస్తాం. రాబో యే 18 నెలల్లో పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖ ప్రజల కు తాగునీరు అందిస్తాం. డేటా సెంటర్లకు డెడికేటెడ్ పైపులైన్ ద్వారా నీరు అందిస్తాం తప్ప సిటీ ఇన్‌ఫ్రా నుంచి మళ్లించేది లేదని స్పష్టం చేశారు.

### థర్మల్ ప్లాంట్లపై మాట్లాడరెందుకు?

1 గిగావాట్ థర్మల్ పవర్ ప్రాజెక్టు డేటా సెంటర్ ఉపయోగించే నీటి కంటే 10 రెట్లు ఎక్కువగా వినియోగిస్తుంది. విశాఖలో ఇప్పుడు డేటా సెంటర్లపై ధర్నా చేస్తున్న వారు ఏనాడు థర్మల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. ఎనర్జీ కావాలి..డేటా సెంటర్ వద్దనడం ఎలా సబబు? ఈరోజు ఉన్న పరిస్థితుల్లో ఏఐ అనివా ర్యం. అది మన జీవితంలో భాగమైంది. గూగుల్ పెద్దఎత్తున పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం వల్లే మిగిలిన గ్లోబల్ సంస్థలు విశాఖలో తమ డేటా సెంటర్లకు భూములు కేటాయిం చాలని అడుగుతున్నాయని వివరించారు.

### వన్ నేషన్- వన్ గ్రిడ్‌తో ఎంతో మేలు

విద్యుత్‌కు సంబంధించి వెస్ట్రన్ గ్రిడ్‌కు, ఇండియన్ గ్రిడ్‌కు చాలా తేడా ఉంది. మన వద్ద వన్ నేషన్- వన్ గ్రిడ్ వ్యవస్థను నరేంద్రమోదీ నాయకత్వంలో తెచ్చారు. దీనివల్ల రాయలసీమలో తయారుచేసే రెన్యువబుల్ ఎనర్జీ నార్త్ ఇండియాకు కూడా పంపించే అవకాశం ఉంది. డేటా సెంటర్లు కనీసం 70 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలని స్పష్టంగా చెప్పాం. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌నే వాడాలని వారికి చెప్పాం. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మంత్రి గొట్టిపాటి నాయక త్వంలో డిస్ట్రిబ్యూషన్ లైసెన్సు కూడా ఇచ్చాం. విద్యుత్ ఛార్జీల విషయంలో ఎలాంటి పెంపుదల ఉండదు. విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లో పెంచేది లేదని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు. పెంచకపోగా ఈ ఏడాది 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది. ప్రత్యేకించి ఒక సంస్థ 100 ఎంఎల్ డి డిశాలినేషన్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తోంది. దానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

### ఎకో సిస్టమ్ వస్తుంది.. ఉద్యోగాలు తెస్తుంది

డేటా సెంటర్ల వల్ల ఉద్యోగాలు వస్తాయా అనే చర్చ జరుగు తోంది. డేటా సెంటర్ చుట్టూ ఎకో సిస్టమ్ చాలా ముఖ్యం. ఏఐ డేటా సెంటర్స్ వస్తున్నాయి. అడ్వాన్స్ చిప్స్ రావాలి. ఆ చిప్స్‌ను ఈరోజు గూగుల్ తీసుకువస్తుంది. దానివల్ల ఏఐకి సంబంధించిన కటింగ్ ఎడ్జ్, ఇతర కంపెనీలు విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసు కుంటాయి. భారీఎత్తున వస్తున్న డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌కు ఎయిర్ కూలింగ్ సిస్టమ్ అవసరం. ప్రతి ఐదేళ్లకు దానిని అప్ గ్రేడ్ చేయాల్సి ఉంటుంది. దానివల్ల ఈరోజు కెరీర్, ఎల్జీ ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. మరో కంపెనీ కూడా ఈరోజు ఏపీకి వస్తోంది. రైజింగ్ రాయలసీమలో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నందున అక్కడ కేవలం కూలింగ్ ఎకోసిస్టమ్ వల్ల 20 వేల మందికి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించబోతున్నామని తెలిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా అనుబంధ సంస్థలు వస్తున్నాయి

పవర్ జనరేషన్, ట్రాన్స్‌మిషన్ లైన్లు 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు సరిపడా వరల్డ్ క్లాస్ డేటా సెంటర్లు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉంది. అందులో భాగంగా మరికొన్ని కంపెనీలు విశాఖలో భూములు అడుగుతున్నారు. వరల్డ్ క్లాస్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ, డెలివరీ కోసం ఇన్‌ఫ్రా కావాలని కోరుతున్నారు. అది కూడా విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేస్తాం. పవర్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలు కూడా ఈరోజు రాయలసీమకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అక్కడ ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్ ఉన్నందునే అక్కడే పవర్ ఎలక్ట్రానిక్స్ వస్తున్నాయి. అందువల్ల పవ ర్ ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. ఫైబర్ మ్యాను ఫ్యాక్చరింగ్ సంస్థలను కూడా ఏపీకి తీసుకువస్తున్నాం. విశాఖలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి గ్లోబల్ ల్యాండిం గ్‌తో అనుసంధానిస్తున్నాం. దీనివల్ల ఐటీ, జీసీసీ, ఐటీ అనుబంధ పరిశ్రమలు వస్తాయి. డేటా సెంటర్ల వల్ల లాజిస్టిక్స్, రియల్ ఎస్టే ట్ సపోర్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విశాఖ కేంద్రంగా తయారవుతోంది. గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ఒక లాజిస్టిక్స్ సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. సర్వర్, పవర్ ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్ ఫార్మర్లు, కేబుల్స్ స్టోర్ చేయడానికి విశాఖ కేంద్రంగా మరో ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తాం. దీనివల్ల వేర్ హౌసింగ్, కమర్షియల్, రెసిడెన్షియల్, ట్రాన్స్‌పోర్టేషన్, హాస్పిటాలిటీ, రిటైల్, మెయింటె నెన్స్, సర్వీసెస్‌లో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.

### విశాఖపట్నం.. ఇక ఏఐ పట్నం

అశ్వనీ వైష్ణవ్ గూగుల్ శంకుస్థాపనకు వచ్చినపుడు ఇక విశాఖ పట్నం కాదు...ఏఐ పట్నంగా మారబోతోంది అని చెప్పారు. విశాఖ గేట్ వే ఆఫ్ ఇండియా ఏఐ ఎకో సిస్టమ్ మార్చడం మా కమిట్‌మెంట్. దీంతోపాటు రియల్ ఎస్టేట్ వారు జీసీసీలు, ఐటీ సెజ్‌లు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఒక అమెరికన్ యూనివర్సిటీ ఏఐ రిలేటెడ్ సబ్జెక్ట్‌తో విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయబోతున్నారు. ఆ పేరు ఇప్పుడు చెప్పడం ఒప్పందం ప్రకారం కుదరదు కనుక చెప్పడం లేదని తెలిపారు.

### కావాలనే అపోహలు సృష్టిస్తున్నారు

కావాలని కొందరు రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు. ఎక్క డా పర్యావరణ ఉల్లంఘనలు చేయడం లేదు. కొంతమంది కావాలని దొంగ వీడియోలు తీసుకొచ్చి ఏదో అయిపోతుందని చెప్పే మాటలను పట్టించుకోవద్దు. స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సమీపంలో పోలో వోల్టో డేటా సెంటర్ స్వయంగా చూశాను. కనీసం అక్కడ ఉన్నట్లు కూడా మాకు తెలియలేదు. దయచేసి విశాఖ ప్రజలు దుష్ప్రచారం నమ్మవద్దు. మేం పట్టుదల, కమిట్‌మెంట్‌తో పనిచేస్తు న్నాం. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో డేటా సెంటర్ మన గడ్డపై ఉండాల్సిన అవసరం చాలా ఉంది. కొత్తగా ఏఐ స్మార్ట్ ఫోన్లు, డివైజ్‌లు వస్తున్నాయి. ఆ డేటా అంతా ఏఐ డేటా సెంటర్ లో స్టోర్ అవుతుంది. ఐదేళ్లలో ఆపరేటింగ్ సిస్టమ్స్ కూడా మార బోతున్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కష్టపడి పెట్టుబడులు తీసుకువస్తున్నాం. అపోహలు అస్సలు నమ్మొ ద్దు. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌లో రెన్యువబుల్ ఎనర్జీ వాడి గ్రీన్ స్టీల్ తయారు చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేటప్పుడు భూమిని చదును చేయాలి. దానిని ప్రకృతి విధ్వంసం అనడం ఎంతవరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలి. అభివృద్ధి జరిగే సమయంలో ప్రకృతిపై కొంత భారం ఉంటుంది. దానిని కనీస స్థాయిలో తగ్గించేందుకు ఒక కార్యాచరణ పెట్టుకుని మేం పని చేస్తున్నాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 2019 ఎదురుగాలిలోనూ విశాఖ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. విశాఖపట్నంపై మాకు కమిట్‌మెంట్ ఉంది. నూరుశాతం సస్టయినబుల్ మెకానిజంతో డేటా సెంటర్స్, ఐటీ ఎకో సిస్టమ్, అనకాపల్లిలో ఫార్మా మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్టీల్ ఎకో సిస్టమ్ వస్తు న్నాయి. వీటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందని చెప్పారు.

## వర్ల రామయ్యకు లోకేష్ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం):గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా నూతనంగా ఎన్నికైన టీడీపీ సీనియర్‌నేత వర్ల రామయ్యకు మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన అనంతరం మంత్రి నారా లోకేష్‌ను అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల మంత్రి లోకేష్‌కు వర్ల రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ విజయాలు, వాయిస్ మండలిలో మరింత బలంగా వినపడేలా చూడాలని లోకేష్ కోరారు.

## విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం

- యూనియన్ బ్యాంకు నుంచి రుణం
- షెల్ కంపెనీల ద్వారా నిధుల మళ్లింపు
- రూ.24 కోట్లు కొట్టేసిన నిందితులు

విజయవాడ(చైతన్యరథం): విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం వెలుగులోకి వచ్చింది. తప్పుడు సమాచారంతో యూనియన్ బ్యాంక్ నుంచి రూ.24 కోట్లను నిందితులు కొట్టేశారు. యూనియన్ బ్యాంక్ ద్వారా లోన్ తీసుకున్న డబ్బుతో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేయకుండా లోన్ మొత్తాన్ని షెల్ కంపెనీల ద్వారా నిందితులు మళ్లించారు. ఈ క్రమంలో ఆ బ్యాంకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.23.85కోట్లకు బదులుగా కేవలం రూ.25లక్షల నిల్వలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించి సీబీఐకి యూనియన్ బ్యాంక్ ఏజీయం శ్రీకాంత్ పాత్రో ఫిర్యాదు చేశారు. యూనియన్ బ్యాంక్ నుంచి ఓంకార విజయలక్ష్మి (స్టెప్స్) ప్రైవేట్ లిమిటెడ్ లోన్ తీసుకునట్లు ఆ బ్యాంక్ ఏజీయం తెలిపారు. బ్యాంక్ లోన్ రాగానే ఆరు నెలల్లోనే ఇద్దరు డైరెక్టర్ల రాజీనామా చేశారు. ఈ కేసులో నిందితులుగా డైరెక్టర్లు కోట భానుప్రసాద్, కోట శ్రావణి, కోట పృథ్వీ వెంకటతేజ, కోట రాహుల్ సాయి బాలాజీతోపాటు బ్యాంకు ఉద్యోగులను సీబీఐ అధికారులు చేర్చారు.

# రాష్ట్రంలో 37 డిగ్రీ కాలేజీలకు సొంతభవనాలు

- ఆళ్లగడ్డ డిగ్రీ కాలేజీకి నూతన భవనాన్ని నిర్మిస్తాం
- 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తాం
- త్వరలో అమరావతి సెంట్రల్ లైబ్రరీ డిజైన్ ఫైనల్
- విశాఖ, రాయలసీమ కేంద్రంగా జోనల్ లైబ్రరీలు
- శాసనసభలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో 37 డిగ్రీ కాలేజీలకు సొంతభవనాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డలో ప్రభుత్వ డిగ్రీ కళా శాల శాశ్వత భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపుపై ప్రభు త్వం వద్ద ఉన్న ప్రతిపాదనలకు సంబంధించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో సొంత భవనాలు అవసరమైన ఒక్కొక్క డిగ్రీ కాలేజీ పూర్తి చేసి అన్ని హంగులు కల్పించడానికి రూ.15 కోట్లు ఖర్చవు తుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పా టు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ఇదే సమయంలో నిధులు కూడా సమకూర్చుకోవాల్సి ఉందని తెలిపారు. ఆళ్లగడ్డకు డిగ్రీ కాలేజీకి సంబంధించి మొదటి సంవత్సరం కేవలం 18 మంది పిల్లలు ఉంటే, 2025-26 సంవత్సరానికి 103 మంది విద్యార్థులు డిగ్రీ కాలేజీలో చేరారు. ఈ కళాశాలకు కావాల్సిన భూమి ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భవనాలు, ప్రత్యేకంగా క్లాస్ రూము లు కావాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి గతంలో అక్కడకు వెళ్లినప్పుడు కాంపౌండ్ వాల్ ధ్వంసం చేశారు..తిరిగి కట్టించాలని ఎమ్మెల్యే అఖిలప్రియ అడిగారు. ఈ మొత్తాన్ని ఎస్టిమేట్ చేసి ప్రత్యేకంగా సాస్కి స్కీమ్ కింద పూర్తిచేసే బాధ్యత ప్రభుత్వం తీసు కుంటుంది. అవసరమైన మేరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు కూడా భర్తీ చేస్తాం. ఇంకా అవసరమైన ల్యాబ్స్, కంప్యూటర్స్, బెంచీలు హామీ ఇచ్చిన మేరకు ఎమ్మెల్యే పీ4 కింద సమకూర్చు కోవాలని మంత్రి సూచించారు.

### 9 నెలల్లో కడప గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

కడపలో లైబ్రరీకి సంబంధించి ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీరెడ్డి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రంథాలయాలపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్ట డం జరిగింది. ప్రత్యేకించి మంగళగిరిలో ఒక మోడల్ లైబ్రరీ ఏర్పాటు చేశాం. సుమారు కోటి రూపాయలతో ఇక్కడ పిల్లలకు అవసరమైన వసతులు, కాంపిటీటివ్ పుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పించాం. దీనివల్ల రాత్రి 8 గంటలకు కూడా అక్కడ 300 మంది వరకు ఉండి పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నారు. నియోజ కవర్గం, జిల్లా, జోనల్, సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. కొన్నిచోట్ల ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేసి కొత్త ఇన్‌ఫ్రా ఏర్పాటు చేయాల్సి ఉంది. గత ప్రభుత్వంలో జిల్లా గ్రంథాలయాలకు చేరాల్సిన సెస్సును సీఎఫ్ఎంఎస్ ద్వారా డైరెక్ట్‌గా ట్రెజరీకి తెచ్చారు. ఆ విషయాన్ని సీఎం, ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ ఏడాది నుంచి ఆ నిధులు మా శాఖకు అందిస్తున్నారు. తొమ్మిది నెలల్లో కడప గ్రంథాలయాన్ని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### దాతల సహకారంతో బలోపేతానికి అవకాశం

ప్రజాప్రతినిధులు వారి ప్రాంతాల్లో పారిశ్రామికవేత్తలు, ఉన్నత స్థానాలకు చేరిన అలూమినీల ద్వారా నిధులు సమకూరిస్తే గ్రంథా లయాలను మరింత బలోపేతం చేయడానికి అవకాశమేర్పడు తుంది. గుంటూరులో ఎంపీ, ఎమ్మెల్యేలు సంయుక్తంగా సీఎస్ఆర్ నిధులతో జోనల్ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేశారు. మండలి బుద్ధప్రసాద్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు. సెంట్ర ల్ లైబ్రరీ, గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ రెండూ ఇంటిగ్రేట్ చేసి అద్భుతమైన సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ సెంటర్, తెలుగు కల్చరల్ సెంటర్ అమరావతిలో ఒకే క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తాం. త్వరలో డిజైన్ ఫైనలైజ్ చేసి దేశంలోనే అత్యుత్తమ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసే బాధ్యత తమదని లోకేష్ తెలిపా రు. చదవడం వల్ల క్రియేటివిటీ, కొత్త కొత్త ఐడియాలు వస్తాయి. పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ఐప్యాడ్‌లకు దూరం పెట్టడంలో గ్రంథాల యాలు కీలకపాత్ర వహిస్తాయి. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. కొన్ని చోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. ఇందుకు ఒక కార్యాచరణ రూపొందించాం. రాబోయే మూడేళ్లలో అవి పూర్తిచేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో ఉన్న అద్భుతమైన జోనల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అది ఆంధ్రా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తే విద్యార్థులు, యువతకు పోటీపరీక్షలకు ఉపయోగకరంగా ఉంటుంది. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీకి దీటుగా విశాఖలో ఏర్పాటు చేస్తాం. రాయలసీమ కేంద్రంగా కూడా అద్భుతంగా, అన్ని హంగులతో జోనల్ లైబ్రరీ యాంపి థియేటర్, ఆడిటోరియం, పోటీపరీక్షలకు కావాల్సిన పుస్తకాలు ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## ప్రధాని జన్ విశ్వాస్‌లో భాగంగానే

# ప్రైవేటు వర్సిటీల సవరణ బిల్లు

- స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు
- రాష్ట్రంలో మరో మహిళా వర్సిటీ ఏర్పాటు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం
- అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్



అమరావతి(చైతన్యరథం): కేంద్రంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'జన్ విశ్వాస్' నినాదంలో భాగంగానే "ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు 2026"ను ప్రవేశపెడుతున్నట్లు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. నేడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కేవలం ప్రైవేటు రంగానికి, పరిశ్రమలకు మాత్రమే కాకుండా అన్నిరంగాలకు వర్తింపజేయాలని సీఎం స్పష్టంగా చెప్పారు. ఇందులో భాగంగా ఒక కమిటీని కూడా నియమించాం. ఆ కమిటీ రాష్ట్రంలోని అన్ని శాఖల కార్యదర్శులను కలిసి సంప్రదింపులు జరిపింది. ప్రత్యేకంగా ఉన్నత విద్యా శాఖను కూడా కలిసి అనేక సూచనలు అందించింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతోపాటు రాష్ట్రంలోని స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరం. అత్యంత ప్రాధాన్యత కలిగిన బిల్లు ఇది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే ఉత్తరప్రదేశ్‌లో సుమారు 111 విశ్వవిద్యాలయాలు, గుజరాత్‌లో 100 విశ్వవిద్యాలయాలు, రాజస్థాన్‌లో 94 విశ్వవిద్యాలయాలు, కర్ణాటకలో 91 విశ్వవిద్యా లయాలు, తమిళనాడులో 65 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 56 విశ్వ విద్యాలయాలు ఉన్నాయి. వాటిలో 22 ప్రభుత్వ, 14 ప్రైవేటు, 7 డీమ్డ్, 10 స్టాట్యుటరీ విశ్వ విద్యాల యాలు, 3 కేంద్ర విశ్వవిద్యాలయాలు. ఇవికాకుండా NISER, IIT, IIM వంటి జాతీయ సంస్థలు కూడా 10 ఉన్నా యి. రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలకు అనుబంధంగా 2602 కళాశాలలు ఉండగా, వాటిలో సుమారు 2369 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని వివరించారు.

### ప్రధానమైన సవరణలు ఇవే

*ప్రతిపాదిత సవరణల్లో మొదటిది భూమి నిబంధన:* గతంలో ప్రైవైటు వర్సిటీ స్థాపనకు కనీసం 50 ఎకరాలు ఉండాలనే నిబంధన ఉండేది. కేంద్రప్రభుత్వం భూమిపై నిబంధనలు తొల గించిన నేపథ్యంలో మనం 50 ఎకరాలను 10 ఎకరాలకు తగ్గించాం. ఇది సీఆర్‌డీఏ, గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తిస్తుంది. మిగిలిన ప్రాంతాలలో బ్రౌన్ ఫీల్డ్, గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయాలకు 15 ఎకరాలు నిర్ణయించాం.

*రెండవది పెట్టుబడి నిబంధన:* కనీస పెట్టుబడిపై నిబంధనను తొలగించాం. ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నియమించే నిపుణుల కమిటీ ద్వారా ఝుంవ్ శీ ఝుంవ దీుంఅంపై సమీక్షిస్తారు.

*ఎండోమెంట్ ఫీజు:* ఇది 5 కోట్ల రూపాయలకు తగ్గించడమైనది.

*అక్రిడిటేషన్:* బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంగా మార్చేందుకు UGC మార్గదర్శకాల ప్రకారం కనీసం 3.01 సీజీపీఏ తప్పనిసరి చేశాం.

*జాయింట్ డిగ్రీ నిబంధన:* గతంలో ప్రపంచంలోని టాప్ 100 విదేశీ విశ్వవిద్యాలయాలతో జాయింట్ డిగ్రీ ఉంటేనే విశ్వవిద్యా లయంగా మార్చాలన్న నిబంధనను తొలగించాం. కొత్తగా వచ్చే విదేశీ విశ్వవిద్యాలయాలు 3 నుంచి 5 సంవత్సరాల ట్రాక్ రికార్డు చూసిన తర్వాతే జాయింట్ డిగ్రీకి ముందుకు వస్తాయి.

### మరో మహిళా వర్సిటీ రాబోతోంది

ఈ బిల్లు ద్వారా రాష్ట్ర చరిత్రలో రెండవది అయిన "విష్ణు మహిళా విశ్వవిద్యాలయం" ఏర్పాటుకు వెసులుబాటు కల్పించాం. డీమ్డ్ విశ్వవిద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రభుత్వ విధానం కనుక ఫాస్ట్‌ట్రాక్ అప్రూవల్ ద్వారా మొత్తం ప్రక్రియను 60 రోజు లలో పూర్తి చేసి ఆన్‌లైన్ పారదర్శక విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతి ప్రాంతంలో క్లస్టర్ ఆధారిత విధానం ద్వారా స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, అక్వా, సిమెంటు, స్టీలు, మెడికల్ డివైస్, ఫార్మా సిటీ వంటి 22రకాల క్లస్టర్లు వస్తున్నాయి. వాటికి అనుగుణంగా విశ్వ విద్యాలయాలు రీసెర్చి ఓరియంటేషన్ వైపు వెళ్లేందుకు ఈ సవరణలు తోడ్పడతాయి. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, విష్ణూస్ ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీ, ఆర్‌వీఎస్ యూనివర్సిటీ, ప్రగతి యూనివ ర్సిటీ వచ్చాయి. క్వాలిటీలో రాజీ లేకుండా, రీసెర్చిపై ప్రత్యేక దృష్టి, ఇండస్ట్రీ లింకేజీ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యా లయాల ఏర్పాటే ఈ బిల్లు ముఖ్యోద్దేశమని తెలిపారు.

# ఉన్నత విద్యలో సంస్కరణలు

- అందుకే రెగ్యులేటరీ కమిషన్ అమెండ్‌మెంట్ బిల్లు
- గతంలో కమిషన్ పరిధులు దాటి వ్యవహరించింది
- శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): ఉన్నతవిద్యలో అనేక సంస్కరణలు ఈరోజు ప్రజా ప్రభుత్వం తీసుకువస్తోంది. అందులో భాగంగానే ది ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరీ కమిషన్ అమెండ్‌మెంట్ బిల్ - 2026ను తెచ్చామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అసెంబ్లీలో బిల్లును లోకేష్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడు తూ ఇది చాలా కీలకమైన బిల్లు అని తెలిపారు. గతంలో ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరీ కమిషన్ యాక్ట్ అనేది ఉండేది. అది ఇప్పుడు కమిటీ కింద మార్చాల్సిన ఆవశ్యకతను సభ్యులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. గత సెషన్ లో ఉన్నత విద్య కమిషనర్ పాలనా సంబంధ సమస్యలు, అడ్మిషన్లపై చర్చించడం జరిగింది. ఏపీ ఉన్నత విద్యామండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) అనేది కేవలం ఎగ్జామినేషన్స్‌పై దృష్టిపెట్టడం, కరిక్యులమ్ బలోపేతం చేయడం, ఇండస్ట్రీ లింక్ ఎలా చేయాలనే దానిపై ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు సవరణ తీసుకురావడానికి ప్రధాన కారణం గతంలో ఉన్న రెగ్యులేటరీ కమిషన్ రాజ్యాంగ పరిధులను దాటి వ్యవహ రించింది. ఉన్నత విద్య కమిషనర్, ఉన్నత విద్యామండలికి సమాంతర వ్యవస్థగా తయారైంది. విధివిధానాలు స్పష్టంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు.

### అన్ని పనులు కమిషన్ తానే చేయడం మొదలెట్టింది

యూజీసీ, ఏఐసీటీఈ నేషనల్ కౌన్సిల్స్, ఉన్నత విద్యామండలి, యూనివర్సిటీలు చేయాల్సిన పనులను కూడా ఈ కమిషన్ చేయడం మొదలుపెట్టింది. దీనివల్ల పాలనాపరమైన గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే. ఈ ఫీ రెగ్యులేటరీ కమిటీ ద్వారా ఎట్టి పరిస్థితుల్లో ఏ యూనివర్సిటీ, ఏ కాలేజీ ఎక్కడా ప్రాఫిట్ హియరింగ్ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. అనేకమంది నిపుణులు మీరు బేస్ ఫీ ఫిక్స్ చేస్తున్నారు బాగానే ఉంది..కానీ క్వాలిటీ ఎక్కడ బాగుందో అక్కడ మీరు ఎక్కువ ఫీ ఇవ్వండి. అప్పుడు మాకు కూడా ఇన్సెంటివ్ ఉంటుంది, రీసెర్చి కూడా చేశామని చెప్పారు. అదేవిధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రభుత్వ విధానం గనుక స్పీడ్‌తో పాటు క్వాలిటీ లింక్ చేసి ఫీ ఇన్సెంటివైజేషన్, ఫీ ఫిక్సేషన్ చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నందున ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

### ఇతర రాష్ట్రాలలో కూడా అధ్యయనం చేశాం

ఇతర రాష్ట్రాల్లో ఏం జరుగుతుందన్నది కూడా మేం అధ్యయనం చేశాం. మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, తమిళనాడు కూడా కేవలం ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ఈ వ్యవస్థను ముందుకు నడిపిస్తున్నారు. ఈ అమెండ్‌మెంట్ ద్వారా చాలా స్పష్టంగా కమిషన్ ని కమిటీగా మార్చుతున్నాం. వాళ్ల పరిధి కేవలం ఫీ రెగ్యులేషన్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ కమర్షియలైజేషన్ అనేది స్పష్టం చేశాం. ఫీజుకు సంబంధం లేని కార్యకలాపాలను ఈ కమిటీ పరిధి నుంచి తీసి ఉన్నత విద్య కమిషనర్‌కు ఇవ్వడం జరిగింది. గతంలో రిటైర్డ్ హైకోర్ట్ జస్టిస్ చైర్‌పర్సన్‌గా పెట్టాలని ఉంది. అది మేము కొనసాగిస్తున్నాం. ఎక్స్‌అఫీషియో మెంబర్స్‌గా ఏకంగా జేఎన్‌టీయూ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉన్నత విద్యామండలి చైర్మన్, ఉన్నత విద్య కమిషనర్‌ని కౌన్సిల్ రిప్రజెంటేటివ్స్‌గా ఇందులో పొందుపరిచాం. ప్రొసీజర్ మొత్తం మోడర్నైజ్ చేసి పారదర్శకమైన మెకానిజంతో ఫిక్స్‌డ్ టైమ్ లైన్స్ పెట్టి ఒక డిజిటల్ రిపోర్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా లెజిస్లేటివ్‌కి అకౌంటబిలిటీగా ఉంచే లక్ష్యంతో ఈ సవరణ బిల్లు తెస్తున్నట్లు చెప్పారు.

---

## స్కిల్ యూనివర్సిటీలకు ఏపీ కొత్త బాట



- క్లాస్‌రూమ్ నుంచి కంపెనీ స్థాపన వరకు
- పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు
- యువతకు ఉద్యోగావకాశాలే మా లక్ష్యం
- విద్యాశాఖ మంత్రి లోకేష్
- అసెంబ్లీలో ప్రైవేట్ స్కిల్ వర్సిటీస్ బిల్లు

అమరావతి(చైతన్యరథం): స్వర్ణాంధ్ర-2047లో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించాలంటే పెట్టుబడులతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న మానవవనరులు కూడా అవసరమని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర యువతలో ఉన్న స్కిల్ గ్యాప్‌ను తగ్గించి పరిశ్రమలకు అవసరమైన జాబ్-రెడీ వర్క్‌ఫోర్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా ఏపీ స్టేట్ ప్రైవేట్ స్కిల్ యూనివర్సిటీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ బిల్-2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువత దొరకడం లేదని పరిశ్రమల యజమానులు చెబు తుంటే, నైపుణ్యానికి సరిపోయే ఉద్యోగాలు లేవు అని యువత అంటోందని మంత్రి తెలిపారు. ఈ స్కిల్ గ్యాప్‌ను తగ్గించడమే స్కిల్ యూనివర్సిటీల బిల్లు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో స్కిల్ ఎడ్యుకేషన్‌ను ఉన్నత విద్యతో అను సంధానం చేయాలనే విధానానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిందని చెప్పారు.

### డిగ్రీతోపాటు పని అనుభవంతో వచ్చేలా చర్యలు

ప్రైవేట్ స్కిల్ యూనివర్సిటీలకు గ్రీన్ ఫీల్డ్‌తో పాటు ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇప్పటికే ఉన్న సంస్థలను బ్రౌన్ ఫీల్డ్ విధానంలో స్కిల్ యూనివర్సిటీలుగా మార్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీల పాలనలో ఇండస్ట్రీ ఎంబెడెడ్ డెలివరీ అండ్ గవర్నెన్స్, హబ్ అండ్ స్పోక్ మోడల్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పరిశ్రమలు నేరుగా కోర్సులు, పరికరాలు, శిక్షణ, ఆన్ ది జాబ్ ట్రైనింగ్‌లో భాగస్వాములు కావడానికి మార్గం సుగమం చేస్తున్నామని తెలిపారు. శ్రీ సిటీలో ప్రారంభమైన శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ఉదాహరణగా పేర్కొంటూ జర్మన్ మోడల్ ఆధారంగా 33 శాతం క్లాస్‌రూమ్ లెర్నింగ్, 66 శాతం ఇండస్ట్రీలో అప్రెంటిస్‌షిప్/ఆన్ ది జాబ్ ట్రైనింగ్ అందించే విధానాన్ని వివరించారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు కేవలం డిగ్రీతో కాకుండా పని అనుభవంతో బయటకు వస్తారని తెలిపారు.

### నైపుణ్య శిక్షణతో ఉద్యోగావకాశాలు లక్ష్యం

యూజీసీ గుర్తింపు పొందిన డిగ్రీతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం వల్ల ఉద్యోగావకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. రాయలసీమలో ఫైటర్ జెట్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, సోలార్ వంటి తయారీ రంగాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉభయగోదావరి ప్రాంతాల్లో ఆక్వా రంగానికి, రాష్ట్రవ్యాప్తంగా తయారీ, ఎనర్జీ, హెల్త్, ఐటీ, హాస్పిటాలిటీ తదితర రంగాలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అవసరమని చెప్పారు. సాంప్రదాయ వృత్తుల్లోనూ స్కిల్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, లిఫ్ట్ మెకానిక్స్, టూ వీలర్, ఫోర్ వీలర్ మెకానిక్స్ వంటి రంగాల్లో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. డిగ్రీ ఇచ్చే విద్య నుంచి..ఉద్యోగం ఇచ్చే నైపుణ్య విద్య వైపు రాష్ట్ర ఉన్నత విద్య వ్యవస్థను తీసుకెళ్లడమే ఈ బిల్లు లక్ష్యమని వెల్లడించారు.

---

## సీఎం చంద్రబాబును కలిసిన శ్రీశ్రీ రవిశంకర్



అమరావతి(చైతన్యరథం): ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఏపీ సీఎం చంద్రబాబును కలిశారు. ఏపీ పర్యటనకు వచ్చిన ఆయన అమ రావతిలోని సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికతను వినియో గించాలనే సీఎం దార్శనికత, చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. అంతకుముందు ఆయన ప్రకాశం జిల్లాలో ఒంగోలులో పర్యటించారు. శ్రీశ్రీ రవిశంకర్ విద్యామందిర్, శ్రీశ్రీ తత్వ పంచకర్మ కేంద్రం, వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు.

---

## 100 మున్సిపాలిటీల్లో త్వరలో ఎన్నికలు




అమరావతి(చైతన్యరథం): ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లను యధాతథంగా అమలు చేస్తూ ముందుకెళ్లనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ కమిషనర్, సంచాలకులు ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే పాలక వర్గాల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీ కాలం పూర్తి చేసుకోనున్న మరో 13 చోట్ల కూడా ఇప్పుడే ఎన్నికలు జరపను న్నారు. న్యాయపరమైన వివాదాలు, ఇతర సమస్యల కారణంగా మిగిలిన 23 పురపాలక సంఘాల్లో ప్రస్తుతానికి ఎన్నికలు సాధ్య పడవని ప్రభుత్వం తెలిపింది. 16వ ఆర్థిక సంఘం తాజా మార్గదర్శకాల ప్రకారం.. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు కావాలంటే ప్రజలతో ఎన్నికైన పాలకవర్గం తప్పనిసరి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోతే పట్టణ స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదముంది. రాజ్యాంగ బద్ధమైన పాలనతో పాటు, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసు కునే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘంతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవా లని పురపాలక శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, వార్డుల విభజన, ఇతర ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసి నోటిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది.

# అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం

- సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు పంపాం
- 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ
- కొత్త నిబంధనలతో అవయవదానానికి ఊతం
- 'స్వాప్ దానం'కు అవకాశం
- శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- మంత్రి ప్రవేశపెట్టిన మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లుకు సభ ఆమోదం

అమరావతి (చైతన్య రథం): జీవన్మృతుల (బ్రెయిన్‌డెడ్) వ్యక్తుల అవయవదానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.10,000 నుంచి ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్టు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026పై బుధవారం శాసనసభలో మంత్రి మాట్లాడారు. అవయవదానం, ప్రాముఖ్యత, ప్రస్తుత పరిస్థితులు, బిల్లులోని ముఖ్యాంశాల గురించి వివరించారు. ఒక బ్రెయిన్‌డెడ్ వ్యక్తినుంచి ఎనిమిది అవయవాలను సేకరించి అవసరమైన వారికి అందించవచ్చని మంత్రి తెలిపారు.

**5,920మంది నిరీక్షణ**

రాష్ట్రంలో సుమారు 5,920 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరిలో దాదాపు 100మంది గుండె, 3,000 మంది కిడ్నీ, 2,000 మంది లివర్ మార్పిడికి నిరీక్షిస్తున్నారని మంత్రి వివరించారు. పాంక్రియాస్ మార్పిడి కోసం నలుగురు ఉన్నారన్నారు. పుట్టిన నెల రోజుల వయసున్న శిశువులనుంచి 90 ఏళ్ల వయసున్నవారి వరకు అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. పదేళ్లలోపు వయసున్న సుమారు 40 మంది పిల్లలు కూడా ఈ జాబితాలో ఉన్నారని వెల్లడించారు.



**అపోహలు తొలగింపులో ఎమ్మెల్యేలూ భాగస్వామ్యం కావాలి**

అవయవదానంపై అపోహలను తొలగించే దిశగా ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ప్రజల్లో ప్రభావం చూపగల ప్రముఖులను కూడా భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు ద్వారా అవయవదానంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించినట్టు వివరించారు. అలాగే అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు శాసనసభ్యులు అవయవదానం ప్రాముఖ్యత గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగ కల్పనపై పరిశీలన**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీవన్మృతుల అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకొస్తే రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నామని, దాత పార్థివ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతున్నాయన్నారు. అలాగే దాతల కుటుంబాల ఆర్థిక నేపథ్యం ఇతర అంశాల ప్రాతిపదికన అర్హులైనవారు ఉంటే పొరుగు సేవలు లేదా ఒప్పంద విధానంలో ఉద్యోగాన్ని ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

**మూడు నుంచి తొమ్మిదికి అవయవ మార్పిడి కేంద్రాలు**

రాష్ట్రంలోని ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాల సంఖ్యను మూడునుంచి తొమ్మిదికి పెంచామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అవయవ మార్పిడి సేవలను విస్తరించడమే లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని 12 టీచింగ్ ఆసుపత్రులను కూడా రాబోయే రోజుల్లో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. కిడ్నీ, లివర్‌వంటి అవయవాల మార్పిడిలో ప్రైవేటు ఆసుపత్రుల వాటా ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వరంగంలోనూ ఈ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోని పద్మావతి ఆసుపత్రిలో గత ఏడాది 18 హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు జరిగినట్లు మంత్రి వెల్లడించారు.

**100మందికి పైగా దాతలు ముందుకొచ్చేలా కృషి**

ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అవగాహన కార్యక్రమాల ఫలితంగా అవయవదాతల సంఖ్య పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2023లో 41మంది దాతలు ముందుకు రాగా 126 అవయవ మార్పిడులు జరిగాయి. 2024లో 66 మంది దాతలు ముందుకు వస్తే.. 210 అవయవ మార్పిడులు జరిగాయి. 2025లో 93మంది దాతలు ముందుకు రాగా 300 అవయవ మార్పిడులు జరిగాయి. ఈ ఏడాది ఇప్పటికే 74మంది దాతలు ముందుకు వచ్చారని, 200కు పైగా అవయవ మార్పిడులు జరిగినట్లు మంత్రి తెలిపారు. ఏడాది ముగిసేలోగా 100 మందికి పైగా దాతలు, 400కు పైగా అవయవ మార్పిడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వం మేరకు ఈ రంగంలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

**తాత.. అవ్వలకు అవకాశం**

బిల్లులో పేర్కొన్న కొత్త నిబంధనలతో భార్య, భర్త, తల్లిదండ్రులు, పిల్లలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లతోపాటు తాత, అవ్వ, మేనమామ, మేనత్తలను కూడా దగ్గరి బంధువులుగా గుర్తించనున్నట్టు మంత్రి తెలిపారు. గుర్తింపుపొందిన ఆసుపత్రుల్లో అవయవదాన ప్రక్రియను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బాధ్యుల నియామకం జరుగుతుందని తెలిపారు. దాత-గ్రహీతల వివరాలను నమోదు చేసి మార్పిడి ప్రక్రియను పర్యవేక్షిస్తారని చెప్పారు.

**'స్వాప్ దానం'కు అవకాశం**

రెండు కుటుంబాల్లో దాత-గ్రహీతలకు అవయవాలు పరస్పరం సరిపడే పరిస్థితుల్లో 'స్వాప్ దానం'కు అవకాశం లభిస్తుందని తెలిపారు. నిర్దిష్ట వైద్య పరిస్థితుల్లో గుండె ఆగిన తర్వాత కూడా అవయవ సేకరణకు అవకాశం ఉంటుంది. మైనర్ల నుంచి అవయవాలు, కణజాలాల సేకరణపై కఠిన పరిమితులు విధించినట్లు తెలిపారు. విదేశీయులకు అవయవదానం విషయంలో ప్రత్యేక అనుమతి తప్పనిసరి చేశామని, అవయవాల అక్రమ కొనుగోలు, అమ్మకాలు, మధ్యవర్తిత్వాన్ని అరికట్టేందుకు కఠిన శిక్షలు నిబంధనలు రూపొందించినట్టు పేర్కొన్నారు. అక్రమంగా అవయవం తొలగిస్తే గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు, రూ.20 లక్షల జరిమానా.. అక్రమ వ్యాపారానికి 5-10 ఏళ్ల జైలు, రూ.20 లక్షలనుంచి రూ.కోటి వరకు జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయని మంత్రి వివరించారు.

**బిల్లుకు ఆమోదం**

అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశపెట్టిన బిల్లుకు చర్చ అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆమోదం తెలిపారు.

# ఈ నెలలోనే వెలిగొండ వెలుగులు

- నెరవేరబోతున్న మూడు దశాబ్దాల చంద్రన్న కల
- నిర్వాసితులకు మరో రెండు వందల కోట్లు
- జలవనరుల మంత్రి ఎన్ రామానాయుడు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): కరువు పీడిత, ఫ్లోరైడ్ బాధిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలిగొండ ద్వారా వెలుగులు నింపబోతున్నామని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1996లో నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా వెలిగొండ శంకుస్థాపన జరిగిందన్నారు. అదే చంద్రబాబు నేడు కూటమి ప్రభుత్వాధినేతగా ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి ఈ నెలలోనే జలాలు విడుదల చేస్తుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు.

ఇదే వెలిగొండ పూర్తికాకుండానే ప్రారంభోత్సవం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేసిన వైసీపీ అధినేత జగన్ చరిత్రహీనుడిగా ప్రజల మదిలో మిగిలిపోయాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024లో జలవనరుల శాఖ సమీక్షలో 2026 ఆగస్టునాటికి వెలిగొండ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. ఆ లక్ష్యసాధనకు అనుగుణంగా రెండేళ్లలో, హెడ్ రెగ్యులేటర్‌కి సంబంధించి సీసీ వాల్స్‌గానీ, వింగ్స్‌గానీ అన్నీ గడచిన మే నాటికి పూర్తి చేశామన్నారు. అలాగే కృష్ణా నది నుంచి టన్నెల్‌కి వచ్చేటువంటి జలాలకు అప్రోచ్ ఛానల్ దగ్గర 80 వేల మెట్రిక్ టన్నులు మక్‌ను కూడా తొలగించామన్నారు. నీరు వచ్చే మార్గాన్ని కూడా ఈ ఏడాదే ఏర్పాటు చేశామన్నారు. 5 కిలోమీటర్ల బెంచింగ్ టన్నెల్‌లో ఉండిపోతే, ఈ రెండేళ్లలోనే ఆ 5 కిలోమీటర్ల బెంచింగ్‌ని పూర్తి చేశామన్నారు.

టన్నెల్-2లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి చూస్తే 7 కిలోమీటర్లు, అంటే 7,000 మీటర్ల లైనింగ్ మిగిలి ఉన్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ రెండేళ్లలో రేయింబవళ్లు పనిచేసి 6,907 మీటర్లు పూర్తి చేసినట్టు చెప్పారు. మిగిలిన 81 మీటర్లు ఐదారు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా టన్నెల్ బోరింగ్ మిషన్ తొలగింపు విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. అటువంటి టీబీఎం తొలగింపు విషయంలో న్యాయవివాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పట్టించుకుని పరిష్కరించారన్నారు. 1900 టన్నులు బరువు, 175 మీటర్ల పొడవు ఉన్నటువంటి టీబీఎం మిషన్ తొలగింపు.. సంక్లిష్ట పనిని చాకచక్యంగా దాదాపు పూర్తి చేశామన్నారు. టీబీఎం శకలాల తాలూకు వ్యర్థాలు ఇంకా 300 టన్నులు ఉన్నాయని వీటిని మరో నాలుగు, ఐదు రోజుల్లో తొలగిస్తామని మంత్రి చెప్పారు. అలాగే అతి ముఖ్యమైన ఫీడర్ కెనాల్ నడవడానికి వీలులేని పరిస్థితిలో ఉండేదన్నారు. అటువంటి 21 కిలోమీటర్ల పొడవున్న ఫీడర్ కెనాల్‌కు కూటమి ప్రభుత్వ అధినేతగా చంద్రబాబు రూ.460 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ 2026 జనవరిలోనే శంకుస్థాపన చేసిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అన్నిటికంటే మించి వెలిగొండ నిర్వాసితులకు రూ.900 కోట్ల చెల్లించాల్సి ఉంది. ఐదేళ్ల పదవీకాలంలో జగన్ నిర్వాసితులకు ఒక పైసా కూడా చెల్లించకుండా మోసం చేశాడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2557 మంది నిర్వాసితులకు రూ.318 కోట్లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ మరో 1600మంది నిర్వాసితులకు రూ.200 కోట్లు ఇచ్చామన్నారు. మిగిలిన మొత్తాన్ని వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోపాటు చెల్లిస్తామన్నారు. తమ ప్రభుత్వానికి ప్రాజెక్టు ఎంత ముఖ్యమో నిర్వాసితులు కూడా అంతే ముఖ్యమని రామానాయుడు చెప్పారు. రెండేళ్లలోనే రూ.3,000 కోట్ల రూపాయలు వెచ్చించి వెలిగొండ కల సాకారం చేసినందుకు చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన ఏడు కాలనీలలో నాలుగు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. మిగిలిన మూడు కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు.





## నెలాఖరులో నల్లమల సాగర్‌కి కృష్ణా జలాలు

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్య రథం): వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది సీఎం చంద్రబాబు నాయుడేనని, ప్రారంభోత్సవం చేస్తోంది చంద్రబాబు నాయుడేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో వెలిగొండ నిర్వాసితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.200 కోట్ల పరిహారం చెక్కును అందజేశారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులతోపాటు నిర్వాసితుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా తొలి విడత రూ.318 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. నేడు రెండో విడతగా మరో రూ. 200 కోట్లు అందజేశామన్నారు. మిగిలిన రూ.400 కోట్లు నిర్వాసితులకు త్వరలోనే చెల్లించి ఈ నెలలోనే నల్లమల్ల సాగర్‌కు నీరిస్తామన్నారు. వెలుగొండ నిర్వాసితులను గొడ్డలి పార్టీ దారుణంగా మోసగించిందని, పూర్తికాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత ఆ పార్టీ నాయకుడికే చెల్లిందన్నారు. చెప్పినట్లే మార్కాపురం జిల్లా చేశామని, వెలుగొండకు శంకుస్థాపన చేసిన చంద్రబాబే తిరిగి ప్రారంభిస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# గల్లంతైన మత్స్యకారుల రక్షణకు చర్యలు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యవేక్షణ
- భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులతో సమన్వయం
- కొనసాగుతున్న విస్తృత గాలింపు



అమలాపురం (చైతన్య రథం): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తోంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ, గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యవేక్షణలో రాష్ట్ర మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం, పోలీస్, మెరైన్ విభాగాలు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఆగస్టు 3న ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ముత్యాలమ్మ బోటులో ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారు. కోపనాతి రామకృష్ణ, కొల్లాటి యేసుదాసు, పాలేపు సంతోషారావు, కర్రి రాంబాబు, కొల్లాటి శ్రీనుబాబు, సంగాడి తాతారావు, పోనాడి సతీష్‌లు బోటులో ఉన్నారు. వీరంతా అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలకు చెందినవారు. సాధారణంగా పది రోజుల్లో తిరిగి వస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి సముద్రంలోకి వెళ్లినప్పటికీ, నిర్ణీత గడువు దాటిన తరువాత కూడా బోటు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 17న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించి గాలింపు చర్యలను ప్రారంభించారు.

### 300 నాటికల్ మైళ్ల పరిధిలో విస్తృత గాలింపు

గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం కోస్ట్‌గార్డ్‌కు చెందిన 5 నౌకలు, భారత నౌకాదళానికి చెందిన 2 నౌకలు, అలాగే నేవీకి చెందిన 2 అత్యాధునిక విమానాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. సుమారు 300 నాటికల్ మైళ్ల పరిధిలో సముద్ర ప్రాంతాన్ని జల్లెడ పడుతూ బోటు, మత్స్యకారుల ఆచూకీ కోసం నిరంతరంగా శోధన కొనసాగుతోంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం తదితర తీర ప్రాంతాల రక్షణ విభాగాలకు సమాచారం అందించి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు. సముద్ర ప్రవాహాలు, వాతావరణ పరిస్థితులు, బోటు ప్రయాణించే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని గాలింపు పరిధిని విస్తరిస్తున్నారు.

### పారాదీప్ సమీపంలో బోటు గుర్తింపు

తాజాగా ఒడిశాలోని పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో పసుపు రంగులో ఉన్న 'ముత్యాలమ్మ' పేరుతో కూడిన బోటును గుర్తించినట్లు సమాచారం అందింది. దీనిపై అధికారులు అప్రమత్తమై, గుర్తించిన బోటు గల్లంతైన మత్స్యకారుల బోటేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించారు.

### బోటులో ఇంధనం, ఆహార నిల్వలు

గల్లంతైన బోటులో సుమారు 1,000 లీటర్ల డీజిల్, దాదాపు 20 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు ఉన్నట్లు అధికారులకు సమాచారం ఉంది. ప్రస్తుతం సముద్ర వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉండటంతో మత్స్యకారులు క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### కుటుంబ సభ్యులకు మంత్రి భరోసా

గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులతో జిల్లా యంత్రాంగం నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తోంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా అధికారులను ఆదేశిస్తున్నారు. గాలింపు చర్యల్లో లభిస్తున్న తాజా సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, మత్స్యకారులను సురక్షితంగా గుర్తించి ఒడ్డుకు చేర్చే వరకు గాలింపు చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా రక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మత్స్యశాఖ, భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీస్, తీర ప్రాంత రక్షణ విభాగాలు సమన్వయంతో గాలింపు, రక్షణ చర్యలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నాయని రాష్ట్ర మత్స్యశాఖ వెల్లడించింది.

# ఏలేరు ఆయకట్టుకు జలాలు

- సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- రెండేళ్లలో రూ.25 కోట్లతో 548 పనులు చేపట్టాం
- రూ.1800 కోట్లతో పోలవరం ఎడమ కాల్వ పనులు పూర్తి
- చంద్రబాబు ముందుచూపు వల్లే ఏలేరు ఆయకట్టుకు జలాలు
- అసెంబ్లీలో జలవనరుల మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్య రథం): ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సూచనల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టామని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం అసెంబ్లీలో యల్లసిరి కెనాల్ పనులు, ఏలేరు జలాశయం పరిధిలోని ఆయకట్టుకు నీటి సరఫరాపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సూచనలతో ఇటీవలే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టామని మంత్రి తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరందించాలనే ముందుచూపుతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంను నిర్మించారని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ 53 వేల ఎకరాల ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు, 1.48 లక్షల ఎకరాల పుష్కర ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం ఉత్తరాంధ్రకు సాగు, తాగునీరు అందించే పోలవరం ఎడమ కాలువ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కనీసం తట్టమట్టి పని కూడా చేయలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పోలవరం ఎడమ కాల్వ పనులపై రూ.1,800 కోట్లు ఖర్చు చేసి, అత్యంత క్లిష్టమైన పాంపా, తాండవ, ఏలేరు నదుల క్రాసింగ్ పనులతోపాటు 11 హైవే క్రాసింగ్ వంతెనల పనులను పూర్తి చేశామని తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంతోపాటు పోలవరం ఎడమ కాల్వ పనులను ముందుకు తీసుకెళ్లడంవల్లే ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించే పరిస్థితి ఏర్పడిందని మంత్రి స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి అవసరాల కోసం 950 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏలేరు ఆయకట్టుకు ఇప్పటివరకు 2.6 టీఎంసీ నీటిని పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఏలేరు నదీగర్భంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా బెడ్ లెవల్ పడిపోయిందని, దీంతో గ్రావిటీ ద్వారా నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఏలేరు ఆయకట్టు పరిధిలో నిర్వహణ, మరమ్మతుల పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 548 ఓ అండ్ ఎం పనులకు రూ.25 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినోవంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏలేరు ఆయకట్టుకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మరో రూ.15.84 కోట్లతో ఓ అండ్ ఎం పనులకు ప్రతిపాదనలు పంపామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఏలేరు ఆయకట్టు రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు నిరంతరం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# జగన్ వైఖరిపై మంత్రి కొల్లు ఫైర్

- చట్టసభలను గౌరవించని వ్యక్తి చట్టసభల్లో ఉండడం అవసరమా?
- జగన్ బయట ఉండి ప్రెస్ మీట్లు పెట్టడం కాదు... దమ్ముంటే అసెంబ్లీకి రావాలి
- ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డుకోవాలని చూడడం సిగ్గుచేటని వ్యాఖ్య




మచిలీపట్నం (చైతన్య రథం): చట్ట సభలకు రాకుండా ప్రెస్‌మీట్ల పేరుతో బురద జల్లడం జగన్‌రెడ్డి మానుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. "గత మూడు రోజులుగా ప్రజా సమస్యలపై అసెంబ్లీలో అర్థవంతంగా చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల్ని మోసం చేస్తూ.. జగన్‌రెడ్డి కనీసం చట్ట సభలకు కూడా రాకపోవడం సిగ్గుచేటు. పైగా ప్రెస్‌మీట్లు, ధర్నాలు అంటూ చట్ట సభల గౌరవాన్ని అపహాస్యం చేస్తున్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించాం. మెగా డీఎస్సీపై వారు చేస్తున్న ఆరోపణలకు స్పష్టంగా సమాధానమిచ్చాం. వైసీపీ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ అవకతవకలపైనా ప్రజలకు స్పష్టత ఇచ్చాం. యువతకు ఉద్యోగాలు కల్పించాలి. ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది" అని మంత్రి పేర్కొన్నారు. "ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దిగజార్చిన జగన్ రెడ్డి.. ఇప్పుడు చట్ట సభలకు రాకుండా ప్రెస్‌మీట్ల పేరుతో హడావుడి చేస్తున్నారు. డీఎస్సీపై చర్చకు సిద్ధమని శాసనమండలిలో మేము చెబుతున్నప్పటికీ.. వినకుండా సభను అడ్డుకుంటున్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్ని సద్వినియోగం చేసుకోవడం లక్ష్యంగా సన్నాహాలు చేస్తున్నాం. రిజర్వేషన్లు సరిచేసి బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నాం. ప్రతి విషయాన్ని రాజకీయం చేయాలనుకోవడం, చట్ట సభలను అపహాస్యం చేస్తున్నవారు రాజకీయాల్లో ఉండడం అవసరమా? వైస్ ఛైర్మన్ ఎన్నికలకు రాలేదని మాట్లాడుతున్న వైసీపీ నేతలను ప్రశ్నిస్తున్నా. స్పీకర్ ఎన్నిక సమయంలో మీరు ఎక్కడున్నారు? వైస్ ఛైర్మన్ పదవికి నిలబడిన వ్యక్తి సమర్థవంతమైన వ్యక్తి కాదు కాబట్టే ఎన్నికకు దూరంగా ఉన్నామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# సమాజ సేవకు యువత రాజకీయాల్లోకి రావాలి

**ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

అమరావతి (చైతన్య రథం): చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విజ్ఞాన యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం ఒక్కరోజే వివిధ పాఠశాలల నుంచి తరలివచ్చిన 858మంది విద్యార్థులు శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చిన్న వయసులోనే సభా కార్యక్రమాలను దగ్గరగా చూసే అవకాశం దక్కడంపట్ల విద్యార్థులు అమితానందం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా అత్యంత ఉత్సాహంగా సాగుతున్న కార్యక్రమంలో ఇప్పటివరకు 16 పాఠశాలలకు చెందిన మొత్తం 1,117 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా గుణదల నెక్స్ట్ జెన్ స్కూల్‌కు చెందిన 120మంది విద్యార్థులు శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజులను ప్రత్యేకంగా కలిశారు. సభా విరామ సమయంలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, వారు అడిగిన పలు ఆసక్తికరమైన సందేహాలను ఓపికగా నివృత్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీకర్‌తో కలిసి ఉత్సాహంగా ఫోటోలు దిగారు. యువత కేవలం చదువు, ఉద్యోగాలు, కుటుంబ జీవితానికే పరిమితం కాకుండా, సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు రాజకీయ రంగంలోకి అడుగుపెట్టాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే కార్యక్రమంలో శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, బొండా ఉమా పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.





## ఘనంగా మహాగణపతి ఉత్సవాలు

- **రాష్ట్రానికి ఆదర్శంగా టూరిజం కం టెంపుల్ టూరిజం అభివృద్ధి**
- **మంగినపూడి బీచ్‌లో ఉత్సవ కమిటీ కార్యాలయం ప్రారంభించిన మంత్రి కొల్లు**

మచిలీపట్నం (చైతన్య రథం): మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్‌ను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మంగినపూడి బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సాగరతీర మహాగణపతి ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు చారిత్రాత్మకంగా ఎంతో గొప్ప పేరుంది. ఏటా లక్షలాది పర్యాటకులు వస్తున్నారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పర్యాటకం ప్రశ్నార్థకంగా తయారైంది. అందుకే ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు తీసుకురావడం లక్ష్యంగా గతంలో బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించాం. ఈ ఏడాది మహాగణపతి ఉత్స వాలు నిర్వహించాలని నిర్ణయించాం. ఆ సంకల్పానికి కార్యరూపం దాల్చాం. దాదాపు 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ.. సాగరతీర మహాగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. ఆధ్యాత్మికంగా పర్యాటకంగా మంగినపూడికి మంచి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరం పని చేస్తున్నాం. ప్రతి ఇంటినుండి, వ్యవసాయ క్షేత్రంనుండి మట్టిని తీసుకొచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చాం. ఈ సంకల్పం ద్వారా ఈ ప్రాంతం అత్యంత శక్తివంతమైన ప్రాంతంగా మారుతుం దని భావిస్తున్నాను. కార్యక్రమంలో ప్రతి పౌరుడూ భాగస్వాములవ్వా లని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. నమూనా దేవాలయాలు కూడా ఏర్పాటు చేస్తూ.. సాంస్కృతిక కళా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. టెంపుల్ టూరిజం కం టూరిజం అభివృద్ధి చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## బీసీ జీవితాల్లో వెలుగు కూటమి ఘనతే: మంత్రి కొల్లు

అమరావతి (చైతన్య రథం): బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు అని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. "దేశానికి 1947లోనే స్వాతంత్ర్యం వచ్చినా.. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించి అసలైన స్వాతంత్రం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. పటేల్ పట్వారి, కరణం మనసబు వ్యవస్థలు రద్దు చేసిన ఎన్టీఆర్ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి సామాజిక గౌరవం కల్పించారు. చంద్రబాబు వచ్చాక బీసీ రిజర్వేషన్లను 34 శాతం చేశారు. 1995 నుండి 34 శాతం రిజర్వేషన్లు అమలవుతుంటే.. జగన్ రెడ్డి కుట్ర చేసి 24 శాతానికి కుదించాడు. దాదాపు 16,800 మందికి రాజకీయ అవకాశాలు లేకుండా చేశారు. టీడీపీలోని బీసీలను అణచివేసే లక్ష్యంతో తప్పుడు కేసులు పెట్టాడు, హత్యలు చేశారు. కూటమి రెండేళ్ల పాలన బీసీల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది. బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తున్నాం. భవిష్యత్తులోనూ బీసీ రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండా చట్టం చేస్తాం' అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఏపీ ఓమ్నిబస్ బిల్లుకు ఆమోదం

**సభలో బిల్లును ప్రవేశపెట్టిన న్యాయ, మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లు–2026కు శాసనసభ ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాలు మూడవ రోజున స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రవేశపెట్టారు. మంత్రి ఫరూక్ ప్రవేశపెట్టిన బిల్లులోని ముఖ్యాంశాలను ప్రశంసిస్తూ వాటికి పూర్తి మద్దతు తెలుపుతూ బిల్లును ఆమోదించాలని ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. ప్రతిపాదనలకు సభ్యుల ఆమోదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లు ఆమోదం పొందినట్టు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. బిల్లును ప్రవేశపెట్టినప్పుడు మంత్రి ఫరూక్ శాసనసభలో బిల్లు ముఖ్య ఉద్దేశంతోపాటు అందుబాటులోకి వచ్చే సులభతరమైన విధానాలను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లుతో రాష్ట్రంలో విశ్వాస ఆధారిత నియంత్రణ చట్రాన్ని పెంపొందించుటకు, పౌరులయొక్క జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుచుటకు, కార్యకలాపాల నిర్వహణను వేగవంతం చేయుటను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సూచించిన నియంత్రణల సడలింపు, అనుసరణ భారాన్ని తగ్గించే సంస్కరణలను అమలు చేయడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ చట్టం–1999 క్రింద ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అంతర్జాతీయ ప్రమాణాలు మరియు మార్గదర్శకాలు ఆధారంగా ఉండేలా చేసినట్లు, నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు సంబంధించిన ప్రస్తావనలను తొలగించినట్లు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ల పునరుద్ధరణ కోసం థర్డ్–పార్టీ ఫైర్ ఆడిట్ ఏజెన్సీలు అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి, వాటి ఎంపానెల్మెంట్‌కు సంబంధించిన అర్హతలు, ప్రమాణాలు, విధులు, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణా నిబంధనలను చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సింగిల్ విండో క్లియరెన్స్ చట్టం–2002 కింద పరిశ్రమలకు సంబంధించిన అనుమతులపై క్రమబద్ధమైన పర్యవేక్షణ, స్పష్టమైన అధికారాలతోపాటు తప్పనిసరి ఎస్కలేషన్ అథారిటీతో కూడిన రాష్ట్ర మరియు జిల్లా కమిటీలతో కూడిన రెండు అంచెల సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని ప్రతిపాదించామని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ చట్టం–2017లో సేవలు తిరస్కరించబడినప్పుడు లేదా నిర్ణీత గడువులో అందించనప్పుడు, దరఖాస్తుదారులు తామే స్వయంగా అప్పీల్ దాఖలు చేయాల్సిన అవసరం లేకుండా ఆటో–అప్పీల్ విధానం ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఏదైనా సేవ తిరస్కరించబడినా లేదా నిర్ణీత గడువులో అందించబడకపోయినా, అప్పీల్ స్వయంచాలకంగా దాఖలైనట్లుగా పరిగణించబడుతుందన్నారు. అప్పీలేట్ అథారిటీ 21 రోజుల్లోపు ఆ అప్పీల్‌ను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే సేవను అందించమని ఆదేశించడంతోపాటు, పరిహారం చెల్లించాల్సిందిగా కూడా ఆదేశించవచ్చునని పేర్కొంటూ మంత్రి ఫరూక్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును ప్రవేశపెట్టగా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# వైసీపీ హయాంలో ఇష్టానుసారంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్

- **కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్యలు పరిష్కరిస్తున్నాం**
- **స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ ప్రమోషన్లు**
- **మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం**




అమరావతి (చైతన్య రథం): వైసీపీ హయాంలో కక్షపూరితంగా ఇష్టానుసారంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేశారని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్ హౌస్ హోల్డింగ్ మ్యాప్ అంశంపై అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో కక్షపూరితంగా ఇష్టానుసారంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేశారు.

ఒక జిల్లాలో ఉన్న వ్యక్తిని తీసుకెళ్లి మరో జిల్లాలో హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో చేర్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్యలు పరిష్కరిస్తున్నాం. రేషన్ కార్డుల్లో మార్పులు, హౌస్ హోల్డింగ్ మ్యాప్‌ల్లో మార్పులు, చేర్పులపై ప్రజలనుంచి వచ్చిన 2 లక్షల 16 వేల వినతులు పరిష్కరించాం.

స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆయా డిపార్ట్మెంటులు ప్రతిపాదనలు పంపాయి. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రమోషన్లు కల్పిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమాధానమిచ్చారు.

చైతన్యరథం

# మేయర్, మున్సిపల్ చైర్మన్‌లకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు

- **ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**
- **బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు వీలు కల్పించే ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. బిల్లును పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ శాసనసభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం మేయర్, మున్సిపల్ చైర్మన్‌లను పరోక్ష విధానంలో ఎన్నుకుంటున్న నేపథ్యంలో, ఎన్నికల విధానంలో మార్పు తీసుకువస్తూ ప్రభుత్వం చట్ట సవరణను ప్రతిపాదించింది.

**1986 వరకు పరోక్ష ఎన్నికలు**


బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 1986 వరకు మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు పరోక్ష ఎన్నికలు జరిగేవని గుర్తు చేశారు. అనంతరం 1986నుంచి 2005 వరకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయని, 2005నుంచి ఇప్పటివరకు మళ్లీ పరోక్ష ఎన్నికల విధానం కొనసాగుతోందని వివరించారు. ప్రస్తుతం తీసుకొచ్చిన చట్ట సవరణతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎన్నికలు ప్రత్యక్ష విధానంలో నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు.

**ప్రత్యక్ష ఎన్నికలతో అనేక ప్రయోజనాలు**

ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ప్రజలే నేరుగా మేయర్ లేదా మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజలనుంచి ఎన్నికైన మేయర్, చైర్మన్‌కు బలమైన ప్రజామోదం ఉంటుందని తెలిపారు. అలాగే కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ద్వారా కాకుండా ప్రజలే నేరుగా ఎన్నుకోవడంవల్ల మేయర్ లేదా చైర్మన్‌పై కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం ఉండదని వివరించారు.

**వేగవంతమైన నిర్ణయాలకు అవకాశం**

ప్రత్యక్ష ఎన్నికల విధానంతో మేయర్, చైర్మన్‌లు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ప్రజా రవాణా, వ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళికవంటి అంశాల్లో సుదీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



**వివిధ శాఖలతో మెరుగైన సమన్వయం**

అభివృద్ధి పనుల అమలులో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలతో మెరుగైన సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యక్ష ఎన్నికైన మేయర్, చైర్మన్‌కు అవకాశం ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు.

**పెట్టుబడులు, పరిశ్రమలు, టూరిజం ప్రోత్సాహం**

నగరాలు, పట్టణాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని చురుకుగా ప్రోత్సహించేందుకు మేయర్ లేదా మున్సిపల్ చైర్మన్‌కు మరింత అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

**రాజకీయ ప్రభావం తగ్గుతుంది**

ప్రత్యక్ష ఎన్నికల విధానం ద్వారా మేయర్ లేదా చైర్మన్‌పై రాజకీయ ప్రభావం తగ్గే అవకాశం ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలనుంచి నేరుగా ఎన్నికైన నాయకత్వం ద్వారా పట్టణాభివృద్ధిపై మరింత సమర్థవంతంగా దృష్టి సారించవచ్చని చెప్పారు. అదేవిధంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యక్ష ఎన్నికలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి వివరించారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ప్రజామోదంతో కూడిన నాయకత్వం, వేగవంతమైన నిర్ణయాలు, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు, శాఖలమధ్య మెరుగైన సమన్వయం, పెట్టుబడులు-పరిశ్రమలు-పర్యాటక రంగాల ప్రోత్సాహం వంటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ చట్ట సవరణను తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం లభించడంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమల్లోకి రానుంది.

# నకిలీ పత్రాలతో 4.91ఎకరాల భూమి కబ్జా

- **టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
- **దొనకొండలో ఏబీఎం చర్చి భూముల వివాదం..**
- **ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా ఆగని ఆక్రమణలు**
- **ప్రభుత్వ ఉపాధ్యాయుడి భూ దౌర్జన్యం..**
- **చర్యలు తీసుకోవాలంటూ అర్జీలు**
- **పొలానికి దారి మూసివేసి రియల్టర్ల అరాచకం**
- **అర్జీలు స్వీకరించిన మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సవాల దేవదత్త**



మంగళగిరి (చైతన్య రథం): భూవివాదాలు, ఆక్రమణలు, దౌర్జన్యాలపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో అర్జీలు వెల్లువెత్తాయి. బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సవాల దేవదత్తలు బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లికు చెందిన ఎస్ ఆలియా రఫత్ అర్జీనిస్తూ.. గ్రామ పరిధిలో తండ్రినుంచి సంక్రమించిన 4.91 ఎకరాల వ్యవసాయ భూమిని తమ ప్రమేయం లేకుండానే కొందరు వ్యక్తులు నకిలీ డెత్ సర్టిఫికెట్, బోగస్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు సృష్టించి తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. తరువాత గుండ్ల రంగవరం గ్రామానికి చెందిన మద్దిలేటి స్వామికి భూమిని విక్రయించారని, ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోని తమ సమస్య పరిష్కరించాలని అర్జీలో అభ్యర్థించారు.

ప్రకాశం జిల్లా దొనకొండకు చెందిన డి సుధాకర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ.. గ్రామంలో 1932లో ఏబీఎం చర్చి ఏర్పాటైందని, చర్చి అభివృద్ధి, అవసరాల నిమిత్తం నాటి మిషనరీలు సమకూర్చిన దాదాపు 42 ఎకరాల స్థలాన్ని శ్రీరామరెడ్డి సతీష్‌రెడ్డి అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా ఆక్రమించుకున్నాడని పేర్కొన్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు చెల్లవని హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చి, సతీష్‌రెడ్డిపై కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసినా.. కోర్టు ఆదేశాలు భేఖాతరు చేస్తూ భూములను ఆక్రమించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి, దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోని ఏబీఎం చర్చికి భూములు అప్పగించాలని కోరాడు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం కొత్తవలసకు చెందిన వసంతమ్మ గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. గ్రామంలో తమకు వారసత్వంగా వచ్చిన 18 సెంట్ల భూమిలో ఏళ్ల తరబడి వ్యవసాయం చేస్తున్నామని, అయితే అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గురుగుబెల్లి సూర్యప్రకాశరావు గతంలో తమపై దాడిచేసి పంటను దౌర్జన్యంగా తీసుకెళ్లడంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ తమకు పూర్తి హక్కులు, రక్షణ కల్పించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారని, సూర్యప్రకాశరావు పేరుపై ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు, 1-బి, అడంగల్ రికార్డులను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. అయినా, ఈ ఏడాదీ తమ భూమిలో పంటను సూర్యప్రకాశరావు కొందరు వ్యక్తుల సాయంతో ధ్వంసం చేసి తమపై దాడికి పాల్పడ్డాడని, తమ సమస్యను పరిష్కరించాలని వసంతమ్మ కోరారు.

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రుకు చెందిన పద్మావతి శ్రీదేవి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ.. గ్రామ పరిధిలో తమకున్న 1.68 ఎకరాల వ్యవసాయ పొలానికి 30 ఏళ్లుగా దారి ఉందని, ఆ స్థలంలో ప్లాట్లు వేస్తున్న ఫిరోజ్, కత్తుల రవికిరణ్, మహేంద్రరెడ్డిలు రోడ్డును విపరీతమైన ఎత్తులో నిర్మించడంతో పొలంనుంచి ధాన్యం ట్రాక్టర్ రోడ్డుపైకి ఎక్కే వీలులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే.. సమస్యను పరిష్కరించాల్సింది పోయి, పక్క పొలం యజమానితో మాట్లాడుకుని మట్టి పోసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారని, పక్క పొలం యజమాని అజీజ్ మట్టి పోయడానికి నిరాకరిస్తూ, పాత దారినే ఉపయోగించుకోవాలని చెబుతున్నారు. చుట్టూ తిరిగి వెళ్లడంవల్ల ఆర్థిక భారం, శ్రమ ఎక్కువవుతుంది. సమస్యను పరిష్కరించాలని అడిగినందుకు లేఅవుట్ నిర్వాహకులు మహిళనని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ, మానసిక వేధింపులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని కోరారు.

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం అల్లూరుపేటకు చెందిన వెన్నపూస శ్రీదేవి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ.. "గుర్రం అశోక్, అతని కుటుంబం ఇంటిని అమ్ముతున్నామని చెప్పడంతో కొనుగోలు చేసేందుకు అంగీకరించాను. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.పది లక్షలు చెల్లిస్తే స్వాధీన అగ్రిమెంట్ రాసి ఇస్తామని నమ్మబలికారు. రూ.10 లక్షలు చెల్లించాను. 2026 జనవరి 23న తన పేరుపై స్వాధీన అగ్రిమెంట్ రాసినప్పటికీ, పత్రాలను ఇవ్వలేదు, ఇంటిని కూడా స్వాధీనం చేయకుండా నిందితులు కాలయాపన చేశారు. తర్వాత ఆ ఇంటిని "5 స్టార్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ"లో తాకట్టు పెట్టారు. డబ్బులు లేదా ఇంటి అప్పగింత గురించి నిలదీస్తే ఎటువంటి స్పందన లేదు. స్థానిక ఎస్ఐకి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. మోసంచేసిన వారిపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని శ్రీదేవి కోరారు.

తిరుపతికి చెందిన రెడ్డెప్పరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. "2015లో కొచ్చి మనోరమ, కొచ్చి శేషగిరిరావు, కలిమిలి సుబ్రమణ్యం, కలిమిలి వెంకటయ్యల నుంచి స్థలాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకుని నివాసముంటున్నాం. అయితే, ఆ స్థలాలు సెక్షన్ 22ఏ పరిధిలోకి రావడంతో వచ్చిన వివాదాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యానికి దిగారు. ముఖాలకు మాస్కులు ధరించి, కర్రలతో వచ్చిన దుండగులు రాత్రివేళ విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇళ్లలో నిద్రిస్తున్న వారిని బయటకులాగి, జేసీబీలతో ఇళ్లను కూల్చివేయడం ప్రారంభించారు. అడ్డుకోగా తమపై దాడులు చేసి పక్కకు నెట్టివేశారు. తమ కేకలు విని స్థానికులు తరలివచ్చి జేసీబీని, డ్రైవర్‌ను పట్టుకుని ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలి" అని కోరాడు.

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం పోతవరం గ్రామానికి చెందిన కె. శిరీష్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2005 సంవత్సరంలో అద్దంకి మండలం సింగరకొండపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 673/1లో ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి, అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. అప్పటినుంచి ఆ స్థలం పూర్తి హక్కులతో తమ స్వాధీనంలోనే ఉంది. ప్రస్తుతం కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్థలాన్ని అమ్ముకునేందుకు ప్రయత్నించగా, సదరు సర్వే నంబర్ 673/1లోని స్థలం నిషేధిత భూముల జాబితాలో ఉందని, రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదని అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. తమయందు దయవుంచి ఎన్నో ఏళ్ల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తమ స్థలాన్ని అధికారులు పరిశీలించి, నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని కోరాడు.

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు గ్రామానికి చెందిన నాగరాజు గ్రీవెన్స్‌లో అర్జీనిచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలో తమకున్న 2 ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. అయితే, తమ బావ శ్రీనివాసరావు తరచూ తమపై దాడులు చేస్తూ, పొలంలోని పంటను దౌర్జన్యంగా ధ్వంసం చేస్తున్నారు. సదరు వ్యక్తి వల్ల తమకు ప్రాణహాని ఉంది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం పెద్దపరిమి గ్రామానికి చెందిన మల్లవరపు వెంకటరావమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తనకున్న 4 సెంట్ల ఇంటి స్థలాన్ని దాదాపు రెండు నెలల క్రితం అమ్ముకున్నాను. అయితే, ఆ స్థలం విషయంలో మల్లవరపు రాజు, కిట్టమనేని కిట్టయ్య అనే వ్యక్తులు తనపై దాడి చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# రిజర్వేషన్లతో బీసీలకు అందలం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి (చైతన్య రథం): స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నేతృత్వంలో బీసీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి బీసీ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు వెన్నుదన్నుగా అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే లభించాయన్నారు. తొలుత అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యులు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 1995లో సీఎం చంద్రబాబునాయుడు ఆ సంఖ్యను 34 శాతానికి పెంచారన్నారు. 2021 వరకూ ఆ రిజర్వేషన్లు కొనసాగుతూ వచ్చాయన్నారు. జగన్ వచ్చిన తరవాత స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లకు కోత విధించి 24 శాతం అమలు చేశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బీసీలకు పదవులే కాకుండా ఆర్థికంగా లబ్ధి కలిగించే పథకాలను సైతం జగన్ రద్దు చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీలను, ఆ సామాజిక వర్గ నేతలను తప్పుడు కేసులతో వేధించారన్నారు. మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, బీసీలకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు కోల్పోయిన పదవులు మరోసారి లభించనున్నాయన్నారు. నిర్ణయాధికారంతోనే బీసీలకు అందలం దక్కుతుందని మంత్రి సవిత తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేప ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాసిరకం రహదారి నిర్మాణంపై
## మంత్రి జనార్దన్ రెడ్డి ఆగ్రహం

**- బాధ్యులపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశం**



అమరావతి (చైతన్య రథం): కర్నూలు జిల్లా హోళగుంద మండలం హెబ్బటం -దణాపురం గ్రామాల మధ్య ఆర్ అండ్ బీ రహదారి నిర్మాణంలో జరిగిన లోపాలపై రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులవల్ల రోడ్డు నిర్మించిన కొద్ది కాలంలోనే ధ్వంసం కావడంపై ఉన్నతాధికారులను తీవ్రంగా మందలించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రహదారి పరిస్థితిని స్వయంగా అంచనా వేసేందుకు ఆర్ అండ్ బీ ఈఎన్సీ క్వాలిటీ కంట్రోల్ అధికారి శేషుకుమార్, కర్నూలు ఆర్ అండ్ బి శాఖ ఎస్ఈ తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. రహదారి నిర్మాణంలో జరిగిన లోపాలపై నిజానిజాలు వెలికితీసేందుకు తక్షణమే విజిలెన్స్ ఎంక్వైరీ జరపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌తోపాటు, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని బాధ్యులను చేస్తూ సిఫార్సులు పంపాలని ఆదేశించారు. ఈ మొత్తం ఘటనపై పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను రెండు రోజుల్లోగా తనకు సమర్పించాలని మంత్రి గడువు విధించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పునరుద్ఘాటించారు. పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో ఎక్కడా పునరావృత్తం కాకూడదని, అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి హెచ్చరించారు.

## ప్రజా స్పందనకే ప్రాధాన్యం..

**- 24వ రోజు ఉత్సాహంగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'**
**- 69.26 లక్షల ఇళ్లకు చేరుకున్న 'ఇంటింటికీ తెలుగుదేశం'**
**- నేడు 2.54 లక్షల కుటుంబాలతో టీడీపీ శ్రేణుల మమేకం**

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ప్రజలతో ఏర్పరచుకున్న ప్రత్యక్ష అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు తెలుగుదేశం నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం -2 ఏళ్ల నమ్మకం -అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 24వ రోజూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. 24వ రోజు మరో 2.54 లక్షల కుటుంబాలను కలిశారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 69.26 లక్షల ఇళ్ల సందర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో ప్రజలతో ఏర్పడుతున్న ప్రత్యక్ష సంబంధం పార్టీ క్షేత్రస్థాయి వ్యవస్థకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఇంటింటి పర్యటనల్లో ప్రజలనుంచి వస్తున్న స్పందన, సూచనలు, స్థానికంగా ఎదురవుతున్న అవసరాలను పార్టీ శ్రేణులు నమోదు చేసుకుంటూ.. వాటిని సంబంధిత నాయకులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేలా సమన్వయంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూనే.. తమ ప్రాంతంలో ఏం జరిగింది, ఇంకా ఏం కావాలి? అనే అంశాలపై ప్రజలనుంచి నేరుగా అభిప్రాయాలను స్వీకరిస్తున్నారు. దీంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేసే వేదికగానే కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించే నిరంతర ప్రక్రియగా మారుతోంది. ఇప్పటికే 60 లక్షల ఇళ్ల సందర్శనల మైలురాయిని అధిగమించిన ఈ కార్యక్రమం.. 70 లక్షల ఇళ్లకు చేరువవుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'ను మరింత విస్తృతంగా కొనసాగిస్తున్నారు.

## మత్స్యకారుడు రాజు కుటుంబానికి మంత్రి కొల్లు పరామర్శ

**- బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.25 వేలు అందజేత**
**- త్వరలోనే రూ.10 లక్షలు అందిస్తామని హామీ**



మచిలీపట్నం (చైతన్య రథం): మచిలీపట్నం తాళ్లపాలెం వైఎస్ఆర్ ఫిషర్‌మెన్ కాలనీకి చెందిన పల్లేటి రాజు మూడు రోజుల క్రితం సముద్రంలో వేటకు వెళ్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. తక్షణ సాయంగా రూ.25 వేలు అందించారు. త్వరలోనే ప్రభుత్వపరంగా రూ.10లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మత్స్యకారుడి మృతి అత్యంత కలచివేసింది. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే సమీపంలోని 100 పడవలు గాలించినా ఫలితం లేకుండా పోయింది. పోలీస్, మెరైన్ అధికారులు రెండు రోజులు గాలించిన తర్వాత మృతదేహం లభించడంతో అన్ని రకాల లాంఛనాలు పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అందించాం. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వేటకు వెళ్లే సమయంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడం, మత్స్యకారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి. లైఫ్ జాకెట్లు ధరించాలి. మన జాగ్రత్తలో మనం ఉండడం అత్యంత అవసరం. లైసెన్సులు మంజూరు సమయంలో కూడా కొంత నిర్లక్ష్యం జరుగుతోంది. ఈ విషయంలో అధికారులతో మాట్లాడి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## బీసీ జాతిపిత చంద్రబాబు నాయుడు

**- టీడీపీ సీనియర్ నాయకుడు లుక్కా సాయిరాం గౌడ్**

విజయవాడ (చైతన్యరథం) స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై టీడీపీ సీనియర్ బీసీ నాయకుడు, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపారు. రిజర్వేషన్లతో బీసీలకు మరిన్ని పదవులు వచ్చే అవకాశం ఉందన్నారు.

బీసీలపై గత ప్రభుత్వంలో సీఎం జగన్ రెడ్డి కక్షగట్టి బీసీ రిజర్వేషన్లకు 10 శాతం కోత విధించాడని, జగన్ రెడ్డి నిర్వాకంతో 16,800 పదవులు బీసీలు దూరమైన విషయం గుర్తు చేశారు. బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చిన పార్టీ టీడీపీ అని, సీఎం చంద్రబాబు రాకతో మరోసారి బీసీలకు మంచిరోజులు వచ్చాయి అన్నారు. బీసీల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి రుజువైందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు.బీసీలు తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో ఇది మరిచిపోలేని రోజు అని లుక్కా ఆనందం వ్యక్తం చేశారు.

బీసీలను రాజకీయంగా ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కీలకమైన బీసీ నాయకులందరూ టీడీపీ ప్రోత్సహించినవారేనన్నారు.యనమల రామకృష్ణుడు, కింజరాపు ఎర్రన్నాయుడు, దేవేందర్ గౌడ్, కేఈ కృష్ణమూర్తి,వంటి ఎందరో బీసీ నేతలు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సహంతో రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు.



బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని జగన్ రెడ్డి బీసీల పై కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన యువ గళం పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయనున్నారని తెలిపారు.

సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, బీసీలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత బీసీలకు మొదటి బడ్జెట్ లో రూ.39 వేల కోట్లు, రెండో బడ్జెట్ లో రూ.47 వేలు కోట్లు, మూడో బడ్జెట్ లో రూ.51 వేల కోట్లు కేటాయించారన్నారు. బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. బీసీలను మోసం చేసిన జగన్ రెడ్డికి బీసీలు ఇచ్చే తీర్పు చెంపపెట్టు లా ఉండాలని, వైసీపీ పార్టీ బీసీల చేతిలో భూస్థాపితం కావాలని రాష్ట్రంలో ఉన్న బీసీ లందరినీ సాయిరాం గౌడ్ కోరారు.

చైతన్యరథం




# డిజిటల్ పాలన

పారదర్శకత, వేగం, సాంకేతికత, ప్రజా కేంద్రిత పాలన... ఇవే ఆధునిక ప్రభుత్వ విజయాన్ని నిర్ణయించే నాలుగు ప్రధాన స్తంభాలు. ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి... విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను పూర్తిగా రూపాంతరం చేసింది. సంప్రదాయ పరిపాలన నుంచి డేటా ఆధారిత నిర్ణయాలు, కృత్రిమ మేధస్సు, రియల్ టైమ్ విశ్లేషణలు, డిజిటల్ సేవలు, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారంవైపు రాష్ట్రం వేగంగా అడుగులు వేసింది.




## రెండేళ్లలో రియల్ టైమ్ గవర్నెన్స్‌లో విప్లవాత్మక సంస్కరణలు... ఏఐ ఆధారిత పరిపాలనలో దేశానికే మార్గదర్శకంగా ఏపీ

*ఒకప్పుడు ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అదే సేవలు ప్రజల మొబైల్‌లోకి చేరుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం డేటా ఆధారంగా, ప్రతి సంక్షేమ పథకం డిజిటల్ ధ్రువీకరణతో, ప్రతి ఫిర్యాదు ఏఐ సహాయంతో పరిష్కార దిశగా సాగుతోంది. ఇదే గత రెండేళ్లలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) ఆధ్వర్యంలో జరిగిన అసలైన మార్పు.*

### "మన మిత్ర"తో ప్రభుత్వం ప్రజల చేతిలోకి

ప్రజలకు ప్రభుత్వ సేవలను ఒకే డిజిటల్ వేదికపై అందించాలనే లక్ష్యంతో రూపొందించిన 'మన మిత్ర' రాష్ట్రంలో డిజిటల్ ప్రభుత్వానికి ప్రధాన ద్వారంగా మారింది. ప్రస్తుతం 1,101 ప్రభుత్వ సేవలు ఒకే వేదికలో అందుబాటులో ఉండగా ఇప్పటికే 3.42 కోట్లకు పైగా వినియోగ సెషన్లు నమోదవడం ప్రజల్లో డిజిటల్ సేవలపై పెరిగిన విశ్వాసాన్ని సూచిస్తోంది. సర్టిఫికెట్లు, దరఖాస్తులు, ధ్రువీకరణలు, పథకాల సమాచారం, సేవల ట్రాకింగ్ వంటి అనేక సేవలను ఒకే యాప్ ద్వారా పొందగలిగే వ్యవస్థ ఏర్పడటం ప్రజలకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేస్తోంది.

### డేటా లేక్‌తో వేల కోట్ల ఆదా

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డేటా లేక్ వ్యవస్థ ప్రభుత్వ శాఖల మధ్య సమాచారాన్ని సమగ్రంగా




అనుసంధానం చేస్తూ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను పెంచుతోంది. ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటికే భారీ స్థాయిలో ప్రభుత్వ నిధుల ఆదా సాధ్యమైంది.

- పెన్షన్ అక్రమాల గుర్తింపు ద్వారా సంవత్సరానికి రూ.84.22 కోట్ల ఆదా అవకాశం.
- మరణించిన వ్యక్తుల రేషన్ కార్డుల తొలగింపుతో నెలకు రూ.3.16 కోట్ల ఆదా.
- అనర్హ లబ్ధిదారులను తొలగించడం ద్వారా సంవత్సరానికి రూ.99.84 కోట్ల ఆదా.
- రూ.1,323 కోట్ల విలువైన డూప్లికేట్ హౌసింగ్ మంజూర్లను గుర్తించి సమీక్షకు పంపించడం.

ప్రభుత్వ డేటా ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల నకిలీ లబ్ధిదారులను గుర్తించడం, పథకాల అమలును పర్యవేక్షించడం, నిధుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం సులభమైంది.

### AP DigiVerifyతో డిజిటల్ ధ్రువపత్రాల విప్లవం

డిజిటల్ ధ్రువపత్రాల భద్రత, విశ్వసనీయత కోసం రూపొందించిన AP DigiVerify వ్యవస్థ ద్వారా ఇప్పటికే సుమారు 17 కోట్ల డిజిటల్ సర్టిఫికెట్లు డిజిటలైజ్ చేయబడ్డాయి. GAD, APCOSతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలతో అనుసంధానం కొనసాగుతోంది. నకిలీ ధ్రువపత్రాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఉద్యోగాలు, విద్య, ప్రభుత్వ సేవల్లో ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది.

### డ్రోన్ సిటీతో భవిష్యత్ సాంకేతిక రాష్ట్రం

డ్రోన్ టెక్నాలజీలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా కర్నూలు జిల్లా ఓర్వకల్లులో దేశంలోనే తొలి డ్రోన్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.




గత రెండేళ్లలో...

- 26 జిల్లాల్లో 2.20 లక్షల గంటలకు పైగా డ్రోన్ సేవలు.
- 122 వినియోగ అవకాశాల గుర్తింపు.
- 80 సంస్థల ఎంపానెల్‌మెంట్.
- వ్యవసాయం, విపత్తు నిర్వహణ, మౌలిక వసతులు, భూ సర్వేలు, ఆరోగ్య రంగాల్లో డ్రోన్ వినియోగం. డ్రోన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి ద్వారా కొత్త ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయి.

### ఏఐ ఆధారిత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

ప్రజల ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత సమర్థవంతం చేసేందుకు ప్రభుత్వం AI4PGRSను ప్రవేశపెట్టింది. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో AI చాట్‌బాట్, టెక్స్ట్, ఆడియో, ఫొటోల రూపంలో ఫిర్యాదుల స్వీకరణ, ఏఐ ఆధారిత రూటింగ్, కాల్ ఆడిటింగ్, స్పందన నాణ్యత విశ్లేషణ వంటి సదుపాయాలతో ప్రజా సేవలను మరింత ఆధునికంగా మార్చింది. దీంతో ఫిర్యాదుల పరిష్కార వేగం పెరగడమే కాకుండా శాఖల పనితీరును కూడా నిరంతరం అంచనా వేయగలుగుతున్నారు.

### రియల్ టైమ్ గవర్నెన్స్‌కు భవిష్యత్ కార్యాచరణ

గత రెండేళ్ల విజయాలతో సంతృప్తి చెందకుండా ప్రభుత్వం 2026–29 కాలానికి మరింత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించింది. ఏఐ ఆధారిత పూర్తిస్థాయి ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, అన్ని శాఖలకు Data Lake విస్తరణ, Family Benefit Management System ద్వారా కుటుంబ స్థాయి సంక్షేమ పర్యవేక్షణ, AP One App ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తేవడం, 13 జిల్లా RTGS కేంద్రాల పూర్తి స్థాయి నిర్వహణ, AWARE 2.0 అమలు, అన్ని శాఖల్లో ఏఐ వినియోగ విస్తరణ, 'మన మిత్ర'ను రాష్ట్ర డిజిటల్ ప్రభుత్వానికి కేంద్ర వేదికగా అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది

సాంకేతికతను కేవలం అభివృద్ధి సాధనంగా కాకుండా ప్రజా సంక్షేమానికి సాధనంగా ఉపయోగించడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్, మంత్రి నారా లోకేష్ సాంకేతిక దృక్పథం కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత పరిపాలనలో దేశానికి ఆదర్శంగా నిలబెడుతున్నాయి. "ప్రభుత్వం ప్రజల దగ్గరకు రావాలి కాదు... ప్రజల చేతిలో ఉండాలి" అనే భావనకు అనుగుణంగా గత రెండేళ్లలో అమలు చేసిన డిజిటల్ సంస్కరణలు పరిపాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, వేగవంతంగా మార్చాయి.

రియల్ టైమ్ గవర్నెన్స్, కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత నిర్ణయాలు, స్మార్ట్ ప్రజా సేవలు, డిజిటల్ మౌలిక వసతుల కలయికతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ఆధునిక పరిపాలన కలిగిన రాష్ట్రంగా అవతరించే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. గత రెండేళ్లలో వేసిన ఈ బలమైన పునాదులు రానున్న దశాబ్దాల్లో 'స్వర్ణాంధ్ర–2047' లక్ష్య సాధనకు కీలక శక్తిగా నిలవనున్నాయి.




### AWAREతో రియల్ టైమ్ పరిపాలన

ప్రభుత్వ నిర్ణయాలు ఇక అంచనాలపై కాకుండా రియల్ టైమ్ డేటాపైనే ఆధారపడుతున్నాయి. AWARE (Andhra Pradesh State Situational Awareness Platform) ద్వారా ఇప్పటికే 61 కీలక యూజ్ కేసులు అమలులోకి వచ్చాయి. వర్షాలు, వరదలు, ఆరోగ్య పరిస్థితులు, వ్యవసాయం, ట్రాఫిక్, ప్రజా భద్రత, విపత్తుల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక రంగాల్లో ఏఐ ఆధారిత అలర్ట్స్, డేటా విశ్లేషణలు, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వానికి వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అందిస్తున్నాయి. ప్రతి శాఖకు అవసరమైన సమాచారం ఒకే డ్యాష్‌బోర్డులో అందుబాటులో ఉండటం వల్ల సమన్వయం మరింత మెరుగుపడింది.




### ఏఐ వినియోగంలో ప్రత్యేక గుర్తింపు

గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధస్సును ప్రభుత్వ పరిపాలనలో విస్తృతంగా ప్రవేశపెట్టింది. మొత్తం 98 ఏఐ వినియోగ అవకాశాలను గుర్తించగా 88 ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లు ప్రారంభమయ్యాయి. వాటిలో 38 విజయవంతంగా పూర్తికాగా ఇప్పటికే 29 రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్నాయి. ఈ AI పరిష్కారాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొస్తున్నాయి.

- క్షయ వ్యాధి ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే AI వ్యవస్థ.
- రైతులకు పంటల వ్యాధులను చిత్రాల ఆధారంగా గుర్తించే సాంకేతికత.
- GST మోసాలను గుర్తించే AI విశ్లేషణ.
- CCTV కెమెరాల ద్వారా అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు.
- ప్రజా ఫిర్యాదులను ఆటోమేటిక్‌గా సంబంధిత శాఖలకు పంపించే స్మార్ట్ రూటింగ్ వ్యవస్థ.
- ప్రభుత్వ నిర్ణయాలకు సహకరించే Predictive Analytics.

ఏఐను కేవలం ప్రయోగాత్మకంగా కాకుండా ప్రజా సేవల్లో భాగంగా అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

# బీసీలకు రిజర్వేషన్లు... సీఎం చంద్రబాబు నిర్ణయం చరిత్రాత్మకం



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాష్ట్ర కొప్పుల, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్ అన్నారు. విజయనగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఆవిర్భావం నుంచి బీసీలకు పూర్తిస్థాయిలో టీడీపీ అండగా ఉంటుందని, బీసీల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జేసీ



అనకాపల్లి (చైతన్యరథం): చీడికాడ ఈ నెల 22న అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ పర్యటన అధికారికంగా ఖరారు కావడంతో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. స్వచ్ఛంద- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కె.కోటపాడు మండలం ఎ. కోడూరులో బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. సభా ప్రాంతం, హెలిప్యాడ్ స్థలాన్ని బుధవారం అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డీఎస్పీ మోహన్ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, సభా స్థలాన్ని చదును చేయించారు. కూటమి శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తనయుడు అప్పలనాయుడు ఈ సందర్భంగా కోరారు.

# యువత కోసం 'యువశక్తి' డిపాజిట్ పథకం ప్రారంభం

- ఘనంగా కిమిడి నాగార్జున జన్మదిన వేడుకలు
- పైడితల్లి అమ్మవారి దర్శనం.. పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత




విజయనగరం (చైతన్యరథం): డీసీసీబీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున జన్మదిన వేడుకలు బుధవారం విజయనగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీసీబీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి నాగార్జున విజయనగరంలోని పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత**

విద్యను అభ్యసించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు అండగా నిలిచేందుకు డీసీసీబీ సిబ్బంది ముందుకొచ్చారు. విజయనగరం పట్టణం కామాక్షినగర్‌కు చెందిన తట్టికాయల యశస్విని (తల్లి: ప్రమీలకుమారి) విద్యాభ్యాసానికి ప్రతి నెలా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటునందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

**యువతకు 'యువశక్తి'.. 7.30 శాతం వడ్డీ**

డీసీసీబీ ఆధ్వర్యంలో యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన యువశక్తి డిపాజిట్ పథకంను నాగార్జున ప్రారంభించారు. 21 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతకు 444 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్‌పై 7.30 శాతం వడ్డీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. పొదుపును సురక్షితంగా ఉంచడంతోపాటు ఆకర్షణీయమైన వడ్డీ ఆదాయాన్ని పొందేందుకు ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అభిమానుల వెల్లువ**

జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డీసీసీబీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగార్జునకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# మన గణపతి మహాగణపతి ఉత్సవాలను ఘన విజయం చేద్దాం

- మంగినపూడి బీచ్‌లో ఉత్సవ కమిటీ కార్యాలయం ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): మంగినపూడి బీచ్‌ను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మంగినపూడి బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సాగరతీర మహాగణపతి ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు చారిత్రాత్మకంగా ఎంతో గొప్ప పేరుంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు వస్తున్నారు. కానీ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో పర్యాటకం ప్రశ్నార్థకంగా తయారైంది. అందుకే ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు తీసుకురావడం లక్ష్యంగా గతంలో బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించాం. ఈ సంవత్సరం మహాగణపతి ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించాం. ఆ సంకల్పానికి కార్యరూపం దాల్చాం. దాదాపు 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ.. సాగరతీర మహాగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. ఆధ్యాత్మికంగా పర్యాటకంగా మంగినపూడికి మంచి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరం పని చేస్తున్నాం. ప్రతి ఇంటి నుండి, వ్యవసాయ క్షేత్రం నుండి మట్టిని తీసుకొచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చాం. నమూనా దేవాలయాలు కూడా ఏర్పాటు చేస్తూ.. సాంస్కృతిక కళా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. టెంపుల్ టూరిజం కం టూరిజం అభివృద్ధి చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఇంటర్‌లో తెలుగును తప్పనిసరి చేయాలి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

- తెలుగు పరిరక్షణకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం... కమిటీలో యార్లగడ్డ ఉండాలని మంత్రి లోకేష్ సూచన



గన్నవరం (చైతన్యరథం): భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాష పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విద్యార్థులు తెలుగు మాట్లాడగలుగుతున్నప్పటికీ చదవడం, రాయడం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో విద్య, తెలుగు భాషపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగుకు ప్రాధాన్యం తగ్గిపోవడం, కార్పొరేట్ కళాశాలల్లో మార్కులు, ర్యాంకుల కోసం ఇతర భాషలను ప్రోత్సహించడం ఆందోళన కలిగించే అంశమన్నారు. విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామమని యార్లగడ్డ అన్నారు. అయితే తెలుగు భాషలోనే ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోవడం బాధాకరమన్నారు. పదో తరగతి వరకు సంస్కృతం చదవని విద్యార్థులు సైతం ఇంటర్మీడియట్‌లో ఎక్కువ మార్కులు వస్తాయనే ఉద్దేశంతో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా ఎంచుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు కొంత ప్రాధాన్యం ఉండేదని, ప్రస్తుతం జేఈఈ మెయిన్స్ వంటి ప్రవేశ పరీక్షల్లో ఇంటర్ మార్కులకు పెద్దగా సంబంధం లేకపోయినా కార్పొరేట్ కళాశాలలు ర్యాంకుల కోసం విద్యార్థులను ఇతర భాషల వైపు మళ్లిస్తున్నాయని పేర్కొన్నారు. తెలుగు భాషపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా పరీక్షా విధానంలో మార్పులు తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. ఇంటర్మీడియట్‌లో తెలుగును తప్పనిసరి ద్వితీయ భాషగా చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడం కొనసాగితేనే భాష భవిష్యత్ తరాలకు చేరుతుందని, మరో కొన్ని వందల సంవత్సరాలు తెలుగు సజీవంగా ఉండాలంటే ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషిని యార్లగడ్డ గుర్తుచేశారు. పద్య కవిత్వానికి పరిమితమైన భాషను వ్యవహారిక భాష వైపు తీసుకురావడంలో గిడుగు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం తెలుగు మాట్లాడటంలోనే ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితితోపాటు బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీల్లో కూడా తెలుగు పదాలను తప్పుగా రాస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాషకు ఉన్న ప్రాధాన్యాన్ని విదేశీ యాత్రికులు సైతం ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి గొప్ప భాషకు ప్రస్తుతం ఈ పరిస్థితి రావడం బాధాకరమన్నారు. తెలుగు భాషను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రిని కోరారు.

# ఘనంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

- 300 మంది దివ్యాంగులకు ప్రత్యేక బహుమతులు పంపిణీ -- 1500 మందికి అన్నదానం
- రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల మందికి పైగా దివ్యాంగులు, పేదలకు సేవా కార్యక్రమాలు



కాకినాడ (చైతన్యరథం): రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు, వృథా ఖర్చులకు పరిమితం చేయకుండా, పేదలు, దివ్యాంగులు, ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సానా సతీష్ బాబు ఇచ్చిన పిలుపు మేరకు ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడలోని కొప్పవరంలో గల ఎంపీ కార్యాలయంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది దివ్యాంగులకు ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు. అదేవిధంగా సుమారు 1500 మందికి అన్నదానం నిర్వహించి భోజనాలు అందించారు. ఎంపీ సానా సతీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేవలం కాకినాడకే పరిమితం కాకుండా కాకినాడ, ఏలూరు, కోనసీమ, రాజమహేంద్రవరం, కడప జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, నిత్యావసర వస్తువుల పంపిణీ, దివ్యాంగులకు సహాయ కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మందికి పైగా దివ్యాంగులు, పేదలు, నిరుపేద కుటుంబాలకు వివిధ రూపాల్లో సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాలను సామాజిక సేవకు వేదికగా మార్చి, సమాజంలోని అవసరమైన వర్గాలకు చేయూతనివ్వాలన్నదే ఎంపీ సానా సతీష్ బాబు ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్న ఎంపీ సానా సతీష్ బాబు పిలుపు మేరకు. ముఖ్యంగా దివ్యాంగులు, పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన వస్తువులు అందించడం, అన్నదానం చేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారికి తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించగలిగామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**●నూతనంగా ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన వర్ల రామయ్యను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జ్ బుద్ధ వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ 1982 విజయవాడలో నేను పోలీస్ అధికారిగా పని చేశాను. టీడీపీలో ఎంతమంది బీసీ నాయకులు అధికారాన్ని చేపట్టారు.. బుద్ధ వెంకన్న నాయకత్వంలో ఈ నియోజకవర్గం సుభిక్షంగా ఉంటుంది.. నేను రావాలని ఎప్పుడూ కోరుకోలేదు..అనుకొని పరిస్థితుల్లో నాకు రాజ్యసభ దక్కలేదు.. దళిత వర్గానికి చెందిన నాయకుడిగా నాకు ఎమ్మెల్సీ ఇవ్వడం జరిగింది. అలాగే వెనుకబడిన వడ్డెర వర్గానికి చెందిన ఒక మహిళను ఎమ్మెల్సీగా చేయడం అది ఒక చంద్రబాబునాయుడుకి సాధ్యమన్నారు.

**ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ...** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పశ్చిమ నియోజకవర్గం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ, వారికి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అవకాశాలు కల్పిస్తున్నారని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా డివిజన్ స్థాయి నుంచి నాయకత్వాన్ని ప్రోత్సహించే గొప్ప అవకాశం లభించిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని బుద్దా వెంకన్న కోరారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని బుద్దా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌పై జీవో జారీపై చింతలపూడిలో హర్షణీయం



చింతలపూడి (చైతన్యరథం): బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని చింతలపూడి టీడీపీ మండల అధ్యక్షుడు చింతం విష్ణు అన్నారు. చింతలపూడి మినీ బస్టాండ్ వద్ద బుధవారం కూటమి పార్టీల్లోని బీసీ నేతల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఎంపీ మహేష్ కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే రోషన్కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి బీసీ నేతలు తాటి అప్పారావు, కొమ్మరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మూల్యాంకనంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

**●బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలి: అసెంబ్లీలో నక్కా ఆనందబాబు**



అమరావతి (చైతన్యరథం): 2018లో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల మూల్యాంకన వ్యవహారంలో చోటుచేసుకున్నట్లు ప్రత్యేక విచారణ బృందం (సిట్) నివేదికలో పేర్కొన్న అంశాలపై వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తీవ్రంగా స్పందించారు. గ్రూప్-1 వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల్లో మూల్యాంకన ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగితే, దాని ప్రభావం నేరుగా వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుపై పడుతుందని అన్నారు. "అధ్యక్షా... గ్రూప్-1 పరీక్ష అనేది సాధారణ పరీక్ష కాదు. వేలాది మంది యువత సంవత్సరాల తరబడి కష్టపడి చదివి, తమ భవిష్యత్తును ఈ పరీక్షపై ఆధారపడి రాస్తారు. అలాంటి పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు జరిగితే వారి జీవితాలతో చెలగాటం ఆడినట్లే" అని నక్కా ఆనందబాబు సభలో అన్నారు. సిట్ నివేదికలో పేర్కొన్న అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చిన ఆయన, తొలుత నిర్వహించిన డిజిటల్ మూల్యాంకన ప్రక్రియలో బార్‌కోడ్ల తారుమారు అంశం ప్రస్తావించబడిందని తెలిపారు. డిజిటల్ మూల్యాంకన విధానం నోటిఫికేషన్‌లో పేర్కొనకపోవడం, అభ్యర్థులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, అప్పటి APPSC చైర్మన్ అనుమతికి సంబంధించిన అంశాలు కూడా నివేదికలో ఉన్నాయని వివరించారు.

**"ప్రభుత్వ రికార్డులు ప్రైవేట్ రిసార్ట్‌కు ఎలా వెళ్లాయి?"**

జవాబు పత్రాలను 'హాయ్‌ల్యాండ్' అనే ప్రైవేట్ రిసార్ట్‌కు తరలించి సుమారు 84 రోజుల పాటు అక్కడ ఉంచినట్లు సిట్ నివేదికలో పేర్కొన్న అంశాన్ని నక్కా ఆనంద బాబు సభలో ప్రస్తావించారు. "అధ్యక్షా... ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యంత భద్రంగా ఉండాల్సిన పరీక్ష జవాబు పత్రాలు ఒక ప్రైవేట్ రిసార్ట్‌కు ఎలా వెళ్లాయి? వాటిని ఎవరి పర్యవేక్షణలో ఉంచారు? ఎవరెవరు వాటిని చూశారు? దీనిపై పూర్తి స్థాయిలో సమాధానం రావాలి" అని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల పర్యవేక్షణలో మాన్యువల్ దిద్దుబాట్లు, మార్పులు, చేర్పులు జరిగాయనే అంశాలు కూడా SIT నివేదికలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

**"736 పత్రాల్లో 95 శాతం దిద్దుబాట్లు... చిన్న విషయం కాదు"**

ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన 736 పత్రాల్లో సుమారు 95 శాతం పత్రాల్లో శిజవతీఒతీత్‌అఅన్త, ఎశిఒతీతివమెఅశిఅం ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారని నక్కా ఆనంద బాబు తెలిపారు. అదేవిధంగా 165 మంది అభ్యర్థుల OMR/మెయిన్స్ షీట్లలో మార్పులు జరిగినట్లు, వాటిలో 21 OMR షీట్లలో చేసిన సవరణలకు ఎగ్జామినర్ల సంతకాలు లేకపోవడం, కొన్ని సంతకాలు అసలు సంతకాలతో సరిపోలకపోవడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.

**"అభ్యర్థి కోల్పోయేది మార్కులు కాదు... భవిష్యత్తు"**

మూల్యాంకనంలో నిబంధనలకు విరుద్ధంగా మార్కుల మార్పులు జరిగితే, దాని ప్రభావం మెరిట్ అభ్యర్థులపై పడుతుందని నక్కా ఆనంద బాబు అన్నారు. సిట్ నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం, మాన్యువల్ మూల్యాంకనంలో నిబంధనలకు విరుద్ధంగా మార్కులు మార్చడం వల్ల మెయిన్స్‌లో ప్రతిభ చూపిన కొందరు అభ్యర్థులు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు పొంది ఉద్యోగాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మరోవైపు మెయిన్స్‌లో తక్కువ మార్కులు వచ్చిన కొందరు అభ్యర్థులు ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు సాధించి మెరిట్ జాబితాలోకి వచ్చినట్లు నివేదికలో పేర్కొన్న అంశాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు.

# బీసీలకు అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే చరిత్రలో మర్చిపోలేని రోజు

**● గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం**

**● పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం కల్పించడం టీడీపీ నేతల హర్షణీయం**



కాకినాడ (చైతన్యరథం): బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు బద్రి వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ క్యాంప్ ఆఫీసులో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... మండల పరిషత్, జిల్లా పరిషత్తులలో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనని, 73,74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో 1995లో యాక్ట్ 5 ద్వారా బీసీలకు 34% రిజర్వేషన్లను తీసుకువచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడిదేనని ఈ కోటా ప్రకారమే 1995, 2001, 2006, 2013వ స్థానిక సంస్థల ఎన్నికలలో 34% రిజర్వేషన్లు చంద్రబాబునాయుడు అమలు చేశారని, అయితే 2019లో వచ్చిన జగన్ గత పాలనలో జీవో 176 తెచ్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని రాజకీయంగా బీసీలకు రాజ్యాధికారాన్ని సామాజిక ప్రాతినిధ్యాన్ని పోగొట్టి బీసీలను అణిచివేశారని జగన్ పరిపాలనపై మండిపడ్డారు. గత జగన్ పాలనలో బీసీలకు ద్రోహం చేయడంలో ప్రథమ స్థానం నిలిచారని బీసీల విషయంలో జీవోలు 559, 560 ద్వారా 34 శాతం ఉన్న రిజర్వేషన్ 24.15 శాతానికి తగ్గించారని మండిపడ్డారు. దీనివల్ల రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ కాలంలో 16,800 మంది బీసీ నాయకులు తమ రాజకీయ అవకాశాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో భాగస్వామ్యం కల్పిస్తే బీసీలు నాయకులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు.

**బీసీలపై దాడులు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే**

బీసీలపై దాడులు చేసి హత్యా రాజకీయాలు చేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డిని మా పెరిక సామాజిక వర్గం చెందిన తోట చంద్రయ్యను అతి కిరాతకంగా వైసీపీ కార్యకర్తలు హత్య చేస్తే చూసి ఆనందించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ఇలాంటి వ్యక్తులను పార్టీలను బీసీ ప్రజలు బహిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 34% రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుందని గ్రామ ప్రాంతాల్లో బీసీలకు 34% రిజర్వేషన్ల పట్టణ ప్రాంతంలో 33.33 శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కట్టుబడి ఉన్నారని, వారికి బీసీ కులాలు తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని నేడు నిరూపించబడిందని సంతోషం వ్యక్తం చేశారు.

# యువత భవితకు పట్టిన చీడ జగన్ : ఎమ్మెల్యే నసీర్

**● గ్రూప్ -1 పరీక్షల్లో అన్నీ అవకతవలేనని విచారణ కమిటీ నివేదికలు చెబుతున్నాయి... విద్యార్థుల జీవితాలతో వైసీపీ చెలగాటమాడింది**



గుంటూరు (చైతన్యరథం): ఏపీపీఎస్సీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన జగన్ యువత భవితకు పట్టిన చీడ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఓ పత్రిక ప్రకటనలో చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షల్లో అన్నీ అవకతవకలేనని, దీనిపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదిక వాస్తవాలు తేటతెల్లమయ్యాయని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల సిట్ హైకోర్టుకు సమర్పించిన తుది నివేదికలో తీవ్ర ఉల్లంఘనలు వెలుగుచూశాయని తెలిపారు. జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకన ప్రక్రియలో నిబంధనలను పక్కనపెట్టి, బార్‌కోడ్‌లను తారుమారు చేశారని మండిపడ్డారు. అర్హత లేని అభ్యర్థులకు ఎక్కువ మార్కులు కేటాయించారని, ఇది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని చెప్పారు. మూల్యాంకనం సమయంలో సీసీ కెమెరాలను తొలగించి, ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేశారన్నారు. నిపుణులైన అధ్యాపకులకు బదులుగా కాంట్రాక్టు సిబ్బంది, ఇతరులతో పేపర్లు దిద్దించారనే విషయాలు విచారణలో బయటపడినట్లు తెలిపారు. ప్రైవేట్ వేదికలు కేంద్రంగా పేపర్ దిద్దుబాట్లు, మార్పులు చేర్పులు జరిగాయని సిట్ సమర్పించిన నివేదికలో బట్టబయలైందని స్పష్టం చేశారు. గతంలో తాడేపల్లి నుంచే ఆదేశాలు జారీ అయ్యాయని, ఏపీపీఎస్సీ చైర్మన్ అధికారాలను పక్కనబెట్టి నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. ఇలా విద్యార్థుల భవితకు వైసీపీ పాలన గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. రాష్ట్రంలో యువత భవితకు మంచి చేయాలనే ఉద్దేశంతో 16 వేల మందికిపైగా అభ్యర్థులకు డీఎస్సీ ద్వారా మంచి చేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ పేరిట యువతను దగా చేయడం అందరికీ తెలిసిన విషయమేనన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**● ఆత్మీయ సమావేశంలో చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్**



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్, సంస్థ ఎండీ చంద్రశేఖర్ ఆజాద్, సీఈఓ నాగ సాయి, డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గోర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి గన్నవరం నియోజకవర్గానికి చెందిన బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. బుచ్చిరాంప్రసాద్ మాట్లాడుతూ... బ్రాహ్మణుల సంక్షేమం, ఆత్మగౌరవం, ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని కొనియాడారు. బ్రాహ్మణుల అభివృద్ధికి చంద్రబాబునాయుడు నాయకత్వం శ్రీరామరక్ష అని, బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాలకు సంస్థాగత రూపం కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడుదేనని అన్నారు. బ్రాహ్మణ సమాజ అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని చైర్మన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాలకు మళ్లీ ప్రాధాన్యత లభించిందని అన్నారు. 2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన పాలనను ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, ఆ పాలనకు స్వస్తి పలికి కూటమి ప్రభుత్వానికి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని చైర్మన్ పేర్కొన్నారు. గత పాలనలో నిర్వీర్యమైన సంక్షేమ వ్యవస్థలకు మళ్లీ ఊపిరి పోసి, బ్రాహ్మణ సమాజానికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహకారం, రుణ సదుపాయాలు అందిస్తూ స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారికి రుణ సదుపాయాలు అందించి వారి ఆర్థిక పురోగతికి సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.

**గన్నవరం గాయత్రి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు...**

నారా చంద్రబాబునాయుడు బ్రాహ్మణ సంక్షేమ కృషికి కృతజ్ఞతగా గన్నవరం గ్రామంలోని శ్రీ గాయత్రి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, మరింత శక్తి ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు.

## వెనుకబడిన వర్గాలకు ఉన్నత పదవులు హర్షణీయం

**● వర్ల రామయ్య, దళావాయి రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు**



పిడుగురాళ్ల (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నూతనంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన ఎస్సీ దళిత సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు పోలిట్‌బ్యూరో సభ్యులు "వర్ల రామయ్య" బీసీ వడ్డెర సామాజికవర్గానికి చెందిన బీసీ మహిళా నాయకురాలు "దలవాయి రమాదేవి"కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దళితులు, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికి అనేకమైన ఉన్నత పదవులు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకులు, యువత, మహిళలు, దళిత నాయకులు, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధన్యవాదాలు తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు (చైతన్యరథం): అమృతలూరు వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు రూ.6,99,893 ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన కందుల సుజాత, బొమ్మిడి వెంకటకుమారి, కలం రత్నబాబు, కోట కుమారి, రాఘల శేషుబాబు, పాపబత్త రమాదేవి దరఖాస్తు చేసుకోగా ఆర్థిక సాయం మంజూరైంది. బుధవారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఎల్‌ఓసీ పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

# బీసీల రాజకీయ హక్కుకు చారిత్రాత్మక అడుగు

**●34 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై సీఎం చంద్రబాబు ఫోటోకు పాలాభిషేకం**

**●గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**



గుంటూరు (చైతన్యరథం): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో చేసిన కీలక ప్రకటనను స్వాగతిస్తూ, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బీసీల రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని "జయహో బీసీ - జయహో చంద్రబాబు" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఇది కేవలం 34 శాతం రిజర్వేషన్ కాదు... బీసీల దశాబ్దాల ఆకాంక్షకు లభించిన రాజకీయ గౌరవం. ఇది ఒక రిజర్వేషన్ శాతం కాదు... బీసీల రాజకీయ హక్కుకు లభించిన గుర్తింపు." అని అన్నారు. బీసీలు రాష్ట్ర జనాభాలో కీలకమైన భాగంగా ఉన్నప్పటికీ, రాజకీయ అధికారంలో మాత్రం తగిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కకపోవడం దశాబ్దాలుగా బాధిస్తున్న అంశమన్నారు. బీసీలకు ఓటు హక్కు మాత్రమే కాదు... అధికారం పంచుకునే హక్కు కూడా ఉందని నిరూపించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల సమయంలో బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే రాజకీయాలకు భిన్నంగా, బీసీలను నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో నిలబెట్టాలనే ఆలోచనతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారని తెలిపారు. బీసీలకు గతంలో ఉన్న రాజకీయ రిజర్వేషన్లు తగ్గిపోవడంతో వేలాది మంది బీసీ నాయకులకు రాజకీయ అవకాశాలు దెబ్బతిన్నాయని, ఇప్పుడు వాటిని తిరిగి బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. వినిపించాలి. అదే నిజమైన సామాజిక న్యాయం." అని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో రూ.13.44 కోట్లతో రహదారుల అభివృద్ధి

**●ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తనింగ్ ప్రాజెక్ట్ కింద నిధులు మంజూరు**

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడి**



మైలవరం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తనింగ్ ప్రాజెక్ట్ కింద మైలవరం నియోజకవర్గానికి మొత్తం రూ.13.44 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ నిధుల్లో భాగంగా జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో ఐటీ రోడ్డు నుంచి కవులూరు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.65 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్న రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కవులూరు-శాంతినగర్ రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. మంజూరైన రూ.13.44 కోట్లతో చేపట్టే రహదారి పనులు పూర్తయితే నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు.

## జయహో బీసీ నినాదం కాదు... టీడీపీ విధానం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం... కూటమి ప్రభుత్వానికి బీసీ సమాజం రుణపడి ఉంటుంది**



గుంటూరు (చైతన్యరథం): "జయహో బీసీ" అనేది కేవలం నినాదం కాదని, బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ విధానంలో అంతర్భాగమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఇది బీసీల రాజకీయ సాధికారతకు నూతన దిశానిర్దేశం చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నాలుగు దశాబ్దాల క్రితమే బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఎదిగే అవకాశం కల్పించారని తెలిపారు. 1987లో స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఎన్టీఆర్ ప్రభుత్వం, అనంతరం 1995లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో వాటిని 34 శాతానికి పెంచి బీసీల రాజకీయ సాధికారతకు బలమైన పునాది వేసిందన్నారు. 1994లో పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలకు సవరణలు చేసి గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించి 1995 నుంచే అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

**34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి వైసీపీ తగ్గించింది**

2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. దీంతో దాదాపు 16,800 మంది బీసీలు స్థానిక సంస్థల పదవులకు దూరమయ్యారని అన్నారు.

**రెండేళ్లలో రూ.32వేల కోట్ల ఆర్థిక సాయం**

గత రెండేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 1.17 కోట్ల మంది బీసీలకు రూ.32,534 కోట్ల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ దుకాణాలు, నేతన్నలకు ఆర్థిక సాయం, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సహాయం, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్, స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు.

# ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేసిన ఘనత గొడ్డలి పార్టీదే

●ఈ నెలాఖరులో వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నల్లమల సాగర్‌కి కృష్ణా జలాలు

●వెలుగొండ శంకుస్థాపన చేసింది చంద్రబాబునాయుడే... ప్రారంభోత్సవం చేస్తోంది చంద్రబాబునాయుడే

●మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది సీఎం చంద్రబాబునాయుడేనని, ప్రారంభోత్సవం చేస్తోంది చంద్రబాబునాయుడేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో వెలిగొండ నిర్వాసితులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.200 కోట్ల పరిహారం చెక్కును అందజేశారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులతోపాటు నిర్వాసితుల సమస్యలను కూడా పరిష్కరిస్తుందని చెప్పారు. అందులో భాగంగా తొలి విడత రూ.318 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. నేడు రెండో విడతగా మరో రూ.200 కోట్లు అందజేశామన్నారు. మిగిలిన రూ.400 కోట్లు నిర్వాసితులకు త్వరలోనే చెల్లించి ఈ నెలలోనే నల్లమల్ల సాగర్‌కు నీరిస్తామన్నారు. వెలుగొండ నిర్వాసితులను గొడ్డలి పార్టీ దారుణంగా మోసగించిందని, పూర్తికాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత ఆ పార్టీ నాయకుడికే చెల్లిందన్నారు. చెప్పినట్లే మార్కాపురం జిల్లా చేశామని, వెలుగొండకు శంకుస్థాపన చేసిన చంద్రబాబే తిరిగి ప్రారంభిస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# తెలుగుదేశంపార్టీతోనే బీసీలకు అభ్యున్నతి సాధ్యం

● 34 శాతం రిజర్వేషన్‌ను స్వాగతించిన దర్శి బీసీ నేతలు





దర్శి (చైతన్యరథం): బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని దర్శి టీడీపీ బీసీ నేతలు స్పష్టం చేశారు. దర్శి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలితసాగర్ ఆదేశాలతో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 34% రిజర్వేషన్ అమలుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు బీసీల సాధికారతకు మరో కీలక ముందడుగు అని నేతలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల జెండా అని, బీసీలకు అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కూడా బీసీ నాయకులు అయిన కింజరపు యర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, అచ్చెంనాయుడు, రామ్మోహన్ నాయుడు, పల్లా శ్రీనివాసరావు యాదవ్ ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు వీళ్ళందర్నీ అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టినది టీడీపీనేనని అన్నారు.

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ప్రియతమ నేత గొట్టిపాటి లక్ష్మీ, దర్శి, దొనకొండ, కురిచేడు మండలాల మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్యలను టీడీపీ అధ్యక్షులుగా బీసీలను నియమించడం జరిగిందని, జిల్లా టీడీపీ పదవులు వల్లెపు వెంకటనారాయణ, పటాన్ సుభాని, గడ్డం బాలయ్య, దర్శి ఏఎంసి వైస్ చైర్మన్‌గా కోడిగ మస్తాన్‌రావులకు పదవులు ఇవ్వడం గొట్టిపాటి లక్ష్మీకి సాధ్యమైందన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు... రాజకీయ సాధికారతకు చారిత్రాత్మక అడుగు

●వెనుకబడిన వర్గాల రక్షణ కోసం బీసీల ప్రత్యేక రక్షణ చట్టం అములుకు కృషి

● ఒంగోలు పార్లమెంట్ బీసీ సోదర సోదరీమణుల తరపున ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ఒంగోలు (చైతన్యరథం): 2024 ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు దిశగా తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఒంగోలు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు ఒంగోలు రామ్ నగర్ 2వ లైన్‌లోని పార్లమెంట్ టీడీపీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం బీసీల రాజకీయ సాధికారతకు చారిత్రాత్మక అడుగని తెలిపారు. ఇది కేవలం ఎన్నికల హామీని నిలబెట్టుకోవడం మాత్రమే కాకుండా, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యంపై తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తోందని నందమూరి తారక రామారావు హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు నాయకత్వంలో రిజర్వేషన్లను 34 శాతానికి పెంచి బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేశారని, అలాగే బీసీ వర్గాల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని అములులోకి తెచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలకు రాజకీయంగా నష్టం జరిగిందని, ఇప్పుడు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలకు న్యాయం జరిగిందని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనా విధానం, రాజకీయ సిద్ధాంతం. బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించడం, వారి నాయకత్వాన్ని ప్రోత్సహించడం తెలుగుదేశం పార్టీ విధానంలో అంతర్భాగంగా కొనసాగుతోందని తెలిపారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన త్వరలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో బీసీ సోదరుల ఆధ్వర్యంలో కలిసికట్టుగా బీసీల ప్రచార కార్యక్రమాన్ని మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. బీసీ సోదరులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తూ ఒంగోలు పార్లమెంట్ బీసీ సోదర సోదరీమణుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీలకు రాజకీయ సాధికారత, సామాజిక గౌరవం, ఆర్థిక అభివృద్ధి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి బలహీన వర్గాల ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య

●అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రజాప్రతినిధి



అమరావతి (చైతన్యరథం): చీరాల నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను బలోపేతం చేసి, మరమ్మతులకు గురైన పథకాలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో లిఫ్ట్ ఇరిగేషన్ అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో రైతులు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. పథకాల్లోని మోటార్లు, పంపులు, విద్యుత్ పరికరాలు, పైప్‌లైన్లు తదితరాలు మరమ్మతులకు గురికావడంతో రైతులకు సాగునీరు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు సక్రమంగా పనిచేస్తే వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఎత్తిపోతల పథకాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతతో పునరుద్ధరించాలని కోరారు. ప్రత్యేకంగా తోటవారిపాలెం, గవినివారిపాలెం తదితర ఎత్తిపోతల పథకాలకు అవసరమైన మరమ్మతులు, మోటార్ల పునరుద్ధరణ మరియు నిర్వహణకు తగిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ పథకాల ద్వారా సాగునీరు అందే ఆయకట్టు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమం, సాగునీటి సౌకర్యాల విస్తరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, చీరాల నియోజకవర్గంలోని రైతులకు అవసరమైన సాగునీటిని అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, వాటి ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## బీసీలకు 34% రిజర్వేషన్ హర్షణీయం ... ఒంగోలులో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



ఒంగోలు (చైతన్యరథం): బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ కనిగిరి పట్టణంలోని సుగుణమ్మ హాస్పిటల్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిడదవోలులో పార్టీ సమీక్షా సమావేశం



నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ బుధవారం నిర్వహించే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమీక్ష సమావేశాల్లో భాగంగా, నిడదవోలు నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను గ్రామం నందు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పట్టణ, మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణదాతలకు అండగా ఏపీ సర్కార్... మంత్రి సత్యకుమార్

అమరావతి (చైతన్యరథం): తీరని శోకంలోనూ మరో ఎనిమిది మంది ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సంకల్పం అవయవదానం. ఆ సమయంలో దాతల కుటుంబాలు చూపే త్యాగానికి సెల్యూట్ చేస్తూ.. వారికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు ఏపీ సర్కార్ చారిత్రక ముందడుగు వేసింది. అవయవదానాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తూనే, అక్రమ వ్యాపారాల నడ్డివిరిచేలా రూపొందించిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఒక కుటుంబానికి తీరని విషాదం ఎదురైనా, మరో ఎనిమిది మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపే దివ్యౌషధం అవయవదానం. బ్రెయిన్‌డెడ్ అయిన తమ వారిని కోల్పోయిన దుఃఖంలోనూ సమాజం కోసం ముందుకొచ్చే దాతల కుటుంబాలకు అన్నివిధాలా అండగా నిలిచేందుకు ఏపీ ప్రభుత్వం చారిత్రక అడుగు వేసింది. అవయవదాన ప్రక్రియను సులభతరం చేస్తూ, అక్రమ వ్యాపారాలకు కఠిన శిక్షలు విధిస్తూ రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు -2026కు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభలో ప్రవేశపెట్టారు.

## చరిత్రను భద్రపరచడంలో ఫోటోగ్రఫీ పాత్ర చాలా గొప్పది

**●ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు**



కర్నూలు (చైతన్యరథం): సాంకేతికత ఎంత పెరిగినా, స్మార్ట్‌ఫోన్ కెమెరాలు ఎంత అప్‌గ్రేడ్ అయినా ఫోటోగ్రాఫర్ల స్థానాన్ని వారి ప్రాధాన్యతను మార్చలేవని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమంలో ఎంపీ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఫోటో జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ... జ్ఞాపకాలను బంధించడంలో, చరిత్రను భద్రపరచడంలో ఫోటోగ్రఫీ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ఇక జిల్లాలోని జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు తన ఎంపీ నిధులు కేటాయిస్తానని, అలాగే నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణాల రాయితీని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డీ.డీ జయమ్మ, ఏ.పి.యు.డబ్ల్యూ.జె జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, ఫోటో జర్నలిస్టులు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## బ్రహ్మం చౌదరిని తన నివాసానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్.ఎస్.రాజు

**●ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన బ్రహ్మంచౌదరి**

**●త్వరలోనే మళ్లీ కీలకంగా పని చేస్తారన్న ఎమ్మెల్యేలు సునీత, రాజు**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్న అయన తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడలో ఉన్న ఎమ్మెల్యేలు బ్రహ్మం చౌదరి ఇంటికి వెళ్లారు. ఆయన్ని పరామర్శించి.. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా ఉందని బ్రహ్మం చౌదరి తెలిపారు. మరింత విశ్రాంతి తీసుకుని.. మళ్లీ మీ సేవలు ప్రారంభించాలన్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీతో పాటు వివిధ సమయాల్లో పార్టీ కోసం అనేక సేవలందించిన బ్రహ్మంచౌదరి చిన్న వయసులోనే ఇలా అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని ఈసందర్భంగా ఎమ్మెల్యేలు అన్నారు. దేవుని దయ వలన ఆయన త్వరగా కోలుకున్నారని.. మరికొద్ది రోజుల్లో కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తన సేవల్ని తిరిగి ప్రారంభిస్తారని వారు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలోని 100 పురపాలక సంఘాలలో త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలు) 33.33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక పురపాలక శాఖ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలలో.. 100 చోట్ల త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తారు. 87 పురపాలక సంఘాల పదవీకాలం ఇప్పటికే పూర్తికాగా.. మరో 13 పురపాలక సంఘాల పదవీకాలం నవంబర్ నాటికి ముగియనుంది. కోర్టు కేసులు ఇతరత్రా న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా 23 పురపాలక సంఘాలలో ఎన్నికలు సాధ్యపడేలా కనిపించడం లేదు. మిగతా వంద చోట్లా త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి బీసీలకు మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు, ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

## ఊరు గొప్ప పేరు దిబ్బ అన్నట్లుగా వై.ఎస్ కుటుంబీకుల పరిస్థితి



పులివెందుల (చైతన్యరథం): ఎన్నికలకు భయపడే వైసీపీ నేతలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 'ఊరు గొప్ప.. పేరు దిబ్బ' అన్నట్లుగా వైఎస్ కుటుంబీకుల పరిస్థితి ఉందని విమర్శించారు. వార్డుల మార్పు పేరిట ఎన్నికలపై స్టే కోరడం సరికాదన్నారు. పిటిషన్ ఉపసంహరించుకుని నేరుగా ఎన్నికలను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. మైనర్ విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థల అనుమతి లేకుండా విద్యార్థులను తీసుకెళ్లారని, వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని బీటెక్ రవి హితవు పలికారు. తాడిపత్రి – ముద్దనూరు ఫోరైన్ అనుసంధానంపై ఎంపీ స్పందించాలన్నారు. వివేకా హత్య కేసులో విచారణకు సీబీఐ వచ్చినప్పుడు కర్నూలులో దాక్కున్నవారు.. ఇప్పుడు సీబీఐ అంటూ మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీబీఐ అంటే కనీస గౌరవం లేని వ్యక్తి.. ఇప్పుడు ఆ సంస్థ గురించి మాట్లాడుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## వర్ల రామయ్యకు కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి శుభాకాంక్షలు



విజయవాడ (చైతన్యరథం): ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వర్ల రామయ్యను కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన నాయకునిగా రామయ్య అందించిన సేవలకు పార్టీ అధిష్ఠానం శాసనమండలి సభ్యునిగా ఎంపిక చేసి సముచిత స్థానం కల్పించిందని ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ అన్నారు. రామయ్య వంటి సీనియర్ నాయకుల వల్లే తెలుగుదేశం పార్టీకి జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు.

**గురుమూర్తికి మందకృష్ణ అభినందన**

ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన వర్ల రామయ్యను అభినందించేందుకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర గౌడ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్న గురుమూర్తిని ఈ సందర్భంగా అభినందిస్తూ పార్టీలో, బలహీనవర్గాల్లో మంచి గుర్తింపు సంపాదించారని కితాబు నిచ్చారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**●హర్షం వ్యక్తం చేస్తూ కూటమి నాయకులకు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు**



మచిలీపట్నం (చైతన్యరథం): బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి గారు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది మహానేత ఎన్టీఆర్‌ని, అనంతరం వాటిని 34 శాతానికి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదని అన్నారు. గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గించి బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి నష్టం చేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్‌లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేసిందని, బీసీలకు విదేశీ విద్య వంటి అవకాశాలు కల్పించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదరణ-2 ద్వారా కులవృత్తులకు అండగా నిలిచిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆదరణ-3ను కూడా అమలు చేయడంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా కులవృత్తులకు ఆధునిక పరికరాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

అలాగే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్యకి, బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి అవకాశం కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ నిజమైన సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ, జాతీయ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆర్‌ది అయితే, వాటిని 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబునాయుడుదని తెలిపారు. గత ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతకు గొప్ప ముందడుగని పేర్కొన్నారు.

బీసీల అభ్యున్నతికి ఆదరణ, విదేశీ విద్య వంటి పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబుదని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ... బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం బీసీల రాజకీయ సాధికారతకు గొప్ప విజయమని, కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణతో స్థానిక సంస్థల్లో బీసీలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం లభించనుందని, ఇది బీసీల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి విజయమని నాయకులు పేర్కొన్నారు.

ప్రవాసాంధ్ర

చైతన్యరథం



# ఇర్వింగ్‌లో మువ్వన్నెల రెపరెపలు

**డల్లాస్, టెక్సాస్:** డల్లాస్ పరిసర ప్రాంతమైన ఇర్వింగ్ నగరంలో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మా గాంధీ స్మారకం వద్ద 'హర్ ఘర్ తిరంగా' అనే నినాదంతో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కార్యదర్శి రావు కల్వల స్వాగత శుభాకాంక్షలతో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రారంభించారు. తొలుత సంగీత గురు సమీర శ్రీపాద శిష్యులు అమెరికా జాతీయ గీతం సహా అనేక భారతదేశభక్తి గీతాలను ఆలపించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రవాస భారతీయులుగా అమెరికా దేశ చట్టాలను గౌరవిస్తూ అమెరికా జనజీవన స్రవంతిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ ఎల్.జపంటా మాట్లాడుతూ.. అమెరికా, భారత్ మధ్య దృఢ సంబంధాలు నెలకొల్పడంలో ప్రవాస భారతీయులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన 'ఈనాడు' దినపత్రిక సంపాదకుడు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ప్రవాస భారతీయుల హృదయాలకు భారతదేశం ఎల్లప్పుడూ దగ్గరగానే ఉంటుందన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ప్రముఖ కవి, సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు త్రివర్ణ పతాకంపై ఒక పద్యాన్ని గానం చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు వామరాజు సత్యమూర్తి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ రక్షణలో సైనికులుగా సేవలందించి అమెరికాలో స్థిరపడిన కల్నల్ రాకేష్ శర్మ, కల్నల్ హర్వీందర్ బింద్రా, 8 సంవత్సరాల్లోపు పిల్లలకు కొలంబియాలో నిర్వహించిన చెస్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన సరయు తలపనేనిలను సన్మానించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కో-చైర్మన్ తాయబ్ కుండావాలా వందన సమర్పణ చేశారు. కార్యక్రమంవిజయవంతం కావడానికి సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, చినసత్యం వీర్నపు చేసిన సేవలను కొనియాడారు. బోర్డు సభ్యులు కల్పై, మురళి వెన్నం, ముర్తుజా, రాజేంద్ర వంకావాలా, తిరుమల్ రెడ్డి, అనంత్ మల్లవరపుతో సహా ఎంవీఎల్ ప్రసాద్, ఏపీ మాజీ డీజీపీ డాక్టర్ కె.అరవిందరావు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.





# అమెరికాలో అట్టహాసంగా 'స్వదేశ్' వేడుకలు

## ఆకట్టుకున్న భారత, అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్

**వాషింగ్టన్:** అమెరికాలోని బే ఏరియాలో భారత, అమెరికా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాన్ జోస్‌లో 'అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్' (AIA) ఆధ్వర్యంలో నిర్వహించిన AIA SWADES 2026 పరేడ్ అట్టహాసంగా సాగింది. సినీ నటి తాప్సీ పన్ను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారత వైవిధ్యం, వారసత్వం, భారత్-అమెరికా మధ్య స్నేహానికి చిహ్నంగా నిర్వహించిన ఈ పరేడ్‌లో 25వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. 80కిపైగా శకటాలు, మార్చింగ్ బృందాలు, 50కిపైగా భారతీయ-అమెరికన్ సంస్థలు భాగస్వామ్యమయ్యాయి. భారత్-యూఎస్ఏ జెండా వాక్ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. పరేడ్ అనంతరం నిర్వహించిన డే అండ్ నైట్ మేళా సందడిగా సాగింది. ఇందులో భారతీయ ఆహారం, షాపింగ్ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళలు, చదరంగం, వ్యాసరచన పోటీల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలకు భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ కె.శ్రీకర్ రెడ్డి, శాన్‌జోస్ మేయర్ మాట్ మహన్, యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు సామ్ లిక్కార్డో, శాంటాక్లారా కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ జెఫ్ రోసెన్, కాలిఫోర్నియా అసెంబ్లీ సభ్యులు ఆష్ కల్రా, ప్యాట్రిక్ అహ్రెన్స్ తదితరులు హాజరయ్యారు. ఈవెంట్ విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు ఏఐఏ ధన్యవాదాలు తెలిపింది.





# జెడ్డాలో ఘనంగా 'ఇండియా ఉత్సవ్'

**జెడ్డా:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సౌదీ అరేబియాలోని జెడ్డాలో 'ఇండియా ఉత్సవ్' అత్యంత వైభవంగా ఆరంభమైంది. లులు హైపర్ మార్కెట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాన్ని ముఖ్య అతిథిగా హాజరైన భారత కౌన్సిల్ జనరల్ ఫహద్ సూరి ప్రారంభించారు. వారం రోజుల పాటు సాగే ఈ ఉత్సవంలో భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, వైవిధ్యాన్ని ప్రతిబింబించే అనేక ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. వివిధ రకాల భారతీయ సంప్రదాయ ఆహార పదార్థాలు, రుచులు, తాజా పండ్లు, కూరగాయలు, వస్త్రాలు, పలు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కౌన్సిల్ జనరల్ ఫహద్ సూరి మాట్లాడుతూ... భారత్-సౌదీ అరేబియా దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా ఇరు దేశాల ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన ఆకాంక్షించారు. భారతీయ ఉత్పత్తులు, ప్రత్యేక వంటకాలు, సంస్కృతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఈ 'ఇండియా ఉత్సవ్' అక్కడి భారతీయ సమాజంతో పాటు స్థానిక సౌదీ ప్రజలను కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది.

# చీమలతో ఆహార వ్యర్థాల విచ్ఛిన్నం

- భారత సంతతి విద్యార్థిని అనన్య వినూత్న ప్రయోగం
- 'రీజెనరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీల్లో ఫైనలిస్ట్‌గా ఎంపిక



**టెక్సాస్:** ఆహార వృథా, వ్యర్థాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. రోజువారీ ఉత్పత్తి అయ్యే ఆహారంలో ఐదో వంతు వృథా అవుతూ డంపింగ్ యార్డుల నుంచి మిథేన్ ఉద్గారాల విడుదలకు కారణమవుతోంది. ఈ గంభీర సమస్యకు అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన భారత సంతతి విద్యార్థిని అనన్య గుల్వార్ నాగేంద్ర (18) వినూత్న పరిష్కారం కనుగొంది. చీమలను ఉపయోగించి ఆహార వ్యర్థాలను విచ్ఛిన్నం చేసే నమూనాను అభివృద్ధి చేసి '2026 రీజెనరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' ఫైనలిస్ట్ జాబితాలో నిలిచింది. తన ప్రయోగం కోసం అనన్య నాలుగు చీమల జాతులను పరిశీలించగా వాటిలో 'క్యాంపోనోటస్ కాస్టేనియస్' అత్యంత ప్రభావవంత మైనదిగా గుర్తించింది. ఈ ప్రయోగంతో చేకూరే పర్యావరణ ప్రయోజనాలను అంచనా వేసేందుకు ఒక గణిత నమూనాను రూపొందించింది. ఆక్సిజన్ సమక్షంలో ఆహార వ్యర్థాలను కుళ్లిపోయేలా చేసే చీమల ఆధారిత ఏరోబిక్ డైజెస్టర్‌ను డిజైన్ చేయగా దాదాపు 83 శాతం సమర్థవంతమైన పనితీరును కనబరిచింది. విద్యార్థుల్లోని సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను గుర్తించేందుకు నిర్వహించే 'రీజెనరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు దాదాపు రూ.2.39 కోట్ల (USD 250,000) విలువైన బహుమతి లభిస్తుంది.

## అరుణాచల్ బోర్డర్‌లో చైనా అక్రమ చొరబాట్లు

**ఖండించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**



అరుణాచల్ ప్రదేశ్‌లోని లాంగ్జు సమీపంలో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని, అక్కడ సైనిక శిబిరాలను కూడా ఏర్పాటు చేసిందంటూ వస్తున్న కథనాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. భారత భూభాగాన్ని ఎవరూ ఆక్రమించుకోలేదని, సరిహద్దు వెంబడి భారత సైన్యం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు సిబ్బంది గస్తీని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ సమీపంలో చైనా నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతం 1959లోనే ఆ దేశం ఆక్రమించుకున్న భూభాగంలో ఉందని ఆయన వివరించారు. ఎల్ఏసీకి సంబంధించి స్పష్టమైన సరిహద్దు గుర్తింపు లేకపోవడం వల్ల లాంగ్జు ప్రాంతం వివాదాస్పదంగా ఉందన్నారు. ఆ సరిహద్దు పాయింట్ వద్ద భారత ఆర్మీకి చెందిన పోస్ట్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇటువంటి అబద్ధపు ప్రచారాలు చేయడం వల్ల సరిహద్దు వద్ద మోహరించిన మన భద్రతా దళాల మనోధైర్యం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1962 భారత-చైనా యుద్ధం తర్వాత ఆ ప్రాంతంలో ఇరు దేశాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని... అయితే పర్వత శ్రేణుల వెంబడి చైనా సైనిక కార్యకలాపాలు పెరిగాయని రిజిజు ధ్రువీకరించారు.

## తొలిసారి మనసు విప్పిన సోనియా గాంధీ

**ఆమె ఆత్మ కథ 'బిలాంగింగ్' నవంబరు 10న విడుదల**



దశాబ్దాల పాటు భారత రాజకీయాల్లో అత్యంత కీలక శక్తుల్లో ఒకరిగా నిలిచిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తన వ్యక్తిగత జీవితం, రాజకీయాంతరంగంపై తొలిసారిగా ఆత్మకథను పాఠకుల ముందుకు తెస్తున్నారు. 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో రూపుదిద్దుకున్న ఈ స్వీయ చరిత్ర ప్రపంచవ్యాప్తంగా నవంబరు 10న విడుదల కానుంది. ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థ 'ఆల్‌ఫ్రెడ్ ఏ కనాఫ్' ఈ పుస్తకాన్ని ప్రచురిస్తోంది.

ఆత్మ కథలోని ప్రధానాంశాలు: "తీవ్రమైన గుండెకోత, వ్యక్తిగత నష్టాలే నన్ను నా అంతరంగిక జీవితం నుంచి బయటకు లాగి, అనివార్యంగా ప్రజాజీవితంలోకి నెట్టాయి" అని సోనియా గాంధీ ఈ పుస్తకంలో వెల్లడించారు. ఇటలీలోని ఒక చిన్న పట్టణంలో గడిపిన బాల్యం, కేంబ్రిడ్జ్‌లో రాజీవ్ గాంధీతో పరిచయం, ప్రేమ, పెళ్లి తర్వాత భారతదేశంలో కోడలిగా అడుగుపెట్టిన అనుభవాలను ఇందులో సమగ్రంగా ఆవిష్కరించారు. అత్త గారు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దారుణ హత్య, తదనంతర పరిణామాలు, ఆపై భర్త రాజీవ్ గాంధీ ఘోర హత్య తన జీవితాన్ని, ఆలోచనా విధానాన్ని ఎలా మలుపు తిప్పాయో భావోద్వేగంగా రాసుకొచ్చారు. నెహ్రూ-గాంధీ కుటుంబం గురించి ఎంతోమంది ఎన్నో రకాలుగా రాసినప్పటికీ వారి నిర్ణయాల వెనుక ఉన్న నిజమైన ఉద్దేశాలు, వారిలోని మానవీయ కోణాలు ఎవరికీ సరిగ్గా తెలియవని, ఈ పుస్తకం వారి మానవత్వానికి ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. ఒక సామాన్య మహిళగా, దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నాయకురాలిగా భారత్‌లో దాదాపు ఆరు దశాబ్దాల పాటు చోటుచేసుకున్న రాజకీయ, సామాజిక మార్పులను ఈ ఆత్మ కథలో క్షుణ్ణంగా పొందుపరిచారు.

# ఎన్‌టీఏలో శాశ్వత సంస్కరణలు తప్పనిసరి: సుప్రీంకోర్టు

## నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విచారణ

నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జస్టిస్ పీఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో



సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది.

ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్‌టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

**అమెరికా రాయబారి సెర్గియో గోర్ కీలక వ్యాఖ్యలు**



శ్రీనగర్: అమెరికా రాయబారి సెర్గియో గోర్ బుధవారం శ్రీనగర్‌లో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. అనంతరం 'జమ్మూకశ్మీర్ భారత్‌లో ఒక ముఖ్యమైన భాగం' అని వ్యాఖ్యానించారు. అమెరికా రాయబారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సెర్గియో గోర్ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అమెరికా రాయబారి శ్రీనగర్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌ను భారత్‌లోని ముఖ్యమైన భాగంగా అమెరికా రాయబారి బహిరంగంగా పేర్కొనడం ప్రాధాన్యం కలిగిన పరిణామమే చెప్పాలి. జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ తన వాదనను కొనసాగిస్తున్న సమయంలో భారత్ వైఖరికి అనుకూలంగా అమెరికా రాయబారి మాట్లాడడం అత్యంత కీలకంగా నిలవనుంది

కాగా రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన జమ్మూకశ్మీర్‌తో పాటు లద్దాఖ్‌లోనూ పర్యటించనున్నారు. శ్రీనగర్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కలిశారు. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్, అమెరికా మధ్య సంబంధాలను మరింత విస్తరించే అవకాశాలపై చర్చ జరిగినట్టు ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అంతకుముందు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అంతర్గత సమస్యలను అమెరికా రాయబారి వద్ద ప్రస్తావించబోనని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ సమస్యలను పరిష్కరించాల్సింది న్యూఢిల్లీ అని, వాషింగ్టన్ కాదని ఆయన పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అమెరికా ప్రయాణ హెచ్చరికను కూడా సమీక్షించే అవకాశం ఉందని సెర్గియో గోర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా తన పౌరులకు జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, పౌర అశాంతి వంటి కారణాలతో ప్రయాణంపై హెచ్చరికలు జారీ చేస్తోంది.



**టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాకు**

## అరెస్ట్ వారెంట్ జారీ

**విచారణకు హాజరుకాకపోవడంపై కోర్టు ఆగ్రహం**

బెంగాల్: తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రాకు పశ్చిమ బెంగాల్‌లోని కోర్టు షాకిచ్చింది. విద్వేష ప్రసంగంపై దాఖలైన కేసులో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. సమన్లు జారీ చేసినప్పటికీ హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు బుధవారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ జిల్లా కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. తులసి మాలలపై మత విశ్వాసాలు దెబ్బతీసేలా మహువా మొయిత్రా వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై కేసు నమోదైంది. ఇదే సమయంలో ఇండియన్ ఆర్మీపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై కేసు దాఖలైంది. ఈ కేసు విచారణ కోసం ఆమె కోర్టులో స్వయంగా విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఇందుకోసం పలుమార్లు ఆమెకు కోర్టు సమన్లు జారీ చేసింది. అయితే అనేకసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆమె కోర్టుకు రాలేదు. బుధవారం కూడా విచారణకు రావాల్సి ఉంది. దీనిపై మంగళవారమే ఆదేశాలిచ్చింది. అయినప్పటికీ బుధవారం కూడా ఆమె విచారణకు హాజరుకాలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణానగర్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కింద ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు కోర్టు స్పష్టం చేసింది. మహువా కోర్టుకు హాజరుకారని ఆమె తరఫు న్యాయవాది కూడా కోర్టుకు త తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్జి.. ఆమె వైఖరి కోర్టులపై ఎలాంటి గౌరవం లేదనే విషయాన్ని సూచిస్తోందని వ్యాఖ్యానించారు. దీంతో తప్పనిసరిగా అరెస్ట్ వారెంట్ జారీ చేస్తున్నట్టు చెప్పారు. అంతకుముందు మహువా మొయిత్రా ఇదే అంశంపై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. తాను ఈ నెల 15న విచారణకు హాజరుకావాలంటూ గతంలో స్థానిక కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. కానీ ఈ పిటిషన్‌ను విచారణకు కోర్టు అంగీకరించలేదు. దీంతో ఆమె తరఫు లాయర్లు తమ పిటిషన్ ఉపసంహరించుకుంటున్నట్టు కోర్టుకు తెలిపారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

# రూ.13,041 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు -గుమ్మిడిపుండి 3, 4 లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడి పుండి 3, 4 లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఖరగ్ పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించారు. ఇది పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లేన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.



# ఇమ్రాన్ ఖాన్‌ను కలిసిన భార్య, సోదరి



పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన భార్య, సోదరి కలిశారు. రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ ఖైదీగా ఉన్నారు. ఆయన్ను కలిసేందుకు కుటుంబ సభ్యుల్ని ప్రభుత్వం కొన్ని నెలలుగా అనుమతించలేదు. మధ్యలో ఆయన తరపు లాయర్లు మాత్రమే కలిశారు. దీంతో ఆయన అనారోగ్యంపై చాలా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు చికిత్స అందించాలని, కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆయన సన్నిహితులు ఇటీవల పాక్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటనే జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. తగిన చికిత్స అందించాలని సూచించింది. ఇదే సమయంలో వారానికోసారి కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతించింది. అలాగే ఫోన్ల ద్వారా కూడా నిత్యం సంప్రదించవచ్చని తెలిపింది. దీంతో 9 నెలల తర్వాత ఇమ్రాన్ భార్య బుష్రా బీబి, సోదరి నోరీన్ నాజి.. బుధవారం ఇమ్రాన్ ఖాన్‌ను కలిశారు. అడియాలాలోని జైలులో కలిసి దాదాపు 15 నిమిషాలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన్ను కోర్టు ఆదేశాల ప్రకారం షిఫా ఆస్పత్రికి తరలించే అంశంపై జైలు అధికారులతో మాట్లాడారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఇమ్రాన్‌ను ఆస్పత్రికి తరలించే అవకాశం ఉంది. అక్కడ ఆయన సెప్టెంబరు 16 వరకు ఉంటారని కోర్టు సూచించింది. పూర్తి చికిత్స అనంతరం వైద్యుల బృందం తగిన నివేదిక ఇవ్వాలని సూచించింది. అక్కడ చికిత్స సమయంలో ఇమ్రాన్ ఫ్యామిలీ వైద్యులు, లాయర్లను కూడా కలుసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించింది.

## యూఏఈ కీలక నిర్ణయం


# ఇరాన్‌తో వ్యాపార, వాణిజ్య ఒప్పందాల రద్దు



ఇరాన్ యుద్ధం ఇంకా కొనసాగుతున్న వేళ పొరుగునే ఉన్న యూఏఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌తో ఉన్న అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. తాజా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ తమపై వరుసగా మిస్సైల్ దాడులకు దిగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం వెల్లడించింది. 'యూఎస్–ఇరాన్ యుద్ధం కారణంగా స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ఇరాన్‌తో అన్ని రకాల వాణిజ్య, వ్యాపార, ఆర్థిక ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నాం. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నిర్ణయం అమలవుతుంది" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇరాన్ వరుసగా చేస్తున్న మిస్సైల్ దాడులే ఇరాన్ ఈ నిర్ణయం తీసుకునేందుకు కారణం. యూఏఈ సహా గల్ఫ్ దేశాలకు చెందిన షిప్పింగ్ రూట్లపై ఇరాన్ వరుసగా బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడి చేస్తోంది. అయితే యూఏఈలో ఉన్న డిఫెన్స్ సిస్టమ్స్ వాటిని గుర్తించి ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా ఒక మిస్సైల్ యూఏఈ సరిహద్దు జలాల్లో పడగా ఇంకోటి దేశంలోనే పడింది. తమ నౌకా మార్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడికి దిగిందని యూఏఈ వెల్లడించింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయెలి బకాయే ఈ ఆరోపణల్ని కొట్టిపారేశారు. ఇవి ఆధారం లేని ఆరోపణలు అని, వీటివల్ల ప్రాంతీయ విశ్వాసం దెబ్బతింటుంద న్నారు. ఈ అంశంపై యూఏఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే అక్కడి ప్రజలకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. మిస్సైల్ దాడికి అవకాశం ఉందని, ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని ఆ అలర్ట్ సారాంశం. అయితే కొంతసేపటికే ఆ అలర్ట్‌ను అధికారులు ఎత్తివేశారు.

# వుహాన్ ల్యాబ్ పరిశోధనలకు అమెరికా నిధులు

### నిజాలను ఒప్పేసుకున్న మాజీ అధికారి



వుహాన్ ల్యాబ్‌లో కొవిడ్–19 పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిందనే విషయాన్ని అమెరికా మాజీ అధికారి బహిరంగంగా అంగీకరించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ వద్ద సలహాదారుగా పనిచేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని వెల్లడించారు. నిధుల రికార్డులు, పత్రాలను చట్టపరమైన విచారణల నుంచి తప్పించుకోవడానికి అధికారిక సిస్టమ్‌లో కాకుండా వ్యక్తిగత ఈ–మెయిళ్లలో దాచినట్లు తెలిపారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఆడిట్‌లో అందిన ప్రజా రికార్డు లభ్యతను అడ్డుకున్నట్టు విచారణలో మోరెన్స్ తన తప్పును అంగీకరించారు. వుహాన్ ల్యాబ్‌లోని గ్రాంట్‌ను రద్దు చేయకుండా పునరుద్ధరించడానికి, కొవిడ్ లీక్ అయిందనే విషయాన్ని తప్పుడు కథనంగా చూపుతూ చైనాలోని యాజమాన్యానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు తెలిపారు. విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రభుత్వ ఈ–మెయిల్ ఖాతాలకు బదులుగా వ్యక్తిగత ఖాతాల ద్వారా సంప్రదింపులు జరిపినట్లు గుర్తించారు. దీంతో డాక్టర్ ఆంథోనీ ఫౌచీని కూడా విచారించే అవకాశం ఉంది. ప్రమాదకరమైన వైరస్ పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ల్యాబ్‌కు అమెరికా నిధులు అందాయని, వైరస్ పుట్టుకపై ఉన్న వాస్తవాలను అమెరికా ఉన్నత స్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఆంథోనీ ఫౌచీ ఉన్నారని ఆమె వెల్లడించారు.

# 'మెటా'పై అమెరికా పోరు

### సోషల్ మీడియా బానిసత్వంపై ఫెడరల్ కోర్టులో 29 రాష్ట్రాల దావా



అమెరికాలో సోషల్ మీడియా బానిసత్వంపై న్యాయ పోరాటం తీవ్ర రూపం దాల్చింది. దీనిని 'సోషల్ మీడియా బిగ్ టొబాకో మూమెంట్'గా అభివర్ణిస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృ సంస్థ 'మెటా'పై అమెరికాలోని 29 రాష్ట్రాలు ఏకమై కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టులో ఉమ్మడిగా దావా వేశాయి. చిన్న పిల్లలు, టీనేజర్లు బానిసలయ్యేలా మెటా తన యాప్‌లను డిజైన్ చేసిందని ఆరోపించాయి. చిన్నారుల మానసిక స్థితిని ఆసరాగా చేసుకుని అన్‌లిమిటెడ్ స్క్రోలింగ్, పుష్ నోటిఫికేషన్లు, లైక్ బటన్ల ద్వారా వారిని స్క్రీన్‌లకు బానిసలుగా మార్చారని కాలిఫోర్నియా డిప్యూటీ అటార్నీ జనరల్ మెగన్ ఓనీల్ తీవ్ర ఆరోపణలు చేశారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా 13 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల వ్యక్తిగత డేటాను సేకరించి అమెరికా చట్టాలను ఉల్లంఘించారని నివేదించారు. ఈ బానిసత్వం వల్ల యువతలో ఆందోళన, డిప్రెషన్, ఆత్మనూన్యతాభావం పెరిగిపోతున్నాయని లీక్ అయిన అంతర్గత నివేదికలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. కాగా ఈ కేసులో 'మెటా' ఓడిపోతే రూ.19 లక్షల కోట్ల పైచిలుకు (సుమారు 200 బిలియన్ డాలర్లు) నష్టపరిహారం చెల్లించాల్సి రావచ్చని అంచనా వేస్తున్నారు.

మెటా స్పందన: ఈ ఆరోపణలను మెటా తీవ్రంగా ఖండించింది. పిల్లల భద్రత కోసం తాము ఇప్పటికే అనేక రక్షణ చర్యలు తీసుకున్నామని, ప్రభుత్వం భారీ పరిహారం కోసమే ఈ తరహా దావాలు వేస్తోందని ఆరోపించింది. ఈ విచారణలో భాగంగా మెటా అధినేత మార్క్ జుకర్‌బెర్గ్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరీ కూడా కోర్టులో హాజరయ్యే అవకాశం ఉంది.

# అంతరిక్ష ప్రయోగాల్లో చైనా సంచలనం

### 'జూక్-3' రాకెట్ తొలి దశ భూమిపై సురక్షిత ల్యాండింగ్



చైనా: అంతరిక్ష పరిశోధనలు, పునర్వినియోగ రాకెట్ సాంకేతికతలో చైనా మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. ప్రైవేట్ స్పేస్ సంస్థ 'ల్యాండ్‌స్పేస్' అభివృద్ధి చేసిన 'జూక్–3' రాకెట్‌ను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి పంపడమే కాకుండా ప్రయోగం అనంతరం విడిపోయిన రాకెట్ తొలి దశను భూ ఉపరితలంపై సురక్షితంగా సాధీనం చేసుకుంది. బుధవారం డోంగ్‌ఫెంగ్ వాణిజ్య అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు.

కీలక విశేషాలు: దాదాపు 66.1 మీటర్ల పొడవు, 9 ఇంజిన్లు కలిగిన ఈ రాకెట్ తొలి దశ.. ప్రయోగం తర్వాత విడిపోయి గాన్సు ప్రావిన్స్‌లోని మిన్చిన్ కౌంటీలో భూ ఉపరితలంపై నిలువుగా సురక్షితంగా ల్యాండ్ అయింది. గతంలో 'లాంగ్ మార్చ్–10బీ' రాకెట్ తొలి దశను సముద్రంలోని ప్లాట్‌ఫారమ్‌పై ల్యాండ్ చేయగా రాకెట్ తొలి దశను నేరుగా భూమిపై విజయవంతంగా ల్యాండ్ చేయడం చైనా చరిత్రలోనే ఇది తొలిసారి. అమెరికాకు చెందిన స్పేస్‌ఎక్స్, బ్లూ ఆరిజిన్ సంస్థలు 2015 నుంచే రాకెట్ తొలి దశను తిరిగి ల్యాండ్ చేసి పునర్వినియోగిస్తున్నాయి. రాకెట్ విడి భాగాలను మళ్లీ వాడటం వల్ల అంతరిక్ష ప్రయోగాల వ్యయం భారీగా తగ్గుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# కూలిన బంగారు గని..

### - 30 మంది మృతి

సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశంలో పెను విషాదం చోటు చేసుకుంది. పశ్చిమ ప్రాంతంలోని అబ్బా వద్ద ఓ బంగారు గని కూలిపోవడంతో కనీసం 30 మంది కార్మికులు మృతి చెందగా మరికొందరు అందులో చిక్కుకుపోయారని అధికారులు, స్థానికులు తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు ముమ్మర చర్యలు చేపట్టాయి. అయితే వారు ప్రాణాలతో దొరికే అవకాశాలు చాలా తక్కువని ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఫ్లోరియన్ గగుండే అనే కార్మికుడు తెలిపారు. సహాయక బృందాలు, స్థానికులతో కలిసి గంటల తరబడి శ్రమించి కూలిపోయిన గని నుంచి 30 మృతదేహాలను వెలికితీశారని, గాయపడిన కార్మికులకు చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు. బురదలో కూరుకుపోయిన యువతీ, యువకుల మృతదేహాలతో ఆ ప్రదేశమంతా హృదయవిదారకంగా మారింది. సహాయం కోసం పలువురు కోసం కేకలు వేయడంతో ఆ ప్రాంతమంతా యుద్ధభూమిని తలపించింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అధికారులు తెలిపారు. కాగా మధ్య ఆఫ్రికా గణ తంత్రంలో చిన్న తరహా గనుల తవ్వకంలో వేలాది మంది పని చేస్తుంటారు. ఇక్కడ గనులు కూలిపోవడం సర్వసాధారణం. గని కార్మికులకు సాధారణంగా తగినంత రక్షణ ఉండకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి.



# సుతార్ స్పిన్‌కు చిక్కిన శ్రీలంక






## 165 రన్స్ తేడాతో భారత్ విజయం

గాలే: శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో టీమిండియా విక్టరీ కొట్టింది. చరిత్రాత్మకమైన 600వ టెస్టులో 165 పరుగుల తేడాతో గిల్ సేన విజయాన్ని సాధించింది. భారత స్పిన్నర్ మానవ్ సుతార్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు తీసి లంకను దెబ్బతీశాడు. 372 రన్స్ టార్గెట్‌తో చేజింగ్ మొదలుపెట్టిన శ్రీలంక తన రెండో ఇన్నింగ్స్‌లో 206 రన్స్‌కే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్ దేవదత్ పడిక్కల్ తొలి ఇన్నింగ్స్‌లో 167 రన్స్ చేయగా... బౌలర్ సుతార్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి పది వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. తాజా విక్టరీతో రెండు టెస్టుల సిరీస్‌లో ఇండియా 1-0 ఆధిక్యాన్ని సాధించింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన లంక బ్యాటర్ దినుషా.. రెండో ఇన్నింగ్స్‌లో 84 రన్స్ చేసి ఔటయ్యాడు.

# గాలె సూపర్ హీరో... సుతార్

శ్రీలంకతో తొలి టెస్టులో భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ అదరగొట్టాడు. అద్భుత బౌలింగ్‌తో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి భారత్‌కు కీలక విజయాన్ని అందించాడు. 24 ఏళ్ల సుతార్ ఈ మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాటర్ దినేశ్ చండీమల్ వికెట్‌తో పాటు మొత్తం 4 వికెట్లు తీసిన సుతార్ 76 పరుగులు ఇచ్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో మరింత విజృంభించి 55 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా చివరి దశలో వరుసగా వికెట్లు తీస్తూ మ్యాచ్‌ను భారత్‌కు అనుకూలంగా ముగించాడు. మొత్తంగా 131 పరుగులు ఇచ్చి 10 వికెట్లు తీశాడు. ఈ ప్రదర్శనతో శ్రీలంకతో ఒక టెస్టులో 10 వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో సుతార్ అగ్రస్థానానికి చేరాడు. గతంలో హర్భజన్ సింగ్ 2008లో 10/153, రవిచంద్రన్ అశ్విన్ 2015లో 10/150 గణాంకాలతో ఈ ఘనత సాధించారు. వారిని అధిగమిస్తూ సుతార్ 10/131తో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు.



# ఏ స్థానంలోనైనా నిరూపించుకుంటా!

**మూడో స్థానం కోసం చర్చ వద్దు**
**- దేవదత్ పడిక్కల్**

శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో వన్‌డౌన్ బ్యాటర్‌గా వచ్చిన దేవదత్ పడిక్కల్ (167) అద్భుతమైన శతకం చేశాడు. దీంతో దాదాపు రెండేళ్ల తర్వాత భారత తరపున టెస్టుల్లో వన్ డౌన్ బ్యాటర్ సెంచరీ చేశాడు. సాయి సుదర్శన్ గాయం కారణంగా దూరం కావడంతో వచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కంటే ముందు జరిగిన వార్మప్ మ్యాచ్‌లోనూ పడిక్కల్ సెంచరీతో మెరిశాడు. దీంతో మూడో స్థానంలో అద్భుతమైన ప్లేయర్ దొరికాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అంతేకక కొందరు అయితే సాయి సుదర్శన్‌తో పడిక్కల్‌ను పోలుస్తున్నారు.

వన్‌డౌన్ బ్యాటింగ్ విషయంలో వస్తున్న చర్చలపై పడిక్కల్ స్పందిస్తూ... తాను ఇలాంటి రేస్‌కు దూరంగా ఉంటానని.. అవకాశం వచ్చినప్పుడు ఏ స్థానంలోనైనా నిరూపించుకోవడానికి సిద్ధమని స్పష్టం చేశాడు. మూడో స్థానం తనకు సుదీర్ఘం కాలం వచ్చేసినట్టు బయట చాలా చర్చ సాగుతోందని, కానీ తనకు అలాంటివి ఇష్టం ఉండదని తెలిపాడు. ఎప్పుడు, ఏ స్థానంలో అవకాశం వచ్చినా సిద్ధంగా ఉంటానని, అంతేకానీ ఎంపిక గురించి తనకు ఎలాంటి ఆందోళన లేదని పడిక్కల్ వెల్లడించాడు. పోటీ ఎక్కువ ఉన్న సమయంలో ఇక్కడ ఆటే కొలమానమని, మనం బాగా ఆడకపోతే జట్టులో కొనసాగడం కష్టమని క్రీడల్లోనే కాదు.. ఉద్యోగంలోనూ అంతేనని పేర్కొన్నాడు. సరైన ప్రదర్శన ఇవ్వకపోతే అవకాశాలు రావని... ఛాన్స్ వస్తే మాత్రం పరుగులు చేసేందుకు వంద శాతం ప్రయత్నిస్తామని, అలా చేస్తే మరిన్ని మ్యాచులు ఆడొచ్చని తెలుసని పడిక్కల్ తెలిపాడు.



## తండ్రైన ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మాక్స్‌వెల్



ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మాక్స్‌వెల్ అభిమానులతో ఓ గుడ్‌న్యూస్ షేర్ చేసుకున్నాడు. అతడి సతీమణి వినీ రామన్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇదే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మాక్స్‌వెల్ వెల్లడించాడు. తాను రెండోసారి తండ్రి అయ్యానని... వినీ, పాప క్షేమంగా ఉన్నారని పేర్కొన్నాడు. దీంతో తోటి క్రికెటర్లు, క్రీడా ఫ్రాంచైజీలు, అభిమానులు మాక్స్‌వెల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 2013లో భారత సంతతికి చెందిన వినీ రామన్, మాక్స్‌వెల్ తొలిసారి పరిచయం అయ్యారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం పెరిగి.. అది కాస్తా ప్రేమగా మారింది. 2017లో తమ బంధాన్ని ప్రకటించి.. 2020లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఆ తర్వాత 2022లో వివాహం చేసుకున్నారు. మెల్‌బోర్న్ వేదికగా వినీ-మాక్సీ వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జంటకు 2023లో తొలి సంతానంగా కొడుకు జన్మించాడు. అతడికి లోగాన్ మార్వెరిక్ మాక్స్‌వెల్ అని నామకరణం చేశారు. తాజాగా కుమార్తె జన్మించగా.. ఆమెకు మియా మాక్స్‌వెల్‌గా పేరు పెట్టినట్టు మాక్స్‌వెల్ దంపతులు తెలిపారు.

## విరాట్‌ను కలిస్తే ఎంతో సంతోషంగా ఉంటుంది

**- స్టార్ షట్లర్ పీవీ సింధు**



క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీతో తనకు సోదర అనుబంధం ఉందని భారత బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారిణి పీవీ సింధు తెలిపింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన సింధు... విరాట్ ఇచ్చిన సలహా తన ఆలోచనా విధానాన్ని మార్చిందని గుర్తు చేసుకుంది. ప్రస్తుతం సింధు ప్రపంచ ఛాంపియన్‌షిప్ బరిలోకి దిగింది. తొలి రౌండ్‌లోనే అద్భుత విజయం సాధించింది. "నాకు విరాట్ కోహ్లీ సోదరుడిలాంటి వారు. నేను క్లిష్టమైన స్థితిలో ఉన్నప్పుడు ఆయన్ను కలిసిన సందర్భం నాకు గుర్తుంది. అప్పట్లో నేను చాలా ఒత్తిడికి లోనయ్యాను. 'ఇప్పుడేమైంది? నీ గేమ్ నువ్వు ఆడు. ఆటోమేటిక్‌గా ఫలితాలు అనుకూలంగా రావడం మొదలవుతాయి. నీ సత్తా ఏంటో నీకు తెలుసు. చాలా బాగా ట్రైనింగ్ అయ్యావు' అని ఆయన సూచించారు. ప్రపంచానికి నీ ఆటను చాటిచెప్పాలని కూడా విరాట్ చెప్పారు. ఆ సంభాషణ తర్వాత నా ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయింది. నేను విజయం సాధించిన ప్రతిసారీ ఆ విషయాన్ని కోహ్లీతో పంచుకుంటాను. ఎప్పుడు కలిసినా చాలా సంతోషంగా అనిపిస్తుంది. జీవితంలో ఎంతో సాధించిన గొప్ప వ్యక్తి నుంచి వచ్చే సూచనలు కూడా చాలా విలువైనవని" సింధు తెలిపింది.

# కోహ్లీ సలహాలు నా జీవితాన్నే మార్చేశాయి




**ఇంగ్లండ్ యువ క్రికెటర్ జార్డన్ కాక్స్**

టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి సామాన్యులతో పాటు సెలబ్రిటీల్లో కూడా అభిమానులు ఉన్నారు. అంతేకాక అతడు ఎంతో మందికి యువ ప్లేయర్లకు స్ఫూర్తిగా నిలిచాడు. ఇక అంతర్జాతీయ, దేశవాళీ, ఇతర లీగ్స్ సమయంలో తన సహచరులకు విలువైన సలహాలు ఇచ్చేవాడు. ఈ క్రమంలోనే కోహ్లీ సలహాలతో తమలో మార్పులు వచ్చిందని అనేక మంది యువ క్రికెటర్లు తెలిపారు. తాజాగా ఇంగ్లండ్ యువ క్రికెటర్ కూడా కింగ్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు.

ఇంగ్లండ్ యువ క్రికెటర్ జార్డన్ కాక్స్ ఓ ఇంటర్నేషనల్ ఛానల్‌తో మాట్లాడుతూ.. కోహ్లీ గురించి పలు విషయాలను వెల్లడించాడు. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున తుది జట్టులో ఆడే అవకాశం దక్కలేదని, అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో విరాట్‌తో గడిపిన క్షణాలు తన జీవితాన్నే మార్చేశాయని కాక్స్ వెల్లడించాడు. క్రికెట్‌లో పెద్ద మ్యాచులు, అరంగేట్రం సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో కోహ్లీ తనకు అద్భుతమైన సలహా ఇచ్చాడని కాక్స్ తెలిపాడు. జీవితంలో ఒక్కసారే అరంగేట్రం వస్తుందని, మన కష్టపడిన వారి త్యాగాలను గుర్తుచుకుని మైదానంలో ప్రతిభ చాటుకోమని కోహ్లీ ధైర్యం చెప్పినట్టు అతడు గుర్తు చేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరగాల్సిన తన తొలి టెస్ట్ మ్యాచ్‌కు కేవలం మూడు రోజుల ముందు గాయపడటంతో కాక్స్ మానసికంగా కుంగిపోయాడు. ఆ సమయంలో ఇక క్రికెట్ ఆడలేనేమోనని భయపడిన తనకు కోహ్లీ చెప్పిన మాటలు ధైర్యాన్ని ఇచ్చాయని కాక్స్ తెలిపాడు. మైదానంలో కోహ్లీ ఎంత దూకుడుగా ఉంటాడో బయట అంతకంటే వినయంగా, దయ ఉంటాడని అతడు పేర్కొన్నాడు. మైదానంలో అగ్రెసివ్‌గా ఉంటూనే, బయట వారితో ఎలా ప్రవర్తించాలనేది కోహ్లీని చూసి నేర్చుకున్నానని కాక్స్ చెప్పాడు.

# 'రాకా'లో హాలీవుడ్ స్టార్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథా నాయకుడిగా కోలీవుడ్ అగ్ర దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఇందులో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్ విలన్‌గా ఒక కీలక పాత్రలో నటించనున్నట్టు ప్రచారం జరుగుతోంది. గత ఏడాది కాలంగా దీనిపై మేకర్స్ ఆయనతో చర్చలు జరుపుతున్నారని, త్వరలోనే విదేశాల్లో జరిగే షెడ్యూల్‌లో విల్ స్మిత్ పాల్గొననున్నారని సమాచారం. దీనికి తోడు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ కూడా ఈ చిత్రంలో ఓ ప్రత్యేక కామియో పాత్రలో కనిపించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఒకే ఫ్రేమ్‌లో అల్లు అర్జున్, విల్ స్మిత్, షారూఖ్ ఖాన్ కనిపిస్తే ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో సంచలనం కావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ ప్రచారంపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'రాకా' చిత్రంలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకోణె కథా నాయికగా నటిస్తుండగా జాన్వీ కపూర్, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని పాన్-వరల్డ్ స్థాయిలో పలు భాషల్లో 2027లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# తెలంగాణలో సినిమా టికెట్ల ధరల నియంత్రణ

## ప్రభుత్వం కీలక ఉత్తర్వులు




హైదరాబాద్: తెలంగాణలోని సినిమా థియేటర్లలో టికెట్ ధరలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాన్-ఏసీ, ఏసీ థియేటర్లతో పాటు స్పెషల్ థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో టికెట్ల ధరలపై కనిష్ఠ, గరిష్ఠ పరిమితులను ఖరారు చేస్తూ ప్రభుత్వం నూతన ఉత్తర్వులను జారీ చేసింది. థియేటర్ల వారీగా ఖరారైన టికెట్ ధరల వివరాలివీ...

*నాన్ ఏసీ థియేటర్లు:* నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ ధర కనిష్ఠంగా రూ.30,గరిష్ఠంగా రూ.70 కాగా.. ప్రీమియం టికెట్ ధర కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.100గా నిర్ణయించారు.

*ఏసీ థియేటర్లు:* నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ ధర కనిష్ఠంగా రూ.50, గరిష్ఠంగా రూ.150 ఉండగా.. ప్రీమియం కేటగిరీ ధరకనిష్ఠంగా రూ.100, గరిష్ఠం రూ.200గా ఖరారు చేశారు.

*స్పెషల్ థియేటర్లు:* నాన్ ప్రీమియం కేటగిరీ టికెట్ రేట్లు కనిష్ఠం రూ.100, గరిష్ఠం రూ.250గా ఉన్నాయి. ప్రీమియం రెక్లైనర్ల ధరలను కనిష్ఠం రూ.200, గరిష్ఠం రూ.300గా నిర్ణయించారు.

*మల్టీప్లెక్స్‌లు:* రెగ్యులర్ టికెట్ల ధరలు కనిష్ఠం రూ.100, గరిష్ఠం రూ.250 కాగా.. రెక్లైనర్ సీట్ల ధరలను కనిష్ఠం రూ.200, గరిష్ఠం రూ.300గా ప్రభుత్వం నిర్ధారించింది.

### సినిమా టికెట్ల పెంపు ఆదాయంలో 20% సంక్షేమానికి కేటాయించాలి

*హైదరాబాద్:* తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు ద్వారా లభించే అదనపు లాభాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. టికెట్ రేట్ల పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో 20 శాతాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి చెల్లించాలని ఆదేశించింది. సినీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసమే ఈ నిధులను వినియోగిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

*కీలక నిబంధనలు:* టికెట్ ధరల పెంపుతో వచ్చే అదనపు ఆదాయంలో 20 శాతాన్ని ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లను కోరింది. సేకరించిన ఆ మొత్తాన్ని 'తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్', 'తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేసింది.

*ప్రముఖ చిత్రాలకు వర్తింపు:* 'అఖండ 2', 'ది రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'పెద్ది' వంటి భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు వర్తింపు ద్వారా వచ్చిన అదనపు ఆదాయానికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆయా చిత్రాల నిర్మాతలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# 'జనవరి 12 విడుదల'

### *వెంకటేష్, కల్యాణ్‌రామ్, అనిల్ రావిపూడి చిత్రానికి అదిరిపోయే టైటిల్!*

టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మరో భారీ మల్టీస్టారర్ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా నటిస్తున్న ఈ మోస్ట్ అవేటెడ్ చిత్రానికి 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. బావ బామ్మర్ది సౌజన్యంతో అనేది ఉప శీర్షిక.ఫుల్ లెంగ్త్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతిశెట్టి కథానాయికలుగా నటిస్తు న్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గర పాటి




అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుం డగా... జీ స్టూడియోస్, సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ఎంటి అర్చన సంయుక్తంగా సమర్పి స్తున్నాయి. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. కుటుంబ కథాంశంతో సాగే ఈ వినోదాత్మక చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ఈ సినిమాను సంక్రాంతి 2027 కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు

## ఈడీ విచారణకు హాజరైన నిధి అగర్వాల్



అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్ల ప్రమోషన్ వ్యవహారం టాలీవుడ్‌లో ఇంకా కలకలం రేపుతునే ఉంది. తాజాగా ఈ కేసులో ప్రముఖ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసిన కేసులో భాగంగా మనీలాండరింగ్ ఆరోపణలపై బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో ఈ విచారణ కొనసాగింది. వివరాల ప్రకారం... ఈడీ అధికారులు జారీ చేసిన నోటీసులకు స్పందించి నటి స్వయంగా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లతో ఆమె కుదుర్చుకున్న ఒప్పందాలు, ప్రచార కార్యక్రమాలకు తీసుకున్న భారీ పారితోషికం, ఆర్థిక లావాదేవీల తీరుతెన్నులపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. ముఖ్యంగా ఈ చెల్లింపులు ఏయే మార్గాల ద్వారా జరిగాయి? హవాలా రూపంలో నగదు బదిలీ జరిగిందా అనే కోణంలో ఈడీ అధికారులు కూపీ లాగుతున్నారు. తెలంగాణవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ బెట్టింగ్ యాప్‌ల కేసులో ఇప్పటికే దాదాపు 21మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ప్రమేయం ఉందని అధికారులు గుర్తించారు. దీనిలో భాగంగానే కొద్ది రోజుల క్రితం తెలంగాణ సీఐడీ ఎదుట కూడా నిధి అగర్వాల్ హాజరై తన వాంగ్మూలాన్ని సమర్పించారు. ప్రస్తుతం మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తును మరింత వేగవంతం చేసింది.



### పెంపుడు శునకం 'భగీర' మృతి

# ఎన్టీఆర్ భావోద్వేగం

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన ఎంతగానో ప్రేమించే పెంపుడు కుక్క 'భగీర' మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భగీరతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు.

"భగీర.. నువ్వు నా జీవితంలోకి కేవలం ఒక పెంపుడు శునకంలా వచ్చావు. కానీ అతి తక్కువ సమయంలోనే మా కుటుంబంలో ఒక ముఖ్యమైన సభ్యుడిగా మారి పోయావు. నీ అమితమైన ప్రేమ, విశ్వాసం, అల్లరితో ప్రతిరోజూ నా అలసటను దూరం చేసేదానివి. ఇప్పుడు నువ్వు లేవు అనే సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను.. ఎవరికీ చెప్పుకోలేని బాధను మిగిల్చి వెళ్లావు. నీతో గడిపిన జ్ఞాపకాలు ఎప్పటికీ మా గుండెల్లో నిలిచే ఉంటాయి" అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు.

# విజయ్ వ్యక్తిగత జీవితంపై కాదు, పాలనపై మాట్లాడండి

## త్రిషకు మద్దతుగా నిలిచిన నటి సంజనా

తమిళనాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రముఖ నటి త్రిష పాల్గొనడంపై వస్తున్న రాజకీయ విమర్శలపై నటి సంజనా గల్రాని గట్టిగా స్పందించారు. ఈ వివాదంపై ఆమె మాట్లాడుతూ... ఒక మహిళను లేదా రాజకీయ నాయకుడి వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేయడం సరికాదని, దమ్ముంటే తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ చేపడుతున్న పాలన, సేవలపై మాట్లాడాలని సవాల్ విసిరారు. తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన అధికారిక వేడుకల్లో త్రిష మొదటి వరుసలో కూర్చోవడం, ముఖ్యమంత్రి విజయ్‌తో సెల్యూట్‌లు మార్చుకోవడంపై ఒక పత్రికలో వచ్చిన కథనం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై సంజనా స్పందిస్తూ... విజయ్‌పై వృత్తిపరంగా ఎలాంటి తప్పులు వెతకలేకనే కొందరు ఆయన వ్యక్తిగత జీవితాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. విజయ్ తీసుకుంటున్న తక్షణ నిర్ణయాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని ఆమె కొనియాడారు. రాజకీయంగా ఎదుర్కొలేకనే మహిళలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని, పబ్లిక్ ఫిగర్‌గా ఉన్న త్రిషకు కూడా అందరిలాగే సమానమైన గౌరవం ఉంటుందని సంజనా స్పష్టం చేశారు. వారి వ్యక్తిగత ఎంపికలను తప్పుబట్టడం మానుకుని, ఒక రాజకీయ నాయకుడిగా విజయ్ సాధిస్తున్న విజయాలు లేదా లోపాల గురించి మాట్లాడాలని ఆమె హితవు పలికారు.

